www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
గురువారం
30-01-2025
సంపుటి : 01 | సంచిక : 268 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్


డా॥ కాచం సత్యనారాయణ
CMD

## ఇస్రో వందో ప్రయోగం విజయవంతం

- నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్15..
- ఉపగ్రహం విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశం
- ఈ వందో ప్రయోగం మైలురాయిగా నిలుస్తుంది
- ఇస్రో ఛైర్మన్ నారాయణన్

2



## ఢిల్లీలోని విజయ్‌చౌక్‌లో అట్టహాసంగా 'బీటింగ్ రిట్రీట్'

- ఘనంగా ముగిసిన గణతంత్ర దినోత్సవ వేడుకలు
- హాజరైన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, రక్షణమంత్రి

**ఢిల్లీ:** భారత గణతంత్ర దినోత్సవ ముగింపు వేడుకలు ఢిల్లీలో ఘనంగా జరిగాయి. బుధవారం సాయంత్రం విజయ్‌చౌక్ వద్ద సైనిక, పారామిలిటరీ దళాలు నిర్వహించిన బీటింగ్ రీట్రీట్ మిగతా2లో...




## ఏ సీఎం కూడా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదు

- ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం
- సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించకపోవడం సరైంది కాదు
- రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ


2

## ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

- ఏపీలో 3, తెలంగాణ 3 స్థానాలకు ఎన్నికలు
- ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల..27న పోలింగ్.. మార్చి 3న ఓట్ల లెక్కింపు



2



# మహా సంగమంలో మరణ మృదంగం

"ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటన బాధాకరం. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా.
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

## కుంభమేళాకు పోటెత్తిన భక్తులు.. తొక్కిసలాటలో 30మంది మృతి

- మౌని అమావాస్య కావడంతో ఊహించినదానికంటే అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- బారికేడ్లను తొలగించడవల్లే తొక్కిసలాట
- అధికారికంగా వెల్లడించిన డీజీపీ వైభవ్ కృష్ణ
- విషాదఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

2

"ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా (లో చోటుచేసుకున్న విషాదం తీవ్ర విచారకరం. ఈ ఘటనతో తమ ప్రియమైన వారిని కోల్పోయిన భక్తులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. బాధితులకు స్థానిక యంత్రాంగం అన్నివిధాలా సాయం చేస్తోంది. దీని గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తోనూ మాట్లాడా. రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా"
- ప్రధాని మోదీ



## ఫిబ్రవరి 10 లోగా కొత్త టూరిజం పాలసీ

### సమగ్ర పర్యాటక విధానం రూపొందించాలి

- ఎకో టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పర్యాటకులను ఆకర్షించాలి
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన సమగ్ర పర్యాటక విధానాన్ని ఫిబ్రవరి 10వ తేదీలోగా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలు, అభయారణ్యాలు, ఆలయాల ప్రాతిపదిక చేసుకొని పాలసీని రూపొందించాలని సీఎం సూచించారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర పర్యాటక విధానంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తన నివాసంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. దేశీయంగా వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న మిగతా2లో...

## భూమి,విత్తనం బంధంలాగా రైతులతో కాంగ్రెస్ పార్టీ బంధం



- ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది
- రాష్ట్ర బడ్జెట్‌లో రూ.72 వేల కోట్ల నిధులు వ్యవసాయం, అనుబంధ రంగాలకు కేటాయించాం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2

## కేసీఆర్.. అసెంబ్లీకి వస్తారా?

- బాధ్యతలు కేటీఆర్, హరీశ్‌రావుకు అప్పగిస్తారా?
- బీఆర్ఎస్ సగం దుకాణం మూతపడింది
- యమునా నది కంటే మూసీ డేంజర్‌లో ఉంది
- బీఆర్ఎస్ నేతలకు మూసీపై అవగాహన లేదు
- మంత్రి కోమటిరెడ్డి


2

## 72వేల ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలి

- లబ్ధిదారుల ఎంపిక నుంచి బిల్లుల చెల్లింపు వరకు ఏఐ సాంకేతికత వినియోగం
- బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి ఆదేశం



**విశ్వంభర,హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎలాంటి అక్రమాలకు, అవినీతికి తావులేకుండా లబ్దిదారులకు మేలు చేకూరేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో బుధవారం మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మిగతా2లో...



## టీటీడీ తరహాలో యాదగిరి గుట్ట దేవస్థానం బోర్డు

- గుట్ట పవిత్రత కాపాడేలా చర్యలు
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విధివిధానాల రూపకల్పన
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

2

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

### అంతేగా!



### నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 109 | ₹ 131 |
| స్కిన్ | స్కిన్ లెస్ |
| ₹ 190 | ₹ 216 |

## గచ్చిబౌలిలో విదేశీ యువతులతో వ్యభిచారం

- పోలీసుల అదుపులో 9మంది
- టెలిగ్రామ్ యాప్ ద్వారా గత మూడు నెలలుగా ఈ ముఠా వ్యభిచారం
- పరారీలో ప్రధాన నిందితుడు



2

## రేపు నీళ్లు-నిజాలు రౌండ్ టేబుల్ సమావేశం

- సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ జాగృతి నిర్వహణ
- హాజరుకానున్న ఎమ్మెల్సీ కవిత, మేధావులు, తెలంగాణ ఉద్యమకారులు, సాగునీటి నిపుణులు, విశ్రాంత ఇంజనీర్లు

2



# మహా సంగమంలో మరణ మృదంగం

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తున్నారు. జనవరి 29 బుధవారం మౌని అమావాస్య ప్రభావంతో భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. బుధవారం ఒక్కరోజే సాయంత్రం నాలుగు గంటల వరకు త్రివేణి సంగమంలో అమృతస్నానాలు చేసిన భక్తుల సంఖ్య 6 కోట్లు దాటింది.విపరీతమైన రద్దీ నెలకొనడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సుమారు 30 మంది మృతిచెందారు. మరో 60మందికి పైగా గాయపడ్డారు. వెంటనే స్పందించిన సిబ్బంది వారిని అంబులెన్సుల్లో సమీప ఆస్పత్రులకు తరలించారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయినట్లు మహాకుంభ్ డీఐజీ వైభవ్‌కృష్ణ తెలిపారు. ఘటనకు సంబంధించిన వివరాలను డీఐజీ మీడియాకు వెల్లడించారు. అర్ధరాత్రి 1-2 గంటల మధ్య ఒకట్రెండు చోట్ల తొక్కిసలాట జరిగిందని.. బారికేడ్లు ధ్వంసం కావడం వల్లే ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. మృతుల్లో 25 మంది ఆచూకీ గుర్తించామని.. మరో ఐదుగురిని గుర్తించాల్సి ఉందన్నారు. తొక్కిసలాట ఘటనలో 60 మంది గాయపడ్డారని డీఐజీ చెప్పారు. కుంభమేళాకు వీఐపీలను ఎవరినీ అనుమతించలేదని వెల్లడించారు. ప్రయాగ్‌రాజ్‌లో ప్రస్తుతం సాధారణ పరిస్థితి నెలకొందని.. వివరాలకు హెల్ప్‌లైన్ నంబర్ 1920ను సంప్రదించాలని డీఐజీ సూచించారు.

**మృతులకు ₹25లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా..**

కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతులకు యూపీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. బాధిత కుటుంబాలకు రూ.25లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. జ్యుడిషియల్ కమిషన్ ఈ అంశాన్ని దర్యాప్తు చేసి.. నిర్ణీత కాల వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని తెలిపారు. ఈ విషయంలో అవసరమైతే సీఎస్, డీజీపీ స్వయంగా ఒకసారి ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించి ఆయా అంశాలను పరిశీలిస్తారని తెలిపారు.

**మృతుల్లో నలుగురు కర్ణాటకవాసులు..**

కుంభమేళా తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారిలో నలుగురు కర్ణాటకలోని బెళగావికి చెందిన వారిగా అధికారులు గుర్తించారు. ఇందులో ఇద్దరు తల్లీ కూతురు కాగా.. మరో ఇద్దరు శెట్టి గల్లీ, శివాజీ నగర్‌లకు చెందిన వారుగా నిర్ధరించారు. మృతదేహాలను తీసుకొచ్చేందుకు ప్రయాగ్‌రాజ్‌కు సీనియర్ అధికారుల బృందాన్ని పంపిస్తున్నట్లు బెళగావి ఎమ్మెల్యే ఆసిఫ్ సియాత్ వెల్లడించారు. బాధిత కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున కర్ణాటక ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బెళగావి నుంచి దాదాపు 300 మంది కుంభమేళాకు వెళ్లినట్లు స్థానిక పోలీసులు అంచనా వేస్తున్నారు.



**రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి...**

కుంభమేళాలో విషాదంఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. బాధితులకు అందుతున్న వైద్య సాయంపై ఆరా తీసినట్లు ప్రధాని వెల్లడించారు.

# 72వేల ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలి

**మొదటిపేజీ తరువాయి**

మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక నుండి ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేవరకూ కృత్రిమ మేధస్సు ( ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్- ఎఐ) వాడుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక యాప్‌ను రూపొందించి సర్వే నిర్వహించడం జరిగిందని ఇండ్ల నిర్మాణం, చెల్లింపులలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా రాష్ట్రంలో ఎక్కడినుంచైనా రోజువారీగా ఇండ్ల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించేలా ఏఐని ఉపయోగించుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. నిజమైన నిరుపేదలను గుర్తించేందుకు అత్యాధునిక సాంకేతిక విధానాలను అమలు చేస్తున్నామన్నారు. మొబైల్ యాప్ ద్వారా నిర్వహించిన సర్వే వివరాలను క్లౌడ్ ఆధారిత కృత్రిమ మేధస్సు ( ఎ.ఐ) టెక్నాలజీతో సరిపోలుస్తూ అనర్హులను గుర్తించి అర్హులను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి నాలుగు దశల్లో చెల్లింపులు చేస్తామని, ఈ చెల్లింపుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా ఎప్పటికప్పుడు చెల్లించేలా ఏఐ టెక్నాలజి ని వాడుకోవాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. రాజకీయ ప్రమేయానికి తావు లేకుండా, ఇతర ప్రభావిత విభాగాల



జోక్యం లేకుండా లబ్దిదారుల ఎంపిక జరిగేలా ఈ విధానాలు సహకరిస్తాయని, అనర్హులు ఎవరైనా ఉంటే పూర్తిగా గుర్తించే అవకాశాలు ఈ నూతన సాంకేతిక విధానం వలన సాధ్యపడుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన 4 ప్రతిష్టాత్మక పథకాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ఒకటి. దీనిలో తొలి విడతగా నివాస స్థలం కలిగిన 72 వేల మంది లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందని ఈ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తొలివిడత ఇండ్ల మంజూరులో అత్యంత నిరుపేదలు, వికలాంగులు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లకు ప్రాధాన్యత ఇస్తునట్టు తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రెటరీ శ్రీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు నీళ్లు-నిజాలు రౌండ్ టేబుల్ సమావేశం

**విశ్వంభర, హైదరాబాద్:** సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలను పటాపంచలు చేయడానికి ఈనెల 31వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉదయం 11 గంటల నుంచి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి సంస్థ ప్రకటించింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేయనున్నారు. మేధావులు, తెలంగాణ ఉద్యమకారులు, సాగునీటి నిపుణులు, విశ్రాంత ఇంజనీర్లు రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరవుతారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడమే కాకుండా గతంలో కేసీఆర్ గారు నిర్మించిన కీలక ప్రాజెక్టులపై దుష్ప్రచారం చేస్తున్నదని, కాబట్టి ప్రభుత్వానికి గట్టి సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని తెలంగాణ జాగృతి అభిప్రాయపడింది. కాళేశ్వరం



ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఈ రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా తిప్పికొడతామని స్పష్టం చేసింది. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికను ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేసింది. ఈ అన్ని అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి, ఆ మేరకు తీర్మానాలను ఆమోదిస్తామని తెలియజేసింది. కేసీఆర్ ప్రారంభించారనే అక్కసుతో ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలను సస్యశ్యామలం చేసే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా నిలిపివేసింది. సీతారామ ఎత్తిపోతలను ప్రచార ఆర్భాటం కోసం అధికారికంగా ప్రారంభించి ఆ తర్వాత ఆ ప్రాజెక్టు పనులను నిలిపివేసింది. ఈ ప్రాజెక్టు కింద ఆయకట్టుకు నీళ్లిచ్చే పనుల టెండర్ల విషయంలోనూ ఈ ప్రభుత్వానికి క్లారిటీ లేదు. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు ఎత్తిపోతల్లోని పెండింగ్ పనులను చేపట్టడం లేదు. ఓవరాల్ గా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇరిగేషన్ ప్రాజెక్టుల సమర్థ వినియోగం మీదనే స్పష్టత లేదు.. కృష్ణా. గోదావరి నదులపై చేపట్టిన ప్రాజెక్టులతో పాటు కృష్ణాలో న్యాయమైన నీటి వాటాల సాధన కోసం కొత్త ట్రిబ్యునల్ సాధించిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదే.. దానిపై కాంగ్రెస్ పనిగట్టుకొని అసత్య ప్రచారం చేస్తోంది.. ఈ అన్ని అంశాలను ప్రజలకు తేటతెల్లం చేసేలా రౌండ్ టేబులఖ సమావేశంలో సమగ్రంగా చర్చించాలని నిర్ణయించింది.

# ఫిబ్రవరి 10 లోగా కొత్త టూరిజం పాలసీ

**మొదటిపేజీ తరువాయి**

పర్యాటక పాలసీలతో పాటు అంతర్జాతీయంగా ప్రముఖమైన పాలసీలను అధ్యయనం చేసి తెలంగాణ పర్యాటక పాలసీ రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణకు దేశీయ పర్యాటకులనే కాకుండా అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించాలన్నారు. పర్యాటక రంగంలో బహుళ జాతి కంపెనీలు (ఎంఎన్‌సీ) పెట్టుబడులను ఆకర్షించేలా పాలసీ ఉండాలని సీఎం తెలిపారు. ఎంఎన్‌సీలు పెట్టుబడులు పెట్టినప్పుడు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో వసతులు ఏర్పడతాయని.. అప్పుడు పర్యాటకుల ఆకర్షణ సులవవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కవ్వాల్, ఆమ్రాబాద్ పులుల అభయారణ్యాలను సఫారీ టూరిజానికి అనువుగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమ్మక్క-సారక్క, రామప్ప దేవాలయం, లక్నవరాలను సర్క్యూట్‌గా తీర్చిదిద్దాలని, నాగార్జున సాగర్, శ్రీశైలం బ్యాక్ వాటర్‌ల్లో కేరళ తరహాలో బోటు హౌస్‌ల ద్వారా పర్యాటకుల సంఖ్య పెరిగేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో బౌద్ధ పర్యాటక



ప్రదేశాలను కలుపుతూ బౌద్ధ సర్క్యూట్ ఏర్పాటు చేయాలన్నారు. సమ్మక్క-సారక్క జాతరకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులు సమీపంలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. సింగపూర్ వంటి దేశాలు తక్కువ ప్రదేశంలో వైవిధ్యమైన ప్రణాళికలతో పెద్ద సంఖ్యలో పర్యాటకులను ఆకర్షించడం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ గార్డెన్, సంజీవయ్య పార్క్, ఇందిరా పార్క్‌లను కలుపుతూ స్కైవాక్, సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. అనంతగిరితో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వసతులు మెరుగుపర్చాలని సూచించారు. పరిశ్రమలు, ఇతర రంగాల నుంచి వచ్చే ఆదాయమే కాకుండా పర్యాటక రంగం నుంచి వచ్చే ఆదాయం పెరిగితేనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరో దశకు చేరుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమీక్షలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో విదేశీ యువతులతో వ్యభిచారం..

**విశ్వంభర, హైదరాబాద్:** విదేశీ యువతులతో వ్యభిచారం నిర్వహిస్తోన్న ముఠా గుట్టును మాదాపూర్ ఎస్‌వోటీ, హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసులు రట్టు చేశారు. గచ్చిబౌలి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గౌలిదొడ్డి టీఎన్జీవోస్ కాలనీలో విదేశీ అమ్మాయిలతో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించారు. టెలిగ్రామ్ యాప్ ద్వారా గత మూడు నెలలుగా ఈ ముఠా వ్యభిచారం నిర్వహిస్తోన్నట్టు గుర్తించారు. విటులు అపార్ట్‌మెంట్‌కు చేరుకోగానే టెలిగ్రామ్ యాప్‌లో వచ్చిన లింక్‌ను మాయం చేసి ఎలాంటి ఆధారాలు లేకుండా జాగ్రత్త పడుతున్నారు. కెన్యా, టాంజానియా, బ్యాంకాక్‌కు చెందిన యువతులతో వ్యభిచారం నిర్వహిస్తోన్న ముఠా ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. ఈ ఆపరేషన్ సమయంలో ఇద్దరు లీజు ఏజెంట్లు, ఒక కస్టమర్‌తో పాటు తొమ్మిది మంది విదేశీ యువతులను అదుపులోకి తీసుకున్నారు. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇస్రో వందో ప్రయోగం విజయవంతం

**విశ్వంభర, శ్రీహరికోట:** ఇస్రో చరిత్రాత్మక వందో ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరికోటలోని షార్ నుంచి జీఎస్ఎల్‌వీ-ఎఫ్15 రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్.. ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని తీసుకొని నింగిలోకి దూసుకెళ్లింది. ఉపగ్రహం విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశించింది. ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం.. ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. దీని బరువు 2,250కిలోలు. ఇది కొత్తతరం నావిగేషన్ ఉపగ్రహాల్లో రెండోది. ఇస్రో అధిపతిగా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు ఇది మొదటి ప్రయోగం కావడంతో ఆయనే స్వయంగా అన్ని ప్రక్రియలనూ పర్యవేక్షించారు. భౌగోళిక, వైమానిక, సముద్ర నేవిగేషన్ సేవల కోసం ఈ ఉపగ్రహ ప్రయోగం ఉపయోగపడనుంది. వ్యవసాయంలో సాంకేతికత, విమానాల నిర్వహణ, మొబైల్ పరికరాల్లో లోకేషన్ ఆధారిత సేవలందించనుంది.

**ఈ వందో ప్రయోగం మైలురాయిగా నిలుస్తుంది: ఇస్రో ఛైర్మన్ నారాయణన్**

ఇస్రో శాస్త్రవేత్తలకు ఛైర్మన్ నారాయణన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది చేపట్టిన తొలి ప్రయోగం విజయవంతమైందని చెప్పారు. నావిగేషన్ శాటిలైట్‌ను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఈ వందో ప్రయోగం మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ''ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం పదేళ్ల పాటు సేవలందిస్తుంది. విక్రమ్ సారాబాయ్ హయాం నుంచి ఇస్రో విజయ పరంపర కొనసాగింది. ఇప్పటి వరకు 6 జనరేషన్ల లాంచ్ వెహికిల్స్ అభివృద్ధి చేశాం. 1979లో అబ్దుల్ కలాం నేతృత్వంలో తొలి లాంచ్ వెహికిల్ ప్రయోగం జరిగింది. ఇప్పటివరకు శ్రీహరికోట వేదికగా 100 ప్రయోగాలు జరిగాయి. 100 ప్రయోగాల్లో 548 శాటిలైట్లను కక్ష్యలోకి పంపాం. 3 చంద్రయాన్, మాస్ ఆర్బిటర్, ఆదిత్య, ఎస్ఆర్ఈ మిషన్లు చేపట్టాం.'' అని నారాయణన్ తెలిపారు.

# ఏ సీఎం కూడా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదు

**విశ్వంభర, హైదరాబాద్:** రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులను అర్హులందరికీ అందించకపోవడం సరైంది కాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రంలో 12,991 గ్రామ పంచాయతీలు ఉండగా, మండలానికి ఒక గ్రామం చొప్పున 561 గ్రామాలను మాత్రమే ఎంపిక చేయడమేంటని ప్రశ్నించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 70 లక్షల మంది రైతులుంటే.. ఇవాళ్టి వరకు 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బులే జమ చేయకపోవడం బాధాకరమన్నారు. 10 లక్షల మంది వ్యవసాయ కూలీలుంటే.. 9,80,000 మంది వ్యవసాయ కూలీల ఖాతాల్లో డబ్బులు వేయకపోవడమేంటని నిలదీశారు. ''40 లక్షల కొత్త రేషన్ కార్డులిస్తామని 42,267 మందిని మాత్రమే గుర్తించడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలు అర్హులైనప్పటికీ, నేటికీ ఒక్కరంటే ఒక్కరికి కూడా ఇంటిని నిర్మించకపోవడం సిగ్గు చేటు. ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.7 వేల కోట్లకుపైగా కేటాయింపులు చేసినా.. నయాపైసా ఖర్చు చేయకపోవడం దారుణం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటయ్యాక అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రులు ఎవరూ కూడా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోవడం బాధాకరం. ముఖ్యమంత్రే ఇచ్చిన హామీలనే అమలు చేయలేకపోతే.. మీ నేతృత్వంలో పనిచేసే అధికారులు ఏ విధంగా జవాబుదారీతనంతో పనిచేయగలరు? ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఇకనైనా అర్హులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇళ్లను అందించాలి'' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

**ఢిల్లీ:** తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఏపీ, తెలంగాణలో మూడు చొప్పున స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల కానుంది. అదే నెల 27న పోలింగ్ నిర్వహించి.. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.ఏపీలో ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ స్థానానికి పోలింగ్ జరగనుంది. తెలంగాణలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. వీటితో పాటు వరంగల్-ఖమ్మం--నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది.

# ఢిల్లీలోని విజయ్‌చౌక్‌లో అట్టహాసంగా 'బీటింగ్ రిట్రీట్'

**మొదటిపేజీ తరువాయి**

కార్యక్రమం అలరించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు కేంద్రమంత్రులు, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ దళాలకు చెందిన వాయిద్య బృందాలు లయబద్ధంగా సంగీత కార్యక్రమం నిర్వహించాయి. గణతంత్ర దినోత్సవ వేడుకలు బీటింగ్ రిట్రీట్‌తో ముగుస్తాయి.



# కేసీఆర్.. అసెంబ్లీకి వస్తారా?

**హైదరాబాద్:** తాను నీతి, నిజాయతీకి మారుపేరని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు తన గురించి విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. గాంధీభవన్‌లో మంత్రులతో ప్రజల ముఖాముఖి అనంతరం ఆయన మాట్లాడారు. కేటీఆర్‌పై ఫార్ములా ఈ రేసు, ధరణి వంటి పలు కేసులున్నాయని విమర్శించారు. తనపై ఒక్క కేసూ లేదని.. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో మూడేళ్లు మంత్రి పదవి వదులుకున్నట్లు చెప్పారు. ప్రతిపక్ష నాయకుడైన కేసీఆర్ (KCR) అసెంబ్లీ సమావేశాలకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఆ పదవిని కేటీఆర్ లేదా హరీశ్‌రావు తీసుకోవాలన్నారు. అప్పుడు మాత్రమే వారికి సమాధానం చెబుతామన్నారు. ''కేటీఆర్ ఓ ఎమ్మెల్యే మాత్రమే. అసెంబ్లీ ప్రతిపక్ష పార్టీకి డిప్యూటీ లీడర్ కాదు. వాళ్ల నాన్న పేరు చెప్పి ఎమ్మెల్యే అయ్యారు. ఆయనకు నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. మూసీ ప్రక్షాళన అప్పుడు చేయలేదు.. ఇప్పుడు మేం చేస్తే అడ్డుకుంటున్నారు. యమునా నది కంటే మూసీ డేంజర్‌లో ఉంది. ఢిల్లీలో తమ ప్రభుత్వం రాగానే యమునా నదిని ప్రక్షాళన చేస్తామని బీజేపీ మ్యానిఫెస్టోలో ప్రకటించింది. ఇక్కడ మాత్రం మూసీని ప్రక్షాళన చేస్తామంటే కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ అడ్డుకుంటున్నారు. మూసీ కాలువ వెంట ఏసీ పెట్టుకుని గదుల్లో నిద్రపోయారు. కేంద్రంలో యమున, గంగ, సబర్మతి ప్రక్షాళన చేస్తామంటారు. మేం మాత్రం మూసీని ప్రక్షాళన చేయొద్దా? బీఆర్ఎస్ నేతలకు మూసీపై అవగాహన లేదు. కేటీఆర్, హరీశ్‌రావు దగ్గర దోచుకున్న సొమ్ము ఉంది. వాళ్లు కాకుండా కేసీఆర్ ప్రశ్నలు అడిగితే సమాధానం చెబుతా? 30 మంది సభ్యులు ఉండి మీరు అసెంబ్లీకి రావడంలేదు. కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు. ఆయన వస్తారా? లేదంటే రాజీనామా చేసి ప్రతిపక్ష నేత పదవిని కేటీఆర్, హరీశ్‌రావుకు అప్పగిస్తారా?. బీఆర్ఎస్ సగం దుకాణం మూతపడింది. పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసిన 16 స్థానాల్లో గుండు సున్నా రాగా.. ఏడింటిలో డిపాజిట్ పోయింది'' అని కోమటిరెడ్డి విమర్శించారు.

# భూమి, విత్తనం బంధంలాగా రైతులతో కాంగ్రెస్ పార్టీ బంధం

**విశ్వంభర, హైదరాబాద్:** భూమికి, విత్తనానికి మధ్య ఎలాంటి బంధం ఉందో.. రైతులతో కాంగ్రెస్ పార్టీకి అలాంటి బంధమే ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గతంలో భారాస ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీని కూడా ఏకకాలంలో చేయలేదని.. తద్వారా రైతులపై రూ.11,145 కోట్ల మేర వడ్డీ భారం పడిందన్నారు. గతంలో నాట్లు వేసే సమయం కాదు.. కోతల సమయానికి కూడా రైతుబంధు అందించలేదని విమర్శించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని విశ్వసించే ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో రూ.72 వేల కోట్ల (35 శాతం) నిధులు వ్యవసాయం, అనుబంధ రంగాలకు కేటాయించినట్లు తుమ్మల చెప్పారు. ''పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రైతులు పడిన ఇబ్బందులు గమనించాం. వారి కన్నీరు తుడవడమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రైతు రుణమాఫీ చేశాం. వరికి బోనస్.. మా ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసింది. సాగు చేసే రైతులకు నిజమైన భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలు ప్రారంభించాం. గత ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా మారిన వ్యవసాయ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నాం. రైతును రాజును చేసేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయి'' అని పేర్కొన్నారు.

# టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు

**విశ్వంభర, హైదరాబాద్:** తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) తరహాలోనే యాదగిరి గుట్ట దేవస్థానం బోర్డు ఏర్పాటు కు వేగంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ధర్మకర్తల మండలి ఏర్పాటుకు రూపొందించిన ముసాయిదాలో పలు మార్పులను సీఎం సూచించారు. యాదగిరిగుట్ట బోర్డు నియామకపు నిబంధనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. తిరుమలలో మాదిరే యాదగిరిగుట్ట ఆలయం సమీపంలో రాజకీయాలకు తావులేకుండా చూడాలని, ఆలయ పవిత్రత కు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. ధర్మకర్తల మండలి



నియామకంతో పాటు ఆలయం తరఫున చేపట్టాల్సిన పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలపై ముసాయిదాలో పేర్కొన్న నిబంధనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు మార్పులు సూచించారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ డీజీపీగా హరీష్‌కుమార్ గుప్తా నియామకం

### అదనపు బాధ్యతలు అప్పగింత ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్



**విశ్వంభర, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా హరీష్‌కుమార్ గుప్తాకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 31న ప్రస్తుత డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు పదవీవిరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో హరీష్‌కుమార్ గుప్తాను తదుపరి డీజీపీగా నియమించారు. 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ గుప్తాను ఎన్నికల సంఘం డీజీపీగా నియమించింది. దీంతో కొన్నిరోజుల పాటు ఆయన ఆ పోస్టులో కొనసాగారు. కూటమి అధికారంలోకి వచ్చాక ద్వారకా తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఫిబ్రవరి 1 నుంచి ఏడాది పాటు ఆయన ఆర్టీసీ ఎండీగా కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## డంపింగ్ యార్డ్, స్మశాన వాటికను సందర్శించిన జిల్లా కలెక్టర్




**విశ్వంభర, మెట్ పల్లి :** జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మెట్ పల్లి మున్సిపాలిటీని సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణం లోని అంబేద్కర్ మిని స్టేడియం, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక లను సందర్శించారు. మిని స్టేడియం లో నిలిచిపోయిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు, డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్ త్వరగా ప్రారంభించమని ఆదేశించారు, మరియు శ్మశాన వాటికలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి నిత్యం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందిచే సమావేశం నిర్వహించి మున్సిపల్ లో జరుగుతున్న పనుల వివరాలు , రిపోర్ట్ లను విభాగాల వారీగా పరిశీలించి తగు సూచనలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మున్సిపల్ అధికారులకు తెలియజేశారు.

## చేవెళ్లలో 34 అడుగుల బిజెపి జెండా ఆవిష్కరణ



**విశ్వంభర, షాబాద్ :** షాబాద్ నుండి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్లలో 34 అడుగుల బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు పిసరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున కార్యకర్తలు చేవెళ్లకి తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కిరణ్, మానయ్య, రాజీవ్ రెడ్డి, సురేష్ కృష్ణ ,చారి, ప్రశాంత్, రాకేష్, విట్టల్, రవీందర్ ,విజయ్, అనంతం, మల్లేష్ ,జగదీష్, శివారెడ్డి ,అశోక్ ,నరేందర్ రెడ్డి, శివరాజ్ , తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం..
## హైదరాబాద్ యువకుడు వాజిద్ మృతి



**విశ్వంభఉ, ఖైరతాబాద్:** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన యువకుడు మృతి చెందాడు. ఖైరతాబాద్ ఎం.ఎస్ మక్తాకు చెందిన మహమ్మద్ వాజిద్ ఉన్నత చదువుల కోసం నాలుగేళ్ల క్రితం అమెరికా వెళ్లాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వాజిద్ స్వయం కృషితో పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తూనే విద్యాభ్యాసం కొనసాగించాడు. గతంలో కాంగ్రెస్‌పార్టీ ఖైరతాబాద్ డివిజన్ యువజన నాయకుడిగా కూడా పని చేశాడు. ఎన్ఆర్ఐ కాంగ్రెస్ మైనారిటీ విభాగంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. భారత కాలమానం ప్రకారం.. బుధవారం ఉదయం చికాగాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వాజిద్ మృతి చెందినట్టు కుటుంబ సభ్యులకు సమాచారమందింది. సికింద్రాబాద్ ఎంపీ అనిల్ కుమార్, పలువురు కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## భూభారతి చట్టంపై అవగాహన సదస్సు



**విశ్వంభర, పాలకుర్తి:** లిఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గంలో నిర్వహించిన భూభారతి చట్టం ఇతర భూ చట్టాలపై అవగాహన సదస్సులో శాసనమండలి సభ్యులు, టీజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం భూ సంస్కరణల అవసరం, భూ హక్కుల పరిరక్షణ అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. భూమి సమస్యలు రైతుల భవిష్యత్తును ప్రభావితం చేస్తున్నాయని, ఈ సమస్యల పరిష్కారానికి భూ చట్టాల్లో మార్పులు అవసరమని తెలిపారు. భూ భారతి చట్టం రైతులకు న్యాయపరంగా ప్రయోజనం కలిగించే విధంగా అమలు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి , భూ భారతి చట్టం రూపకర్త భూమి సునీల్ గారు, నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి , తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

### కుంభమేళాలో తొక్కిసలాట..
# భారత్ ఉక్కిరిబిక్కిరైన ఘటనలు ఇవి..!

**ఢిల్లీ:** కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా పుణ్య స్నానాలు చేసేందుకు ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తారు. దీంతో నేటి తెల్లవారుజామున జరిగిన తొక్కిసలాటలో దాదాపు 20 మంది ప్రాణాలు కోల్పోయారు. మన దేశంలో గతంలో కూడా పర్వదినాలు, మేళాల సందర్భంగా పలుమార్లు దుర్ఘటనలు జరిగాయి. కొన్ని సందర్భాల్లో దాదాపు 200 మందికిపైగా చనిపోయిన ఘటనలు ఉన్నాయి. అతిపెద్ద ఉత్సవాల సమయంలో ప్రభుత్వాలు ఎంత అప్రమత్తంగా వ్యవహరించాలో ఈ ప్రమాదాలు గుర్తుచేస్తూనే ఉన్నాయి. వీటిల్లో అత్యధికంగా వదంతులు, భక్తుల్లో భయాలు, కొందరు నాయకుల అత్యుత్సాహం వంటి వాటివల్లే ఇలాంటివి చోటుచేసుకొన్నాయి.



**గత కుంభమేళాల్లో కూడా..**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1954లో తొలి కుంభమేళా జరిగింది. నాడు ఫిబ్రవరి 3వ తేదీన తొక్కిసలాట చోటుచేసుకొంది. దేశ చరిత్రలో జరిగిన పెను విషాదాల్లో ఇది ఒకటిగా నిలిచింది. ఈ ఘటనలో 800 మంది ప్రాణాలు కోల్పోగా.. 2,000 మంది గాయపడ్డారు. అది కూడా మౌని అమావాస్య నాడే చోటుచేసుకొంది. నాడు ఒక ఏనుగు అదుపుతప్పి దూసుకురావడంతో ఈ ఘటన చోటుచేసుకొన్నట్లు కథనాలు పేర్కొన్నాయి.

1986 ఏప్రిల్ 14న కుంభమేళా సందర్భంగా నాటి యూపీ సీఎం వీర్‌బహదూర్ సింగ్ తనతోపాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్లమెంట్ సభ్యులను తీసుకొని హరిద్వార్‌లో స్నానాలకు వచ్చారు. ఈ సందర్భంగా రద్దీని నియంత్రించలేకపోయారు. దీంతో తొక్కిసలాట చోటుచేసుకొని 200 మంది మరణించారు.

2003లో కుంభమేళా సందర్భంగా మహారాష్ట్రలోని నాసిక్‌లో గోదావరి నదిలో స్నానాలు చేయడానికి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు. నాడు జరిగిన తొక్కి సలాటలో 39 మంది మరణించారు.

2013లో అలహాబాద్‌లో జరిగిన కుంభమేళాలో ఫిబ్రవరి 10వ తేదీన తొక్కిసలాట చోటుచేసుకొంది. ఒక ఫుట్ బ్రిడ్జ్ కూలిపోవడమే దీనికి కారణం. ఈ ఘటనలో 42 మంది మరణించారు.

**హాథ్రస్‌లో భోలేబాబా సత్సంగ్..**

గతేడాది ఉత్తరప్రదేశ్‌లోని హాథ్రస్‌లో భోలేబాబా సత్సంగ్‌లో తొక్కిసలాట చోటుచేసుకొంది. దీనిలో 121 మంది ప్రాణాలు కోల్పోయారు. ఫుల్‌రాయ్ గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. దీనికి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈక్రమంలో బాబా పాదాల వద్ద ఉన్న మట్టిని తీసుకునేందుకు భక్తులు పోటీపడుతున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకొంది.

**నవరాత్రి వేళ రత్నఘఢ్ మందిరంలో..**

2013 అక్టోబర్ 13న మధ్యప్రదేశలోని రత్నఘఢ్ మందిరంలో నవరాత్రి సందర్భంగా దాదాపు 1,50,000 మంది భక్తులు వచ్చారు. అక్కడ ఓ వంతెన కూలిపోయే స్థితికి వచ్చిందనే వదంతులు రావడంతో.. ఒక్కసారిగా జనం పరుగులు తీశారు. ఈ సందర్భంగా తోపులాట చోటుచేసుకొంది. దీంతో 115 మంది ప్రాణాలు కోల్పోయారు.

**చాముండేశ్వరీదేవి ఆలయంలో..**

రాజస్థాన్‌లోని చాముండేశ్వరీ దేవి ఆలయంలో 2008 సెప్టెంబర్ 30న తొక్కిసలాట చోటుచేసుకొంది. దీనిలో 224 మంది ప్రాణాలు కోల్పోయారు. 420 మందికి పైగా గాయపడ్డారు. బాంబు పేలుడు భయాలు ఈ ప్రమాదానికి కారణమని అప్పట్లో కథనాలు వెలువడ్డాయి.

**కొండచరియలు విరిగి పడ్డాయంటూ..**

2008 ఆగస్టులో హిమాచల్‌ప్రదేశ్‌లోని నయనాదేవి ఆలయంలో తోపులాట చోటుచేసుకొని 145 మంది ప్రాణాలు కోల్పోయారు. నాడు కొండచరియలు విరిగిపడుతున్నాయన్న వదంతులే దీనికి కారణమని గుర్తించారు.

**జారుడు మెట్లతో..**

మహారాష్ట్రలోని మంధరదేవి ఆలయానికి 2005 జనవరిలో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. నాడు ఆలయానికి వెళ్లే మెట్లు జారుడుగా ఉండటంతో ఒక్కసారిగా జనం ఒకరిపైకి మరొకరు పడ్డారు. ఈ సందర్భంగా 265 మంది ప్రాణాలు కోల్పోయారు.

# ఇంటింటి సమగ్ర సర్వే సక్సెస్

- రెండు రోజుల్లో ముసాయిదా నివేదిక
- ఫిబ్రవరి 2న కేబినేట్ సబ్ కమిటీకి తుది నివేదిక
- దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ
- అధికారులు, ఉద్యోగులను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రంలో విజయవంతంగా పూర్తయిన సమగ్ర కుల గణన పై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ముఖ్యమంత్రి అన్నారు. జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే పై ప్రశంసలు అందుతున్నాయని చెప్పారు. బుధవారం ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్కమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించిన అధికారులు, ఉద్యోగులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కుల గణన ప్రక్రియ సామాజిక సాధికారతతో పాటు, భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి తమ చిత్తశుద్ధిని చాటుకుందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటేడ్ కమిషన్ కు ఈ గణాంకాలు ఉపయోగపడుతాయని అన్నారు.

సర్వే డేటా ఎంట్రీ పూర్తయిందని, ఒకటి రెండు రోజుల్లో ముసాయిదా నివేదికను సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఫిబ్రవరి 2వ తేదీ లోగా కేబినెట్ సబ్ కమిటీ కి తుది నివేదికను అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నవంబర్ 6వ తేదీన రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే 2024) మొదలైంది. అన్ని జిల్లాల్లో డిసెంబర్ మొదటి వారంలో సర్వే పూర్తయింది. ప్రణాళిక విభాగం అధ్వర్యంలో చేపట్టిన ఈ ఇంటింటి సర్వే మహా యజ్ఞంలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు దాదాపు లక్ష మందికిపైగా ఉద్యోగులు పాలుపంచుకున్నారు. రాష్ట్రంలోని దాదాపు 1.16 కోట్ల కుటుంబాలను సర్వేకు గుర్తించింది. ఎన్యుమరేటర్లను ఇంటింటికీ పంపించి వివరాలను సేకరించింది. దాదాపు 96 శా తానికి పైగా కుటుంబాల వివరాలను సర్వే బృందాలు విజయవంతంగా సేకరించాయి. వీటికి సంబంధించిన డేటా ఎంట్రీని పూర్తి చేశాయి. కొన్ని చోట్ల కుటుంబాలు సర్వేకు నిరాకరించటం, కొన్ని ఇండ్లకు తాళాలు ఉండటం, కొన్ని కుటుంబాలు అందుబాటులో లేకపోవటం తదితర కారణాలతో కొన్ని కుటుంబాలు సర్వేలో పాలుపంచుకోలేదదని అధికారులు ఈ సందర్భంగా వివరించారు.

రికార్డు వేగంతో కుల గణన

అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే ఫిబ్రవరి 4వ తేదీన సీఎం నేతృత్వంలో భేటీ అయిన రాష్ట్ర మంత్రి వర్గం ఇంటింటి సర్వే ద్వారా కుల గణన చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 16వ తేదీన ఈ సర్వే చేపట్టేందుకు అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానం చేసింది. సెప్టెంబర్ 12వ తేదీన ఇంటింటి సర్వే కుల గణన చేపట్టేందుకు అవసరమైన విధి విధానాలను ఖరారు చేసేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారధ్యంలో ఆరుగురు మంత్రులతో ఏర్పాటయిన సబ్ కమిటీ వివిధ దఫాలుగా సమావేశమైంది. అక్టోబర్ 9వ తేదీన మంత్రి వర్గ ఉపసంఘం ఇచ్చిన సిఫారసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన పేరిట సర్వే చేపట్టాలని, ప్రణాళిక విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా నియమించారు. అక్టోబర్ 10వ తేదీన ప్రణాళిక విభాగం సర్వేకు సంబంధించిన పూర్తి విధి విధానాలతో జీవో నెం.18 జారీ చేసింది.

### సూర్యాపేట గిరిజన బాలికల వసతిగృహంలో
## ఫుడ్ పాయిజన్..
### అస్వస్థతకు గురైన 22 మంది విద్యార్థినులు



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం సృష్టించింది. వసతి గృహానికి చెందిన 22 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఒక్కసారిగా వాంతులు చేసుకోవడంతో మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో వారిని పక్కనే ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌కు తరలించారు. చికిత్స అందించిన విద్యార్థినులు కోలుకోకపోవడంతో అధికారులకు సమాచారం అందివ్వగా.. వారిని సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు సమాచారం. విద్యార్థినులకు ఆసుపత్రి పాలైనా తల్లిదండ్రులకు మాత్రం సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వలేదు. వారంతా ఎక్కడ చికిత్స పొందుతున్నారనే సమాచారం కూడా ఇచ్చేందుకు ఇష్టపడలేదు. ఒకరికే జ్వరం వచ్చిందని.. టాబ్లెట్ ఇచ్చి పంపారని చెప్పడం ప్రస్తావనార్హం. ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారనే సమాచారంతో మీడియా అక్కడికి వెళ్లింది. మీడియా అక్కడికి చేరుకొని ఆరా తీశారు. ఆర్డీవో వేణు మాదవ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై సమీక్షించారు. ఇక సమాచారం అందుకున్న పిల్లల తల్లిదండ్రులు ఆసుపత్రికి చేరుకొని.. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్‌లో పిల్లలకు సరిగా భోజనం పెట్టడం లేదంటూ మండిపడ్డారు. గతంలోనూ తెలంగాణ వ్యాప్తంగా పలు పాఠశాలలు, వసతి గృహాల్లో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ విషయంలో హైకోర్టు సైతం ఆగ్రహం వ్యక్తం చేసింది. తరుచూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నా అధికారుల్లో ఎలాంటి మార్పులు రాకపోవడం గమనార్హం. అధికారులతో పాటు ప్రభుత్వం తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నోటిఫికేషన్ తేదీ నాటి ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సిందే: హైకోర్టు



**విశ్వంభర, హైదరాబాద్:** గిరిజన సంక్షేమ శాఖలోని పోస్టుల భర్తీ నిమిత్తం టీజీపీఎస్సీ జారీ చేసిన నోటిఫికేషన్ తేదీ నాటి ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పింది. దానికి విరుద్ధంగా తరువాత సంవత్సరాల ధ్రువీకరణ పత్రాలను అనుమతించాలని ఆదేశించలేమని స్పష్టం చేసింది. 2022లో గిరిజన సంక్షేమశాఖలోని పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో తాత్కాలిక జాబితాను 2024లో విడుదల చేసి సర్టిఫికెట్ల పరిశీలనలో భాగంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కోసం 202122 ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని ఆదేశించింది. ఇందులో హాస్టల్ సంక్షేమ అధికారి గ్రేడ్2 పోస్టుకు దరఖాస్తు చేసిన సిద్దిపేటకు చెందిన కె.తిరుపతి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కోసం 202223, 2023 24 సంవత్సరాలకు ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించగా టీజీపీఎస్సీ నిరాకరించింది. దీంతో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా సింగిల్ జడ్జి తిరస్కరించారు.దీంతో కె.తిరుపతి డివిజన్ బెంచ్‌కు అప్పీలు చేశారు. దీనిపై జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లను ప్రస్తుత సంవత్సరాలకే జారీ చేయాలని, గత సంవత్సరానికి విడుదల చేయరాదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో పిటిషనర్ 2021 22 సర్టిఫికెట్‌ను సమర్పించలేకపోతున్నారన్నారు. అయితే టీజీపీఎస్సీ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లకు దరఖాస్తు చేసుకున్నవారందరూ 202122 సర్టిఫికెట్ సమర్పించారని, అందువల్ల సర్టిఫికెట్‌ను అధికారులు జారీ చేయలేదన్న కారణం సరికాదన్నారు.నోటిఫికేషన్‌లోనే సర్టిఫికెట్ సమర్పించాలని, దరఖాస్తు చివరి తేదీనాటి ఏడాదికి సంబంధించిన ధ్రువీకరణ పత్రం సమర్పించాలని పేర్కొన్నట్లు తెలిపారు. ధరఖాస్తుల చివరి తేదీ 2023 జనవరి 27 కావడంతో 202122 ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉందన్నారు. అందువల్ల పిటిషనర్‌కు మినహాయింపునివ్వలేమని, దీనికి సంబంధించి సుప్రీంకోర్టు తీర్పులను ప్రస్తావించారు. అప్పీలును కొట్టివేస్తూ నోటిఫికేషన్ ప్రకారం ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ సమర్పించాల్సిందేనన్నారు. ఈ వాదనతో ఏకీభవించిన ధర్మాసనం అప్పీలును కొట్టివేస్తూ నోటిఫికేషన్ ప్రకారం ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ సమర్పించాల్సిందేనని ఆదేశాలిచ్చింది.

## "నవ కవి రత్నాలు" గ్రంథావిష్కరణ సభ

**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాదులోని అశోక్ నగర్ కల్చరల్ అసోసియేషన్ సంస్కృతి కేంద్రంలో అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో కళా ప్రపూర్ణ డాక్టర్ పోతుకూచి సాంబశివరావు 97వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈసందర్భంగా సాహితీవేత్త చౌడూరి నరసింహారావు కు 'కళాప్రపూర్ణ' డాక్టర్ పోతుకూచి సాంబశివరావు విశిష్ట పురస్కారంతో సత్కారం చేశారు. ఈ ఉత్సవాలలో భాగంగా చౌడూరి నరసింహారావు రచించిన "నవ కవి రత్నాలు" గ్రంథావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ తెలంగాణ శాఖ అధ్యక్షులు ఆచార్య కడారి సత్యమూర్తి అధ్యక్షత వహించగా, ద్రవిడ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య డాక్టర్ గంగిశెట్టి లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ డాక్టర్ టి గౌరీ శంకర్ విశిష్ట అతిథిగా, నేటి నిజం దిన పత్రిక ఎడిటర్ శ్రీ బైసా దేవదాస్ గౌరవ అతిథిగా, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఆచార్య డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ రచయిత్రి, కవయిత్రి, గాయని, 'కళాప్రపూర్ణ' డాక్టర్ పోతుకూచి స్మారక విశిష్ట పురస్కార గ్రహీత శ్రీమతి బోయి హైమావతి భీమన్న జ్యోతి ప్రజ్వలనతో సభాకార్యక్రమం ప్రారంభంకాగా సభాధ్యక్షులు ఆచార్య కడారి సత్యమూర్తి గ్రంథ కర్త గురించి మాట్లాడుతూ.. చౌడూరి నరసింహారావు కవిగా, రచయితగా, సీనియర్ జర్నలిస్టుగా, వ్యక్తిత్వ వికాస నిపుణులుగా, సంస్కృత విభాగ అధిపతిగా, కార్యకర్తగా, కావ్యకర్తగా అన్ని రంగాల్లో ప్రతిభావంతులు. బహుముఖీనమైన ప్రజ్ఞా పాటవాలున్న శ్రీ చౌడూరి ముమ్మందు ఎన్నో మంచి గ్రంథాలు వెలువరించాలని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అతిథులు శ్రీ చౌడూరికి అభినందనలు తెలిపారు.




## గద్వాల జిల్లాలో మంటల్లో కాలిపోయిన 10 క్వింటాళ్ల మిర్చి

**జోగులాంబ గద్వాల :** ఆరుగాలం కష్టపడి అప్పు చేసి పండించిన పంట రైతు కండ్లముందే కాలిపోయింది. పంట చేతికొస్తే కష్టాలు తీరుతాయని నమ్మిన ఆ రైతు కంట్లో చివరికి కన్నీరే మిగిలింది. గుర్తు తెలియని దండగుల దుశ్చర్యతో రైతు కుటుంబం భోరున విలపించింది. దుండగులు నిప్పు పెట్టడంతో 10 క్వింటాళ్ల మిర్చి అగ్నికిఆహుతయ్యింది. ఈ విషాదకర సంఘటన జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ మండలం తొత్తినోని దొడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బార్కి భీమన్న మిర్చి పంటను మార్కెట్‌కు తీసుకువెళ్లేందుకు వ్యవసాయ బావి వద్ద బస్తాల్లో నింపారు. ఇదే సమయంలో భోజనం చేసేందుకు ఇంటికి వెళ్లి గంట తరువాత వచ్చి చూస్తే బస్తాలకు నిప్పంటుకుని మండుతున్నాయి. వెంటనే మంటలను ఆర్పగా 10 క్వింటాళ్ల వరకు కాలిపోయినట్లు రైతు తెలిపారు. ఈ సంఘటనపై అయిజ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు రైతు భీమన్న తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.

# స్వాతంత్ర్య పోరాట దిక్సూచి మహాత్మాగాంధీ

## సత్యం, అహింస మార్గాలే తన ఆయుధాలని చెప్పిన మహాత్ముడు.. నేడు గాంధీజీ వర్ధంతి

20 శతాబ్దంలో భారత దేశాన్ని బ్రిటిష్ సామ్రాజ్య పాలన నుంచి విముక్తి చేసేందుకు ముందుండి పోరాడిన నాయకుల్లో గాంధీజీ ఒకరు. చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలు, కులాలు ఒక్కటే అని సాటి చెప్పారు గాంధీ. సత్యం, అహింస అనేవి తన ఆయుధాలను చెప్పి.. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారు. బ్రిటిష్ పాలకుల్ల చేతుల్లోంచి.. భారతమాతకు విముక్తి కలిగించిన మహోన్నతుడు గాంధీ. . సర్వజన హితం నా మతం.. అంటరానితనాన్ని అంత: కలహాలను అంతం చేసేందుకు నా ఆయువు అంకితం జాతిపిత మహాత్మా గాంధీ మాటలివి. నిత్యం అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడు. అదే మార్గంలో భారతావనికి స్వాతంత్ర్యం సంపాదించిన మహనీయుడు. మహాత్మ సినిమాలో సిరివెన్నెల సీతారామశాస్త్రి రాసినట్లు.. కొంత మంది ఇంటి పేరో, ఊరికొక్క వీధి పేరో కాదు గాంధీ. కరెన్సీ నోట్ మీద, నడి రోడ్డు మీద మనం చూస్తున్న బొమ్మ అంతకన్నా కాదు. భరత మాత తల రాతను మార్చిన విధాత గాంధీ.. తరతరాల యమ యాతన తీర్చిన వరదాత గాంధీ.. అన్నట్లుగానే గాంధీజీ జీవితం భారతవనికి ఒక అపురూప చరిత్ర. బానిసలుగా మారిన భారతీయులకు అహింస మార్గాలను చూపి.. స్వదేశం కోసం ఎదురునిలిచేలా చేసిన గాంధీ 77వ వర్ధంతి నేడు. భారతదేశంపై చెరగని ముద్రవేసిన మహనీయుడు గాంధీజీ.. 1948 జనవరి 30న ఢిల్లీలోని బిర్లా నివాసం వద్ద ప్రార్థనా మందిరానికి వెళ్తుండగా.. ఆయనను నాథూరామ్ గాడ్సే కాల్చి చంపాడు.జాతిపితగా కీర్తించిన గాంధీ ప్రాణాలర్పించిన రోజు కావడంతో మార్టిర్స్ డే అంటే షహీద్ దివస్ జరుపుకుంటుంటాం. గాంధీ చేసిన పోరాటం ప్రపంచమంతటినీ ఆకర్షించింది.. కదిలించింది. జాతి సమగ్రతను, ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శమై నిలిచింది. అందుకే ఆ మహాత్మునికి గుర్తుగా..జ్ఞాపకంగా ఆయన వర్ధంతిని షహీద్ దివస్‌గా జరుపుకుంటూ వస్తున్నాం.

భారతదేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన ఎంతోమంది మహానుభావులలో మహాత్మా గాంధీ పేరు ఎప్పుడు మొదట ఉంటుంది.. అసత్యాన్ని విడనాడి సత్యాన్ని చేతపట్టి ధర్మ మార్గంలో నడిచి.. బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన ఈ గొప్ప నేత గురించి మనం తప్పకుండా తెలుసుకోవాల్సిందే. ఒక రకంగా చెప్పాలంటే మహాత్మాగాంధీ లేని నాడు నిజంగా భారతదేశం స్వతంత్రాన్ని కోల్పోయేది.. ఇక ఈయన మన దేశానికి చేసిన సేవలను మనం మరిచిపోలేము. అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ రాజ్యాంగం బ్రతికున్నంత కాలం మహాత్మాగాంధీ పేరు తారాజువ్వలా వెలిగిపోతుందని చెప్పవచ్చు.



గాంధీజీ అసలు పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ. 1869 అక్టోబర్ 2న గుజరాత్ రాష్ట్రంలో కథియవాడ్ జిల్లా పోరు బందర్ గ్రామంలో కరంచంద్ గాంధీ, పుత్లీ బాయి దంపతులకు ఆయన జన్మించారు. గాంధీజీ తండ్రి పోరు బందర్ సంస్థానంలో ఒక దివాన్‌గా పచేసేవారు. తల్లి హిందూ సంప్రదాయాలను పాటించే వ్యక్తి. తల్లిదండ్రుల సంరక్షణలోనే గాంధీజీ బాల్యం గడిచింది. తరగతి గదిలో గాంధీ ఇతరుల విద్యార్థుల మాదిరిగా చురుకుగా ఉండేవాడు కాదు. తన జీవితంలో ఎదురైనటువంటి అనుభవాలను గాంధీ తన ఆత్మకథ సత్యంతో నా ప్రయోగం (మై ఎక్స్‌పరిమెంట్ విత్ ట్రుత్)లో స్వయంగా రాసుకొచ్చారు. మహాత్మాగాంధీ లండన్లోని ఇన్నర్ టెంపుల్ లో న్యాయ శాస్త్రం లో శిక్షణ పొందిన తర్వాత 1891 జూన్ లో తన 22 యేళ్ళ వయసు లో లా విద్యను పూర్తి చేశారు. ఇక పోతే ఎన్నో ఎన్నెన్నో కార్యక్రమాలు చేపట్టి అన్నింటిని విజయవంతం చేసిన మహాత్మా గాంధీ బ్రిటిష్ అధికారులకు వ్యతిరేకంగా పోరాడి ఎన్నో కష్టాలను కూడా ఎదుర్కొన్నాడు.. 1921 లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించి ..పేదరికం నిర్మూలించడం, మహిళల హక్కులను, విస్తరింప చేయడం, మతపరమైన అలాగే జాతిపరమైన స్నేహాన్ని అందించడమే లక్ష్యంగా ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు. అంటరాని తనాన్ని అంతం చేయడం అన్నిటికంటే మించిన స్వరాజ్యం లేదు అంటూ స్వయం పరిపాలన సాధించడం కోసం దేశవ్యాప్తంగా ఎన్నో ప్రచారాలకు నాయకత్వం వహించారు. గ్రామీణ పేదలు చేతితో నేసే నూలు వస్త్రాలను ప్రతి ఒక్కరూ ధరించాలని దారుణం ఖాదీ ఖద్దర్ ను ప్రమోట్ చేశారు.. ఉప్పు సత్యాగ్రహం చేపట్టి జైలుకు వెళ్లిన సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి. మహాత్మా గాంధీ గురించి చెప్పుకుంటూ పోతే రోజులు కూడా సరిపోదు అని చెప్పవచ్చు. ఇకపోతే చివరిగా 1948 జనవరి 30వ తేదీన స్వతంత్రం వచ్చిన తరువాత మరణించడం బాధాకరం అని చెప్పవచ్చు. నేడు గాంధీ 77వ వర్ధంతి.. ఈ సందర్భంగా ఆయనకు యావత్ భారతవని నివాళులు అర్పిస్తుంది. "అహింసే అత్యున్నత కర్తవ్యం. మనం దాన్ని పూర్తి స్థాయిలో సాధన చేయలేకపోయినా, దాని గొప్పతనాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. మానవతా దృక్పథంతో హింసామార్గం నుంచి సాధ్యమైనంత వరకూ దూరంగా ఉండాలి



- పబ్బ రష్మిత
జర్నలిస్టు, సామాజిక కార్యకర్త
తార్నాక, హైదరాబాద్
సెల్:9248769422

## గాంధీజీ కొటేషన్స్

- అహింసకు మించిన ఆయుధం లేదు.
- ఆత్మాభిమానం, గౌరవాల్ని వేరెవరో పరిరక్షించరు, మనకు మనమే వాటిని కాపాడుకోవాలి.
- ఆలోచనల పరిణామమే మనిషి. అతను ఎలా ఆలోచిస్తే అలా తయారౌతాడు.
- కంటికి కన్ను సిద్ధాంతం ప్రపంచాన్ని అంధకారంలోకి నెట్టివేస్తుంది.
- ఆత్మార్పణకు,స్వచ్ఛతకు నిలయం కానప్పుడు స్త్రీకి విలువ లేదు.
- ఓటు, సత్యాగ్రహం ఈ రెండూ ప్రజలచేతిలోని ఆయుధాలు.
- భారతీయులు తమలో తాము పోట్లాడుకోవడం మానుకున్నప్పుడే మనకు అసలైన స్వాతంత్ర్యం వస్తుంది.
- మార్పునుకు సిద్ధంగా ఉండండి. అపుడే కొత్త ప్రపంచాన్ని చూడగలుగుతారు.
- పాము కాటు శరీరాన్ని విషతుల్యం చేస్తుంది, అదే తాగుడు వ్యసనం ఆత్మను చంపేస్తుంది.
- హక్కులకు వాస్తవమైన మూలాధారం--కర్తవ్య నిర్వహణం.మనం మన కర్తవ్య నిర్వహణ చేసినట్లయితే హక్కులు పొందేందుకు ఎంతో దూరంలో ఉండము. మన విధులు నిర్వర్తించకుండా హక్కుల కోసం పరుగెత్తినట్లయితే అవి మనల్ని దాటి పోతాయి.మనం ఎంతగా వాటిని వెంబడిస్తే అవి అంత త్వరితంగా ఎగిరిపోతాయి.
- మీరు పుస్తకాలు పఠించవచ్చు.కానీ అవి మిమ్మల్ని ఎక్కువ దూరం తీసుకెళ్ళలేవు. మీలోని ఉత్తమత్వాన్ని బయటికి తేవటమే నిజమైన విద్య అనిపించుకుంటుంది.మానవత్వం అనే పుస్తకం కంటే వేరొక ఉత్తమ గ్రంథం ఏమి ఉంటుంది.ప్రపంచం ఆధిపత్యం వహించిన పటిష్టవంతమైన శక్తి--ప్రేమ.మరియు అది వినయం గల కల్పనా రూపము.ప్రేమ ఎక్కడ ఉంటుందో,దేవుడు కూడా అక్కడే ఉంటాడు.
- జీవితంలో స్వచ్ఛమైనవి మరియు ధార్మికమైనవి అయిన వాటన్నిటికీ స్త్రీలు ప్రత్యేక సంరక్షకులు.స్వభావరీత్యా మితవాదులైనందువల్ల మూఢాచారాలను విడనాడటంలో ఆలస్యం చేస్తారు. అలాగే జీవితంలో స్వచ్ఛమైనవి,గంభీరమైనవి వదిలి పెట్టేందుకు కూడా ఆలస్యం చేస్తారు.
- విద్యార్థుల ఆలోచనలు, ఆచరణలు క్రమశిక్షణా సహితంగా లేకుంటే వారు చదువంతా వృథా.
- ఎవరైతే చిరునవ్వుల్ని ధరించరో వారు పూర్తిగా దుస్తులు ధరించినట్లు కాదు.
- ఒక అభివృద్ధి చెందిన కంఠం నుండి ఉత్తమ సంగీతం సృష్టించే కళను అనేకమంది సాధించవచ్చు కానీ ఒక స్వచ్ఛమైన జీవితం అనే మధురస్వరము నుండి అటువంటి సంగీతకళను పెంపు చేయటం చాలా అరుదుగా జరుగుతుంది. అన్ని కళల కంటే జీవితం గొప్పది. పరిపూర్ణత్వానికి చేరువ కొచ్చిన జీవితం గల మానవుడే అత్యంత గొప్ప కళాకారుడని నేను ప్రకటిస్తాను.సౌజన్యతగల జీవితం యొక్క గట్టి పునాది లేని కళ ఏమిటి?
- మన ప్రార్థన హృదయ పరిశీలన కోసం. భగవంతుని మద్దతు లేకుండా మనం నిస్సహాయులమని మనకు అది గుర్తు చేస్తుంది. దాని వెనుక భగవంతుని దీవెన లేనట్లయితే ఉత్తమమైన మానవ ప్రయత్నం కూడా నిష్ఫలమౌతుంది.
- సత్యాగ్రహము జయమైందని ప్రజలు సంతోషించారే కాని సంపూర్ణ విజయ లక్షణాలు లోపించడం వలన నాకు సంతృప్తి కలుగలేదు.
- కైరా సత్యాగ్రహం పాక్షికంగా విజయవంతం కావడంపై గాంధీ చేసిన వ్యాఖ్య
- నన్ను ఢిల్లీ వాసులు పిలవడం వలన అచ్చట శాంతి నెలకొల్పడం కోసం వెళ్తున్నాను కాని అశాంతి నెలకొల్పడం కోసం కాదు.
- రౌలట్ చట్టం తర్వాత జాతీయోద్యమ నాయకులు గాంధీని ఢిల్లీ రమ్మని పిలిచినప్పుడు గాంధీ ఢిల్లీ వెళ్ళగా పోలీసులు రైలు దింపినప్పుడు గాంధీ చేసిన వ్యాఖ్య.
- మన అభిప్రాయాలను ఇతరులపైన బలవంతంగా రుద్దడం వలన మనం నిజమైన స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోలేము.
- నాగ్పూర్ భారత జాతీయ కాంగ్రెస్ సదస్సులో గాంధీజీ వ్యాఖ్య.
- మనిషిని బాధించే జంతువులను చంపకూడదని నా అభిప్రాయం కాదు. ఏది హింస, ఏది అహింస అన్నది మనుషులు తమ విచక్షణతో తెల్సుకోవాలి.
- హరిజన్ పత్రికలో గాంధీ వెలిబుచ్చిన అభిప్రాయం.
- నా మట్టుకు సత్యాగ్రహ ధర్మ సూత్రం ప్రేమ సూత్రం లాంటిది. ఒక అనంతమైన శాశ్వతమైన సిద్ధాంతం. - సత్యాగ్రహ నియమాలు ఒక క్రమపరిణామాన్ని కలిగి ఉంటాయి.
- సత్యాగ్రహ ధర్మ సూత్రం గురించి గాంధీజీ తన పుస్తకంలో వివరించిన వ్యాఖ్యలు.
- ప్రజాస్వామ్య స్ఫూర్తిని ఇతరులెవ్వరూ బలవంతంగా రుద్దలేరు, అది అంతర్గతంగా, స్వతసిద్ధంగా వికసించాల్సి ఉంటుంది.
- విద్యార్థుల ఆలోచనలు, ఆచరణలు క్రమశిక్షణా సహితంగా లేకపోతే వారి చదువంతా వృథా.
- చెడును నిర్మూలించేందుకు ఆయుధాలు పడితే జరిగేది రెండు దుష్టశక్తుల మధ్య యుద్ధమే.
- చదవడం వలన ప్రయోజనమేమంటే నలుమూలల నుంచీ వచ్చే విజ్ఞానాన్ని పొందడం, దాన్నుంచి గుణపాఠాలు తీసుకోవడం.
- ఆచరించడం కష్టమని మూలసూత్రాలను విడిచిపెట్టకూడదు. ఓర్పుతో వాటిని ఆచరించాలి.

# కనుమరుగవుతున్న తెలంగాణ పదాలకు దిక్సూచి సూర




దళిత సాహితీవేత్త భూతం ముత్యాలు తెలంగాణ మాండలికంలో అద్భుతంగా "సూర" నవల రాశాడు. కనుమరుగైపోతున్న ఎన్నో తెలంగాణ పదాలకు దిక్సూచి సూర నవల. "తెలంగాణ భాష అంటే తెలంగాణ ప్రజలు మాట్లాడే భాష" అని అర్థం. తెలుగు సాహిత్యంలో తెలంగాణ యాసకు విశిష్టమైన స్థానం ఉన్నది. ఈ విషయాన్ని ఇప్పటికే చాలా మంది కథా, కవితా, నవలా రచయితలు నిరూపించారు. అందులో భాగంగానే తెలంగాణ మాండలిక భాష,విశేషాలను పరిశీలించవచ్చు.సూర నవలలో చెంద్రి,చెన్నని కుమారుడైన సూరడు చదువుకొని గ్రామం లో పెత్తందారులైన కాశిరెడ్డి, నాగిరెడ్డి ల దోపిడీ నుండి దళిత సమాజాన్ని కాపాడడం ఆ సమయం లో అంబేద్కర్, పూలే పాఠశాల పెట్టి విద్యను నేర్పి గో బ్యాక్ టు విలేజెస్ నినాదం ఇచ్చి, కులాంతర వివాహాలను ప్రోత్సాహించి మూఢనమ్మకాల నుంచి ప్రజలను విముక్తం చేసి, సమాజాన్ని సంస్కరించడం ద్వారా , దళితుల ఆత్మ గౌరవం పెంచి, దోపిడీ దారులను చంపి తమ తిరుగు బాటు ను చూపించే విధంగా ఈ నవల నిజ జీవిత చరిత్ర ను మనకు పరిచయం చేస్తుంది. ఇందులో రచయిత మొత్తం తెలంగాణ భాషను , పక్కా నల్లగొండ ప్రాంతీయ యాసను ఉపయోగించి , కొత్త పద ప్రయోగం చేస్తూ సన్నివేశాలను వివరించారు.

"గొర్కోల్లు పొడిసినయ్ మూలసుక్క నడినెత్తికెక్కింది.రేకలు వారనికే జాము పొద్దుంది. ముసలోల్లు సిన్నగ సరాయించ్కుంటు మేల్కొంటుండ్రు.పచ్చులు కిసకిస లాడ్తున్నాయ్. అద్దమ్మ రేతిరి కాడనే లేసి కూసున్నడు మాల చెన్నడు. నిద్రోస్తలేదు. తెగిన నుల్కమంచంల గూకొని గుడ్సే కాయి సూస్కుంట ఎప్పుడు ఎప్పుడు తెల్లార్తదని ఎదురు చూడబట్టే కున్కు తీద్దా మంటే నిద్రొస్తలేదు"

రచయిత తెలంగాణ భాష యాస తోనే నవల ను ప్రారంభించాడు.20వ శతాబ్దం ప్రథమార్థంలో తెలంగాణ ప్రాంతం భూస్వాముల ఏలుబడిలో ప్రజలు వెట్టి చాకిరీ చేస్తూ బానిస బతుకులీడుస్తూ ఉండేవారు. ఆ కాలం లో పొలానికి నీళ్లు పెట్టడానికి రాత్రివేళ ప్రతీ రైతు, కూలీ సమయమును చూసుకునేది ఆకాశం వైపు చూసే అన్నవిషయం ను రచయిత చెప్పాడు. మోట తోలడానికి ఈ గొర్కోల్లు(ఆకాశం లో అర్థరాత్రి వేళ దాటిన తర్వాత ఒకదగ్గరే వచ్చే నక్షత్రాలు ఇవి ఒకదాని కింద ఒకటి మూడు వరుసగా ఉంటాయి) ,

మూలసుక్క ( సమయాన్ని సూచించే నక్షత్రం) పదాలను తెలంగాణలోని ప్రతీ పల్లెలో ఉపయోగించేవారు .ఈ నవలలోని ప్రతి పాత్ర పక్కా నల్లగొండ ప్రాంతీయ యాసలో మాట్లాడి తెలంగాణలో మరుగున పడుతున్న ఎన్నో కొత్త పదాలను వెలికితీసి పాఠకునికి, సాహిత్య లోకానికి అందించినది. భాషా శైలి ల విషయంలో రచయితను మెచ్చుకోకుండా ఉండలేం. నల్లగొండ మాండలికం తెలుగు భాషా ప్రియుల్ని, పాఠకుల్ని, అంత తొందరగా ముందుకు సాగనీయదు. ఈ కింది వాక్యాలను ఒకసారి పరిశీలిస్తే తెలుస్తుంది.

"అరే తూ నీ యవ్వ దత్రాలోడ, అంత బుగులెందుకురా ,నీకు గింత పీర్కి మందెవడ్రా పోసింది
/అరే ఇగ నడురష ఎవనిమొగమెసొంట్డో,తుసుక్కున తుమ్మేరు తుష్కేరు
/ఒరక్కో దీని మొగుడెర్రోడైనా ఇది బలే మాట కార్దిరా, లోడ లోడ ఒకటే వాగుద్ది, ఏ మాట కా మాట అత్కేస్తది
/ఇదే అదునుగ అక్కడ ముషమ్మ పండ్గకు దున్నపోతు తల దెగాలె, బొడ్రాయి మీదికి లేపాలె,ఊల్య బలిజల్లాలె.అదేసమయాన అన్ని,ఆయం తెల్వ కుంట మాయంజెయ్యాలె.
రోజురోజ్కు బలేమంకు చేతలు చేస్కుంటా చెంద్రి ని ఇస్కించ సాగిండు సూరడు
/ఏం బాధలొచ్చే గదర కొడ్క ఊల్య పాలోల్ల పోరు పడలేక నల్గుట్ల ఇజ్జత్ కి పాట్ల వడి పొట్ట చేతబట్టుకుని దేశం కాని దేశం వొల్స పోవాల్సొచ్చే...

నవల మొత్తం కూడా ప్రతి సన్నివేశం ,ప్రతిపాత్ర మాట్లాడే విధానం అంతా నల్లగొండ యాస లోనే కొనసాగుతుంది . తెలంగాణ భాష అంటే సమస్త తెలంగాణ ప్రజల భాష,వారి జీవన విధానం లో , పనిలో ప్రవర్తన లో, దాగిన భాష , భాష నే వెలికి తీసేది ఈ మాండలిక సాహిత్యం.

కోయి కోటేశ్వరరావు అన్నట్టుగా తాతలు, నానమ్మలు, అమ్మమ్మల నోటి దగ్గర దోసిల్లు పడితే వచ్చే ప్రతి పదం మనకు ఒక కొత్త సాహిత్య రచనకు తోడ్పడుతుంది.తదనుగుణంగా మనలోని తెలంగాణ మాండలిక భాష, రచనా నైపుణ్యం తప్పక వృద్ధి చెందు తుంది.

**సూర నవలలో తెలంగాణ పదసంపద..**

సూర దళిత నవల అయినప్పటికీ దళితుల భాష మాత్రమే కాకుండా నల్లగొండ జిల్లా ప్రజలు వాడే పదసంపద మొత్తం ఈ నవలలో వాడబడింది. భవిష్యత్తులో భావితరాలకు అందించే తెలంగాణ పదసంపదను విరివిగా ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ నవలలో రచయిత వాడిన కొన్ని పదాలను ఇక్కడ పరిశీలిద్దాం.

జకముక/ గాశారం/ తునీయమ్మ/ ఎడ్డిపాసువు/ ఆష్కాలు/ తతిమ్మోళ్లు/ మాపటీలి/ మొత్కుంట/ బరిగె/ మాపటిజాం /ఎర్రపచ్చన/ బుగులు/ మొగులు/ కోడికూస్తాల్కి/ మూలసుక్క/ గోర్కొల్లు/ పిర్కోల్లు/ పుర్సత్ గా/ జుర్మానా /తతిమ్మా /నిమ్మళంగా / సూదరోల్లు/ ఇద్దున /లచ్చువమ్మోరు/ సాపెనార్థం /నాతిరైంది/ పొద్దడ్కి/ బాజ్జతి/ సగేస్కుంట/ ఇర్కిస్తని /కొత్తేడు/ బెళ్ళంగొట్నరాయి / గొరగానీయడు / గిల్లడొల్పుకుంట /జొరబద్దది/ గర్జు /పబ్బం/ గడపడం/ ఊడిగం జేయాలె / ఎన్కటోల్ల లెక్క .ఈ పదాలన్నీ తెలంగాణ భాషకు ఆణి ముత్యాల లాంటివి .

దళితులు మాట్లాడే భాష ను యాసను అనుసరించి వచ్చిన అన్ని నవలా కథా సాహిత్యాలు అందుబాటులోకి తెచ్చి వాటిపై సమీక్షలు జరిపినప్పుడు మనకు ఒక కొత్త పద నిర్మాణం ఏర్పడి మరిన్ని నవలలు కథలు వెలువడే అవకాశాలున్నవి. కాబట్టి తెలంగాణ భాష మాండలికం ను మరింత ఉన్నత స్థితికి తీసుకెళ్లాలంటే నవల, కథా రచనల లో ఉన్న తెలంగాణ భాషను తెలుగు సాహిత్యానికి గుండెకాయ గా మార్చవచ్చు.

**సూర నవల లో తెలంగాణ సామెతలు..**

- పేడే మొఖపోడు పెండ్లి కెదిరి చూసినట్టు.
- పెసర చేల పోగొట్కోని పప్పట్కెలదేవులాడ్తే ఎట్లా.
- సంగీతాన్కి సింతకాయలు అన్నట్టు.
- మాలోన్ని మందలీయకనే కొట్టాలే.
- తుర్కోడెంతో తుమ్మ ముల్లంత
- సూరు గాలి ఒకడేడుస్తుంటే చుట్ట కు నిప్పు లేక ఒకడు ఏడుస్తుండంట.
- వంద గొడ్లని తిన్న రాబందు ఒక్క గాలివానకు చచ్చినట్లు
- బతికి చెడ్డోని భాగ్యం జూడు- చెడి బతికినోని చెంపలు జూడు
- ముందుగ మురిసినమ్మ పండుగ గుర్తెరుగదంట
- కుక్క తోక పట్టుకుని గోదార న్న ఈదొచ్చు.
- ఉరుకురుకు లాడి
- పసుల గాస్తె, పొద్దు గుకుతాది.
- పుండు ఒకటైతే మందు ఒకటి పెడ్తారు.
- మూడు రూపాయల ముండ పుల్సు- పది రూపాయలపచ్చి పులుసు.
- ఒకరి మొఖం చూస్తే పెట్ట బుద్దయిద్ది, ఒకరి మొఖం చూస్తే తిట్ట బుద్ధయిద్దన్నట్టు .

ఈ నవల లో ప్రత్యేకించి ప్రశంసించాల్సిన అంశాలలో సామెతలు ముందు వరుసలో ఉంటాయి.ఈ సామెతలు వింటున్నప్పుడు , చదువుతున్నప్పుడు,మన గ్రామాలలో మాట్లాడుకునే , పెద్ద మనుషులు, తాత, నానమ్మ,అమ్మమ్మలు గుర్తుకు వస్తారు. ఈకాలం పిల్లలకు ఈ సామెతలు నేర్పిస్తే మన తెలంగాణభాష ను మరింత గా సానబట్టిన వాళ్ళ మవుతాం..

**ఉపసంహారణం..**


దళితుల కష్టాలు, కన్నీళ్లు, బాధలు, మోసపోవడం, అవిద్య, అన్నీ సహజంగా తెలిపిన నవల సూర. సూర నవలలో మనకు సరిపడా తెలంగాణ భాష పదాలు, సంభాషణలు, సామెతలు, అన్నింటికిమించి మాండలికం భాష ఔన్నత్యాన్ని తెలియజేస్తుంది. రానున్న కాలంలో సాహిత్య రచన లో మాండలికం ముందు వరుస లో ఉంటుందనడంలో సందేహం లేదు. డా.నసుమాస స్వామి గారి మాటల్లో చెప్పాలంటే నల్లగొండ మాండలికం లో వచ్చిన తెలుగు నవల కక్క , సరసన నిలబెట్ట గల నవల సూర.

దళిత పదానికి నేటికీ మన తెలుగు సాహిత్యం లో స్థానం దక్కలేదు. తెలంగాణ భాషా సాహిత్యం లోనైనా విస్మరణకు గురవుతున్న తెలంగాణ భాషా, యాస ల తో వచ్చిన ఏ ప్రక్రియా రచననైనా ,కుల, ప్రాంత లింగ భేదాలు లేకుండా రికార్డు చేయాలి. అప్పుడే మన తెలంగాణ భాష సాహిత్యం తరతరాలకు అందించబడి వృద్ధి చెందుతుంది.

తెలుగు భాషా సాహిత్యం లో తెలంగాణ సాహిత్యం కు ప్రత్యేక స్థాన ముంది.తెలంగాణ భాష తెలుగే కాదన్న ఈసడింపుల నుంచి, తౌరక్యాంధ్రమన్నా , తమాయించుకొని అవహేళనలు తట్టుకొని అక్షరాలనే ఆయుధాలుగా చేతపట్టి సాయుధ పోరాటాల వారసత్వం నుంచి రచనలు కొనసాగించి తెలంగాణ భాష విశిష్టతను దేశ వ్యాప్తం చేసిన ఘన చరిత్ర మన తెలంగాణ యాస భాషలది.

పుట్టుకతోనే వచ్చిన ఈ యాస , భాష మాటలను ఉపయోగించి ఎన్నో సాహిత్య పురస్కారాలను సాహిత్య అకాడమీ లను డాక్టరేట్ లను పద్మభూషణ్ లను పీఠాలను అవలీలగా అందిపుచ్చుకున్న మనం తెలంగాణ సాహిత్య తరాలను సమన్వయం చేసుకుంటూ తెలంగాణ భాషకు యాసకు పబ్బతి పట్టుదాం.

తెలంగాణ మాండలికం సంస్కృతి భాషలపై చర్చలు జరుగుతున్న ఈ సందర్భం లో తెలంగాణ దళిత నవలల తో పాటు , తెలంగాణ భాష యాసల పై విస్తృత స్థాయి పరిశోధనలు చేయాల్సిన అవసరం నేటితరం పరిశోధకులకు ఉంది.



- డాక్టర్ మెంతబోయిన సైదులు
9010910956

## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేత



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి గంగుల వెంకట్ రెడ్డి తన తల్లిదండ్రులైన గంగుల పూలమ్మ, శ్రీనివాస్ రెడ్డిల జ్ఞాపకార్థం నీర్నెముల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం రూ.10 వేల విలువైన అన్నం ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. ఈ మేరకు మాజీ వైస్-ఎంపీపీ నాగటి ఉపేందర్, గంగుల వెంకటరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. కాగా, దాతలు ముందుకు వచ్చి పాఠశాలకు కావాల్సిన అభివృద్ధి చేయాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో నోముల శివ, రాజు, క్రాంతి, బొల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ ఆర్థిక సహాయం



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల మండల కేంద్రానికి చెందిన వరికుప్పల బాలయ్య కొద్ది రోజుల క్రితం మృతిచెందారు. స్థానిక బీఆర్ఎస్ నేతలు వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ ఇతర నేతలతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున వైస్ ఎంపీపీ 5,000 మరియు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి) 5,000/- చొప్పున వారి కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్త కేశని మహేష్ కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. బాధితుడిని ఆయన నివాసగృహంలో పరామర్శించి మెరుగైన వైద్య సేవల కోసం మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి 5,000/- ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ, మండల పరిధిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామని బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మూడ అశోక్, అమృతం పాండు, దేరంగుల నాగార్జున, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్‌పై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



**విశ్వంభర, ఆమనగల్లు:** గద్దరన్న విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఆమనగల్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ప్రజాయుద్ధ నౌక గద్దరన్న పై బండి సంజయ్ చేసిన వాక్యాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిలర్, గద్దరన్న విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్. లక్ష్మణ శర్మ బార్ అసోసియేషన్ కౌన్సిలర్ అధ్యక్షులు మల్లెపల్లి జగన్. మాజీ అధ్యక్షులు ఇజ్రాయిల్. శివలింగం. ఆమనగల్ జేఏసీ. పూలే అంబేద్కర్ సంఘ అధ్యక్షులు సుధాకర్. విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు రజితక్క, సాత్రి నర్సింహ, కేశమల్ల బిక్షపతి, జక్కగోపాల్, కొట్టె గారి శేఖర్, గార్లపాటి శీను, న్యాయవాది శేఖర్, ఎగిరిశెట్టి సత్యం, కే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



**విశ్వంభర, హనుమకొండ :** సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన ఎర్ర ప్రియాంక - పులి అనిల్ లను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు బుక్స్, పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు చైర్మన్ ఎర్ర ప్రియాంక - పులి అనిల్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమావాస్య భక్తులకు అన్నదానం



**విశ్వంభర, నార్కట్పల్లి :** కోరిన వారికి కొంగు బంగారమై కోరికలు తీర్చే చెరువు గట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దర్శనార్థమై అమావాస్యనాడు విచ్చేసిన, శివయ్య భక్తులకు బుధవారం నాడు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. బ్రహ్మశ్రీ పోతులపాటి రామలింగేశ్వర శర్మ నిర్వహిస్తున్న శ్రీ సోమేశ్వర పీఠం నందు.జయారపు రామకృష్ణ ఆధ్వర్యంలో సుమారుగా రెండు వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసినారు కార్యక్రమంలో జయారపు రామకృష్ణ,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధను అందిపుచ్చుకోవాల్సిందే

**డాక్టర్ ప్రీతి రఘునాథ్**



**విశ్వంభర, సంగారెడ్డి:** అధునాతన పరిజ్ఞానాలైన కృత్రిమమేధ (ఏఐ), ఆర్టిఫీషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ)లను భారతీయులు కూడా అందిపుచ్చుకోవాలని, అత్యంత ఖర్చు, వ్యయప్రయాసలతో కూడినదైనా దానిని వదులుకోకూడదని బ్రిటన్, ఫెఫీల్డ్ విశ్వవిద్యాలయంలోని డిజిటల్ మీడియా అధ్యాపకురాలు డాక్టర్ ప్రీతి రఘునాథ్ అభిప్రాయపడ్డారు. 'తెలంగాణలో కృత్రిమ మేథ విధానాలు, మౌలిక సదుపాయాలు, అభ్యాసాలు: ప్రారంభ ముద్రలు' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లో బుధవారం ఆమె పలు అంతర్దృష్టులను పంచుకున్నారు. రాజకీయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘునాథ్ తన పైలట్ పరిశోధన అధ్యయనం ప్రారంభ ఫలితాలను సదస్యులకు వివరించారు. ముఖ్యంగా, నిజామాబాద్, హైదరాబాద్ నుంచి రెండు కీలక కేస్ స్టడీలను ఆమె ప్రముఖంగా ప్రస్తావిస్తూ, తెలంగాణలో కృత్రిమ మేథ యొక్క సంక్లిష్ట దృశ్యాన్ని ఆవిష్కరించారు. ఈ స్థానిక ఉదాహరణలను జాతీయ, అంతర్జాతీయ ఏఐ అభివృద్ధి యొక్క విస్తృత చట్రాలలో పరిశీలించారు. తొలుత, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ అతిథిని ఆహ్వానించి, విద్యార్థులకు పరిచయం చేశారు. కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ జి.అశోక్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

## డాక్టర్లు లేక ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రభుత్వం, దాతలు అందించిన నూతన అంబులెన్స్ ను నిరుపయోగంగా, తుప్పు పట్టే స్థితిలో డాక్టర్స్ క్వార్టర్స్ దగ్గరలో దర్శనమిచ్చింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రజలకు ఉపయోగపడాల్సిన అంబులెన్స్ సేవలు రోగులకు అందకుండా, రోగులు ప్రైవేట్ వాహనాలను సంప్రదించేలా చేస్తున్నారు. అంతేకాక నెలకు ఒకసారి జిల్లా డిసిహెచ్ఎస్ తనిఖీలు చేయడంలో భాగంగా వచ్చినా, ఇది గమనించకుండా వెళ్తున్న వైనం కళ్ళకు కనపడుతుంది. సమయపాలన లేక, డాక్టర్లు రాక ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న వివిధ ఓపి విభాగాల సేవలు, జనరల్ ఓపి విభాగం సేవలు, చిన్నపిల్లల పీడియాట్రిక్ విభాగం ఓపి సేవల్లో చూడాల్సిన డాక్టర్ వారంలో మూడు రోజులు కూడా అందుబాటులో ఉండరు, హోమియోపతి, ఆయుర్వేద విభాగం ఓపి సేవల సంగతి సరే సరి. పారిశుద్ధ్య ఉద్యోగులను ఇతర విభాగాలకు వాడుతున్న వైనం, మరికొందరు కాంట్రాక్ట్ ఉద్యోగులు రామన్నపేట స్థానిక వాసులంటూ, సంవత్సరాలుగా స్థిరంగా ఒకే చోట ఉద్యోగం చేస్తూ, మరికొందరు ఉద్యోగానికి గైర్హాజరు అవుతున్నారు. రెండు సార్లు జిల్లా కలెక్టర్ వచ్చి ఉద్యోగులను మందలించి, సమయపాలన కచ్చితంగా పాటించాలని హెచ్చరించినప్పటికీ, ఇప్పటివరకు ఏ మార్పులేని వైనం. ఇట్టి వైద్యాధికారులపై తక్షణమే జిల్లా కలెక్టర్ విచారణ జరిపి, క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని రామన్నపేట మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## గీత కార్మికులకు కాటమయ్య కిట్ల శిక్షణ



**విశ్వంభర, ఆమనగల్:** ప్రోహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్,అమంగల్ పరిధిలోని కడ్తల్ మండలంలో ముద్విన్ విలేజ్, మాడుగుల మండలం లో మాడుగుల ,ఇర్విన్ విలేజ్లలో శిక్షణ పూర్తి చేసుకోవడం జరిగింది.తాటి చెట్లు ఎక్కే గీత కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కాటమయ్య రక్ష కవచం సేఫ్టీ కిట్ ను బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ , ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కలిసి గతా 3 రోజుల నుండి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అమనగల్ పరిధిలోని నాలుగు మండలాల్లో రెండో విడత విడతగా 280 కాటమయ్య రక్షణ కిట్ల ను అమంగల్ ఎక్సైజ్ స్టేషన్ కి మంజూరు చేయడం జరిగింది.అందులో భాగంగా మూడో రోజు న కలుపు కొని ఇప్పటికి 200 మందికి శిక్షణ ఇవ్వటం జరిగింది.గీత కార్మికులకు చెట్లు ఎక్కేటప్పుడు కాటమయ్య రక్షణ సేఫ్ట్ కిట్స్ ఎలా ఉపయోగపడుతుందో ఎలా దాన్ని వాడుకోవాలో గీత కార్మికులందరికీ ట్రైనింగ్ ఇవ్వటం జరిగింది. ఎవరికైతే టి ఎఫ్ టి లైసెన్స్ టిసిఎస్ సొసైటీలో మెంబర్షిప్ ఉంటుందో వాళ్లకు మాత్రమే కాటమయ్య రక్షణ కిట్లను శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. నాలుగవ శిక్షణ ఈనెల 30న మాడుగుల మండలం నాగిళ్ళలో శిక్షణ ఇవ్వటం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ బధ్యనాథ్ చౌహన్, ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు.

## 'బాల వికాస' సేవలు అభినందనీయం

**ఎంపీ డా.కడియం కావ్య**




**విశ్వంభర, వరంగల్ :** బాలవికాస రాష్ట్ర స్థాయి మహిళా సభకు ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించిన పలువురు మహిళలకు మెమెంటోలు అందజేసిన ఎంపి డా.కడియం కావ్య మహిళలను చైతన్యమంతులను చేయడంలో బాల వికాస కేంద్రం ముందుంటుందని, మహిళల ఆర్థికాభివృద్ధికి సంస్థ నిర్వాహకులు కృషిచేయడం అభినందనీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఫాతిమా నగర్, బాలవికాస కేంద్రంలో నిర్వహించిన బాలవికాస రాష్ట్ర స్థాయి మహిళా సభకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ .బాలవికాస కేంద్రం మహిళల అభివృద్ధి కొరకు పాటుపడుతుందని అన్నారు. ఎక్కడైతే మహిళలు చైతన్యవంతులుగా ఉంటారో అక్కడే అభివృద్ధి ఉంటుందని తెలిపారు. మహిళా సాధికారత అనేది విద్య, ఆర్థిక స్థితిగతి పైన ఆధారపడి ఉంటుందని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో జనవికాస అధ్యక్షులు లూర్థుమర్రి రెడ్డి, జనవికాస మెంబర్ హరీశ్, బాల వికాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, డైరెక్టర్ రాహుల్, డైరెక్టర్ సునీత, రిసోర్స్ పర్సన్ సుధీర్ మహిళ లీడర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భళా.. ఇన్నోవేటర్ ఆన్‌లైన్ పోటీ ప్రదర్శన!

**లిఖితకు వరించిన 'విలేజ్ ఇన్నోవేషన్' అవార్డు**



**విశ్వంభర, నెల్లికుదురు:** గ్రామాల్లో ఆవిష్కరణలపై అవగాహన కోసం ప్రభుత్వం నిర్వహించిన ఇంటింటా ఇన్నోవేటర్ ఆన్ లైన్ పోటీ ప్రదర్శనలో మహబూబాబాద్ జిల్లా నుంచి నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లికి చెందిన రుద్రారపు లిఖిత ఎంపికై విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు గెలుచుకుంది. బీటెక్ 3వ సంవత్సరం చదువుతున్న లిఖిత అధునాతన గుప్తీకరణ ప్రమాణం ప్రాజెక్టును విజయవంతంగా ప్రదర్శించింది. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి శరత్ గ్రామస్తుల మధ్య లిఖిత పేరెంట్స్ కు అవార్డు అందజేశారు. దీంతో గ్రామస్తులు లిఖితను అభినందించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ జెల్ల సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, పెరుమాండ్ల మల్లేశం, శ్రీనివాస్, వీరెంకులు, రవి, యాకయ్య పాల్గొన్నారు.

# ఎర్ర బంగారం విలవిల

- ధర లేక రైతన్న అవస్థలు
- గిట్టుబాటు ధర కోసం ఎదురుచూపులు



**విశ్వంభర, జూలూరుపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో మిర్చి రైతులఅవస్థలు దయనీయమైనది. విత్తనాలు వేసిన కానుండి పంట చేతికి వచ్చేసరికి. ఎండైన వాననక కష్టపడి లక్షలలో ఖర్చు పెట్టి చేతికొచ్చిన పంట గిట్టుబాటు ధర లేక నాన్న అవస్థలు పడుతున్నారు. గత సంవత్సరం కాలంలో మిర్చి పంటకు తెగులు వచ్చిన. క్వింటాకు15 వేల నుండి 25 వేల వరకు ధర పలికింది. చేసిన అప్పు తీర్చలేక రైతులు అప్పులు ఉబ్బిలోకి మునిగిపోయాడు. వచ్చే సంవత్సరం అయిన పంట దిగుబడి బాగా వస్తదేమోఆశ తో ఈ సంవత్సరం మిర్చిపంట వేశారు. ఈ సంవత్సరం వాతావరణం అనుకూలించటంతో మిర్చి తోట బాగుందని రైతులు ఆనంద వ్యక్తం చేశారు. కానీ మిర్చి పంట చేతికి వచ్చేసరికి క్వింటా 10 వేల నుండి 15 వేల వరకు మార్కెట్లో ధర పలుకుతుంది. మిర్చిపంటకు లక్షలలో ఖర్చులు పెట్టామని. లబోదిబోమంటున్నారు. ఇప్పుడు మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేక. చేసిన అప్పులు ఎలా తీరుతాయని రైతులు కన్నీటి పర్వతం అవుతున్నారు. ప్రభుత్వాలు రైతుల బాధలు గుర్తించి. మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు వేడుకుంటున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసమే 'కాంగ్రెస్' అబద్ధాలు

**- బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్**



**విశ్వంభర, మహాదేవపూర్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ చెప్పి అమలు చేయలేదని బీజేపీ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలంలోని ఎలకేశ్వరం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి అక్కడ లిస్ట్‌లో వచ్చిన 116 మందికి గాను సుమారు 10 మందికి ప్రొసిడింగ్ కాపీలు ఇచ్చారన్నారు. చిన్న గ్రామమైన ఎలకేశ్వరంలో 116 మందికి ఇళ్లు ఇస్తే..పెద్ద గ్రామాలైన మహాదేవపూర్, కాళేశ్వరం సూరారం, బేగ్లూర్, అంబటిపెల్లిలలో ఎన్ని ఇళ్లు ఇవ్వాలన్నారు. మొదటి విడతలో మంథని నియోజకవర్గంలోని పది మండలాలకు కలిపి 3,500 ఇళ్లు ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్యే చెప్పారన్నారు. ఈ 3,500 ఇళ్లను 10 మండలాల్లో లిస్టులో వచ్చిన అందరికీ ఏ రకంగా ఇవ్వగలరో ప్రజలకు చెప్పాలని. ప్రజలను ఎందుకు మోసం చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను తప్పుదారి పట్టించి ఓట్లు వేయించుకొని సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పీటీసీగా గెలవాలని కాంగ్రెస్ చూస్తుందన్నారు. ఈ మోసాన్ని త్వరలో బీజేపీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన తిరిగి తిప్పికొడతామని, ప్రజల కోసం ప్రజా ఉద్యమాలను బీజేపీ ఆధ్వర్యంలో మొదలు పెట్టనున్నట్లు తెలియజేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా కేంద్రంలోని బీజేపీ ఇస్తున్నటువంటి ఇళ్లకు ఇందిరమ్మ పేర్లు పెడితే సహించేది లేదన్నారు. కావున ప్రభుత్వం పద్ధతి మార్చుకొని సరైన విధంగా వ్యవహరించాలన్నారు.

## సడక్ సురక్ష అభియాన్ - జాగ్రత్త కార్యక్రమం



**విశ్వంభర, మెట్ పల్లి:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం ఖానాపూర్ రోడ్డులో గల రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో జాతీయ భద్రత మాసోత్సవం - 2025 లో భాగంగా సడక్ సురక్ష అభియాన్ - జాగ్రత్త కార్యక్రమం ద్వారా ఆర్టీవో అధికారులు ప్రమాదాల నివారణకై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి ఎం.శ్రీనివాస్, డిఎస్పి అడ్లూరి రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాలో వాహనాల ప్రమాదాలు ఎక్కువయ్యాయని వాటిని నివారించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నామై రోడ్డున పడుతున్నాయని అన్నారు. ఈ ప్రమాదాలు నివారించాలంటే సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడప రాదని, నిద్రలేమి వల్ల వాహనాలు నడప రాదని డ్రైవర్లకు సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, మైనర్లకు వాహనాలు నడపమని ఇవ్వరాదని అన్నారు. ప్రమాదాల నివారణకు తప్పనిసరిగా నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని వాహనదారులకు, డ్రైవర్లకు,ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కిరణ్ కుమార్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రామారావు, అభిలాష్, షేక్ రియాజ్, కానిస్టేబుళ్లు రవి, గిరీష్ కుమార్, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, డ్రైవర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి



**విశ్వంభర, హైదరాబాద్:** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని మనదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు పీవీ కృష్ణయ్య అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై మనదేశం పార్టీ స్థాపించినట్లు త్వరలోనే రెండు తెలుగు రాష్ట్రాలలో పార్టీ కార్యాలయాన్ని స్థాపించి కార్యాచరణను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రెండు రాష్ట్రాల్లో కమిటి వేసి యువత, మహిళలకు ప్రధాన్యత ఇచ్చి రానున్న ఎన్నికలో పార్టీ అభ్యర్థులను నిలబెడుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కలిసివచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయనున్నట్లు తెలిపారు.

## వర్గీకరణ కోసం ఊరూరా కదలిరండి

**బెల్లంపల్లి సురేష్ మాదిగ**



**విశ్వంభర, మహాదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు లక్ష డప్పులు వేల గొంతుకలు ఫిబ్రవరి 7 న తరలి రావాలని పిలుపునిచ్చారు. కాళేశ్వరంలోని ప్రధాన కూడలిలో డప్పు మోగిస్తూ సభను విజయవంతం చేయడానికి కాళేశ్వరం లోని గ్రామ మాదిగలు మాది ఉప కులాలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వర్గీకరణలు సాధించుకునే వరకు మన పోరాటం నిరంతరం కొనసాగుతుందని వర్గీకరణ ధ్యేయంగా గౌర మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు డప్పు పట్టుకొని హైదరాబాద్ చేరుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎం ఎస్ పి అధ్యక్షులు జిల్లేల నాగరాజు సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య వేమునూరు జక్కయ్య మోతే సమ్మయ్య మండల ఉపాధ్యక్షులు కొయ్యల భాస్కర్ మండల యువసేన అధ్యక్షులు మంతెన రవితేజ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చకినారపు గణపతి పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడును కలిసిన మేకపోతుల



**విశ్వంభర, హిమాయత్ నగర్ :** టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను హైదర్ గూడ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ కలిసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిపేస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ జాతీయ నాయకులు పార్లమెంట్ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయ సాధన ఆలోచన మేరకు స్థానిక సంస్థల్లో, గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మునిసిపాలిటీలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలి. కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలి.ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ టీచర్ల ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు టికెట్స్ కేటాయించాలి. మహాత్మా జ్యోతిరావు పూలే ఓవర్సిస్(బీసీ విదేశీ విద్యానిది స్కిం) గత ప్రభుత్వం నుంచి పెండింగ్ లో ఉన్న నిధులు వెంటనే విడుదల చెయ్యాలి. బీసీ విద్యార్థుల ఫీజు రిఅంబేర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్ బకాయిలు వెంటనే రేలీజ్ చెయ్యాలి, రాష్ట్రంలోనీ కాంట్రాక్టుల్లో 42% బీసీ లాకు కేటాంచాలని అనేక సమస్యలు పై పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరగాని భిక్షపతి గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తౌటం సత్యం నేత, మహేష్ ముదిరాజ్ ,రాకేష్ యాదవ్ , అభిషేక్ పటేల్, సలీమ్ పైల్మాన్, లక్ష్మి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## 34 అడుగుల బిజెపి జెండా ఆవిష్కరణ



**విశ్వంభర, చేవెళ్ల :** మండల కేంద్రంలో రాజ్యసభ సభ్యుడు ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి షాబాద్ చౌరస్తాలో 34 అడుగుల బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జెండాలు రంగారెడ్డి జిల్లాలోని అన్ని గ్రామాలలో ఎగురవేస్తామని అన్నారు. ఈ జెండా పండుగ రైతులకు బాసటగా నిలబడతామని చేవెళ్ల ప్రాంత ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఏ కష్టం వచ్చినా అర్ధరాత్రి అనకుండా మా కార్యకర్తలకు అందుబాటులో ఉంటామని లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, రంగారెడ్డి జిల్లా యూత్ ఐకాన్ డాక్టర్ వైభవ్ రెడ్డి ,బిజెపి రాష్ట్ర నాయకుడు ప్రభాకర్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకుడు వెంకట్ రెడ్డి, చేవెళ్ల మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, రంగారెడ్డి జిల్లా యువ నాయకుడు పీసరి సతీష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడు మానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంలో పార్వతి పరమేశ్వర దేవస్థానం నూతన కమిటీ



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, సిరిపురం గ్రామంలోని శ్రీ పార్వతీ పరమేశ్వర దేవస్థానం నూతన కమిటీని రాపోలు రమేష్ అధ్యక్షుడుగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలపడానికి రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సిరిపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి ల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన దేవస్థానం కమిటీ అధ్యక్షులు రాపోలు రమేష్, పాలకవర్గ సభ్యులు సూదిని చంద్రారెడ్డి, బలుగూరి లింగస్వామి, పబ్బు వెంకటేశం, మామిడి చందన లు హైదరాబాదులో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను కలిసి తమను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సుక్క శ్రవణ్ కుమార్, ప్రముఖ న్యాయవాది గంజి రమేష్, నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షులు పున్న అమరేందర్, రైతు సంఘం నాయకులు కూనూరు రమేష్, శివాలయం మాజీ చైర్మన్ పున్న శేషాద్రి, సీతారామచంద్రస్వామి దేవాలయ మాజీ డైరెక్టర్ పున్న వెంకటేశం, కూనూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజన ద్వారా చేతివృత్తులకు చేయూత



**విశ్వంభర, మిర్యాలగూడ:** నరేంద్ర మోదీ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా చేతి వృత్తుల వారికి చేయూత ఇవ్వడం కోసం పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని విశ్వకర్మ పథకం ద్వారా సంబంధిత వృత్తుల వారికి ఉచిత శిక్షణ ఇవ్వడమే కాక ఆయా వృత్తుల సంబంధించిన పనిముట్లను బుధవారం రోజున బీజేపీ మాజీ మండల అధ్యక్షులు అంబటి కరుణాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దాసరాజు నరేష్, విశ్వకర్మ పథకం అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి శ్యామ్ ల చేతుల మీదుగా వెంకటాద్రిపాలెం, తుంగపాడు గ్రామాల లబ్ధిదారులు నాగాచారి, ఉపేందర్, సురేందర్, యాదగిరి,వినయ్ లకు కిట్లను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో చెన్ను నర్సిరెడ్డి, ఫణిందర్ రెడ్డి, శ్రీనివాస్, కిషోర్ లు పాల్గొన్నారు.

## ఎల్ఓసీ పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**విశ్వంభర, భూత్పూర్ :** మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలంలో కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మదిగట్ల వెల్కిచర్ల గ్రామస్తులు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి స్వాగతం పలికి సన్మానించారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో మండల అధ్యక్షుడు కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎల్ ఓసి పంపిణీ చేశారు. భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ జరుగుతున్న పనులను పెండింగ్ పనులను చేపట్టబోయే పనుల గురించి అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. భూత్పూర్ మండలంలో అధికారంలోకి వచ్చిన వెంటనే తై బజార్ రద్దు చేశారు. భూత్పూర్ మండలానికి 76 లక్షలు బీటీ రోడ్లకు సాంక్షన్ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ లిక్కి నవీన్ గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూపతి రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపికలో పారదర్శక పాటించాలి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**విశ్వంభర, మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్,ఉపాధి హామీ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశంనిర్వహించగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పలు పథకాల అమలులో,లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని తెలిపారు. అలాగే ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారులఎంపిక ఏప్రాతిపదికన నిర్వహించారంటూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఉపాధి హామీ సిబ్బందితమ విధులు సక్రమంగా నిర్వహించకపోవడం వలన 20రోజుల పనిదినాలు లేక ఆత్మీయ భరోసాకు కూలీలు దూరమయ్యారన్నారు. పథకాల అమలులో ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా అధికారులు ఎలాంటి తప్పిదాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. నిజమైన అర్హులకు పథకాలు లబ్ధి చేకూరేలా అధికారులు పారదర్శకత పాటించాలని కోరారు.

# కాంగ్రెస్ వంచనను ప్రజలు క్షమించరు

**– కరండ్ల మధుకర్**




**విశ్వంభర, మేడిపల్లి :** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు ముంజ శ్రీనివాస్ ఇతర నాయకులతో భేటీ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగు హామీలను అమలు చేస్తా అని చెప్పి గ్రామాల్లో గ్రామసభల పేరు మీద జాబితాలను సిద్ధం చేస్తున్నట్టు ప్రజల్ని మోసం చేసి చివరికి మండలానికి ఒకటే గ్రామంలో ఈ పథకాల అమలు చేస్తున్నట్టు దశలవారీగా మిగతా గ్రామాల్లో చేస్తామని చెప్పడం సిగ్గుచేటు అని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఎప్పటికప్పుడు ప్రజల యొక్క దృష్టిని మరల్చేటువంటి ప్రయత్నం చేస్తూనే ఉంది. దాంట్లో భాగంగానే గద్దర్ కి పద్మశ్రీ అవార్డు కేంద్రం ఇయ్యకుండా మోసం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవాక్కులు, చివాక్కులు పేల్చడం కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడం అనేది జరిగింది. దానిపై స్పందించిన కేంద్రమంత్రి బండి సంజయ్ గద్దర్ పద్మశ్రీ అవార్డు వచ్చే అర్హత ప్రమాణాలు ఉన్నాయా లేవా ఆలోచించి ప్రతిపాదనలు పంపాలి తప్ప ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయొద్దు అనే విషయాన్ని తెలియపరచడం జరిగింది. వారిపై దేశద్రోహం కేసులు నమోదయి ఉన్నాయని అది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నమోదై అనే విషయాన్ని మర్చిపోయి. కేవలం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల నుంచి వచ్చే వ్యతిరేకతను తట్టుకోలేక ప్రజలను డైవర్ట్ చేయడం కోసమే ఈ దిగజారుడు రాజకీయాలు బండి సంజయ్ మీద చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా మేము కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్, కిషన్ ముర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాడు జలపతి రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి, కొప్పెర జలంధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మండల యువ మోర్చా అధ్యక్షుడు గోసికి మధుసూదన్, దాసరి రఘు, చందా రమేష్, శివ పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాలపై శిక్షణ




**విశ్వంభర, మహబూబాబాద్ :** కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాల ద్వారా ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో సమీకృత అధిక ప్రమాద గర్భధారణ నిర్వహణ నియమాల పైన బుధవారం జిల్లాలోని 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిదిలోని ఎ.న్.ఎం లకు పట్టణంలోని పత్తిపాక రోడ్డు లో గల స్థానిక ఐ ఎం ఏ హాల్ లో (ఇంటిగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ) శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాతా శిశు మరణాల రేటు తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం వివిధ పథకాలు మరియు కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందని, ఎంసిఎచ్ పోర్టల్ వంటివి సంస్థాగత ప్రసవాలను పెంచడానికి దోహదం చేసిందని మాతృ మరణాలను తగ్గించగలిగామని పేర్కొంటూ దాదాపుగా 20 నుంచి 30% గర్భాలు అధిక ప్రమాద వర్గానికి చెందినవని ఈ శిక్షణ ద్వారా క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలు తమ విధినిర్వహణలో నైపుణ్యాలను పెంపొందించుకొని హై రిస్క్ గా ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి సూచనలు సలహాలు అందించుటకు దోదం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆర్మాన్ సంస్థ శిక్షకురాలు డాక్టర్ సౌజన్య, టెక్నీషియన్ ప్రసాద్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, పురుషోత్తం, అరుణ్ కుమార్ సౌమిత్, శ్రీనివాస్, రాజ్ కుమార్, ఉమాకర్, అరుణ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## వంద విజయాల ఇస్రో

**శంతన్ రామరాజు**




**విశ్వంభర, మహబూబాబాద్ :** వంద విజయాల ఇస్రోకు వందనం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నారు. ఈరోజు ఇస్రో ప్రయోగించిన రాకెట్ విజయవంతం అయిన దరిమిలా స్థానిక మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గాదెరుఖ్మారెడ్డి మెమోరియల్ పాఠశాలలలో సంబురాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కమ్మగాని కృష్ణమూర్తి నిర్వహించిన ఈవేడుకల్లో శంతన్ రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈఆసందర్భంగా విద్యార్థులనుద్దేశించి శంతన్ రామరాజు మాట్లాడుతూ ఈనాటి ఇస్రో విజయం దేశానికి గర్వకారణమన్నారు. నలభై కిలోల బరువుగల ఉపగ్రహంతో మొదలై ఈరోజు నాలుగువేల టన్నుల బరువున్న ఉపగ్రహాలను నింగిలోకి పంపే స్థాయికి చేరుకున్న ఘనత మన ఇస్రోదన్నారు. 1975లో ఆర్యభట్ట నుండి ఈరోజు ప్రయోగించిన జిఎసెల్వి ఎఫ్ 15 రాకెట్ ప్రయోగంతో కొత్త చరిత్ర మొదలైందన్నారు. క్రయోజనిక్ ఇంజన్ల పరిజ్ఞానాన్ని ఇవ్వ నిరాకరించిన అమెరికాకు దీటుగా ఇస్రో కొత్త ఆవిష్కరణలకు తెరతీసిందన్నారు. ఇయ్యాల శాస్త్రసాంకేతికంగా దేశం ముందుంది అంటే అదంతా ఇస్రో మేధస్సనే విషయం మరువరాదన్నారు. ఇస్రో విజయాల స్ఫూర్తితో విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. గాదెరుఖ్మారెడ్డి పాఠశాల అంటేనే సక్సెస్ కు మారుపేరన్నారు. తక్కువ ఖర్చుతో బ్యాటరీ సైకిళ్ళు, ఇతర వస్తువులు తయారుచేసి మానుకోటకు గర్వకారణంగా నిలిచిన విద్యార్థులను, ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రీనాగోపికృష్ణ, రజితామాధవ్, గంగాధరి బాలరాజు, రఘు, హరిప్రసాద్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గద్దర్‌ని విమర్శిస్తే తెలంగాణ ఉద్యమాన్ని విమర్శించినట్టే

**డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ**



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** గద్దర్ ని విమర్శిస్తే తెలంగాణ ఉద్యమాన్ని విమర్శించినట్లేనని డీసిసి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గద్దర్ ని అవమానపరిచేలా మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోని క్షమాపణ చెప్పాలని అన్నారు. సాహిత్య కళ రూపం ద్యార తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక ముగా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడిన ప్రజా గాయకుడు గద్దర్ అలాంటి వ్యక్తిపై అర్ధరహితంగా బండి సంజయ్ మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలోడీసీసీ ప్రధాన కార్యదర్శి కరంటోత్ భిక్షపతి నాయక్, ఏపూరి సతీష్, కత్తుల లక్ష్మయ్య, కరంటోత్ శ్రీరామ్ నాయక్, బన్సీ నాయక్, గోపీ, కురిమిద్దె యాదయ్య, మంచాల ఇమాలి, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఉప కులాలకు అండగా ఉంటా

**మందకృష్ణ మాదిగ**



**విశ్వంభర, ఎల్బీనగర్ :** దళిత ఉప కులాలకు అండగా ఉంటా అని ,అందరి వాటానీ దోచుకున్న మాలల రిజర్వేషన్ నష్ట పోయిన ఉప కులాలకు అందించాలి అని మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ మాదిగ, మాదిగల ఉపకులాల ఎల్బీనగర్ లో ఓ ఫంక్షన్ హెల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరు అయ్యారు. ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ సాధించిన పెట్టిన రిజర్వేషన్ ఫలాలను రాజ్యాంగం అమల్లోకి వచ్చిన , రిజర్వేషన్లు అమల్లోకి వచ్చిన కానుండి రిజర్వేషన్ల కంటే మించి రిజర్వేషన్లు పొందింది మాలలు మాత్రమేనని అన్నారు. తన జనాభా కంటే ఎక్కువ రిజర్వేషన్లు పొందింది మాలలు మాత్రమేనని స్పష్టంగా నివేదికలన్నీ స్పష్టం చేస్తున్నాయి. లోకూర్ కమిటీ నివేదికైనా, జస్టిస్ రామచంద్ర కమిటీ నివేదికైనా, జస్టిస్ ఉషా కమిటీ నివేదికైనా, 59 మంది ఉండే ఉపకులాలతో ఉండే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మాల వర్గమే తమ ఉన్న జనాభా కంటే మించి పొందిందని, అందువల్లనే ఎస్సీ వర్గీకరణ జరగాలని తమ నివేదికలు పొందుపరిచాయి. నష్టపోయిన వర్గంలో మాదిగలతో పాటు 57 కులాలు ఉన్నాయని తానా జనాభా కంటే మించి లబ్ధి పొందిన కులాలలో ఒక మాలలే ఉన్నారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొదలుకొని దేశంలో ఎప్పుడు ఏ కమిషన్ వేసిన అదే రుజువు చేస్తుందని అన్నారు.తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఉపకులాల రాష్ట్ర సంఘాల అధ్యక్షులు తూర్పాటి హనుమంతు, చింతల రాజలింగం, డాక్టర్ రాజమౌళి, కొడగంటి నరసింహ, బాణాల మంగిష్, తూర్పాటి కృష్ణ, సిరి మన్యం ,సభ అధ్యక్షులు ఇప్ప జనార్ధన్, ప్రొఫెసర్ ఈశ్వర్ గజవెల్లి, తూర్పాటి యాదయ్య,, బత్తిన సుధాకర్, జోగు రాములు, రమేష్ పాల్గొన్నారు.

## అల్పాహారానికి ఆర్థిక సహాయం



**విశ్వంభర, ఇనుగుర్తి:** మండలంలోని కోమటిపల్లి హై స్కూల్ టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పురస్కరించుకొని అల్పాహారం కోసం అదే పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు రంగయ్య సార్ కూతురు డా.సౌమ్య రూ.2000లు ఆర్థిక సహాయమందించారు. దీంతో ఆ పాఠశాల ఏఏపిసి చైర్మన్ కొట్టం చామంతి ఉపాధ్యాయులు ఇల్లెందుల నరేందర్, మాధవ్, రాజయ్య, బలరాం, శ్రీనివాసరెడ్డి, మధు, దయాకర్ లు డా.సౌమ్య, రంగయ్యలను అభినందించారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**విశ్వంభర, కడ్తాల్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆరు గారెంటీలుపథకాలతో భాగంగా రైతుల సంక్షేమమే ధ్యేయంగా...రైతులకు ఎకరాకు 6000/- రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ గూడూరు శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర సేవాలాల్ సేన కార్యదర్శి లక్పతి నాయక్, మండల అధ్యక్షుడు బిచ్చ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలకు రూ.10వేలు అందజేసిన పూర్వ విద్యార్థులు



**విశ్వంభర, మహబూబ్నగర్:** మూసాపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2004 - 2005 పదవ తరగతి పూర్వ విద్యార్థుల పదివేల రూపాయలను వితరణ. తమ చదువుకున్న పాఠశాలకు ఏదో చిన్న సహాయం చేయాలని సంకల్పంతో 2004/2005 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాల నేమ్ బోర్డ్ కి బుధవారం పదివేల రూపాయలు ఉపాధ్యాయులకు అందజేశారు. ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నర్సప్ప, భాస్కర్, శరణప్ప, పరమేశ్వర్, కాజన్న ,సీజీ మధుసాగర్, మరియు 2004/2005 పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానం




**విశ్వంభర, త్రిపురారం :** తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆహ్వానం మేరకు నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అనుముల మండలం, శ్రీనాథపురం గ్రామం,వేదాంత ఇంటర్నేషనల్ స్కూల్ నందు క్రికెట్ టోర్నమెంట్ ఎన్ పి ఎల్ - 4 నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గ స్థాయి పంచాయతీ కార్యదర్శులు బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారిని ముఖ్య అతిథిగా రావాలని పంచాయతీ కార్యదర్శులు కోరడంతో ఫిబ్రవరి 2వ తారీఖున బహుమతుల ప్రదానోత్సవానికి తప్పకుండా హాజరై అందజేస్తానని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో క్రీడాకారులకు సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘనపురం నిరంజన్ -రాష్ట్ర కోశాధికారి ,యస్.కె ఖాసీం-జిల్లా అధ్యక్షులు, నల్గొండ,జి.సతీష్ జిల్లా కార్యదర్శి, నల్గొండ, వర్త్య రమేష్, అనుముల కోటేష్ , పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ఎంఎల్ కరపత్రాల ఆవిష్కరణ



**విశ్వంభర, నెల్లికుదురు:** సీపీఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) ఆధ్వర్యంలో మండలంలోని శనగకుంట తండాలో ఆ పార్టీ నాయకులు గిరిజనులతో కలిసి ఫిబ్రవరి 20న,చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఆ పార్టీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి, మూడుగుల్ల లింగన్న మాట్లాడుతూ ప్రభుత్వం 420 హామీలిచ్చి ఒక్కటి పరిష్కరించలేదని విమర్శించారు. కార్యక్రమంలో తొట్టి హరీష్,చిర్ర యాకన్న,నక్క యాకన్న,యుగంధర్ మైబు సోమల శ్రీను లక్ష్మణ్ రాములు బాలాజీ అమ్మి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**విశ్వంభర, హన్మకొండ :** క్యాంప్ ఆఫీస్ లో గ్రేటర్ వరంగల్ హన్మకొండ 59 వ డివిజన్ కు చెందినా బిఆర్ఎస్ పార్టీ కి చెందిన యూత్ నాయకులు జిల్లా మీడియా ఐటీ సెల్ చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ వారికి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చేరుతున్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తోందని , ఇది చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేని పోనీ కుంటి సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమలో మహమ్మద్ అంకుష్ కౌటిల్ రెడ్డి, రాప్రసేడ్, నల్ల సత్యనారాయణ, పల్లకొండ సతీష్, కోన శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక



**విశ్వంభర, నెల్లికుదురు:** ఎమ్మార్పీఎస్ నెల్లికుదురు మండల కమిటీ ని మండల ఇన్చార్జి పులి సోమయ్య అధ్యక్షతన,ఎంఎస్పి గుగ్గిళ్ళ పీరయ్య సమక్షంలో స్థానిక గెస్ట్ హౌస్ లో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాజుల కొత్తపల్లికి చెందిన తూల్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి వంగాల ఈశ్వర్,వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్ల చిన్న వెంకన్న,అధికార ప్రతినిధి ముసిపట్ల చంటి, ఉపాధ్యక్షులు హెచ్ అశోక్,జెల్ల మురళి, ఏర్పుల కిరణ్,మాతంగి హరీష్,కార్యదర్శులు దండెంపెల్లి వెంకట సాయిలు,గుండెపాక సోమర్సయ్య,కడారి ఉప్పలయ్య,సహాయ కార్యదర్శి హెచ్ మల్లేష్, కోశాధికారి హెచ్ చిరంజీవి,స.కోశాధికారులు గాదె మదార్,గుండెపాక వెంకన్న,గాదెకృష్ణ, ముఖ్య సలహాదారు కడారి ఐలయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పీరయ్య మాట్లాడుతూ..ఫిబ్రవరి 7న,హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కళా ప్రదర్శన,సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిర్రు యాకయ్య జంపయ్య అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆశీర్వాదం పొందిన సాయికుమార్



**విశ్వంభర, నాగారం :** మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్ తన పుట్టినరోజు ను పురస్కరించుకొని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో సోషల్ మీడియా కీలకపాత్ర అని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరయాలన్నారు. ఈ కార్యక్రమంలో తోడుసు లింగయ్య కన్నెబోయిన వెంకట బిక్షం యలమకంటి సోమయ్య మంగదుడ్ల దశరథ కన్నెబోయిన అంజయ్య గద్దల సైదులు దున్నపోతుల చంద్రశేఖర్ యాకస్వామి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు

**విశ్వంభర, మహబూబాబాద్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ కుష్ఠు వ్యాధిగ్రస్తులకు అందించిన విశిష్ట సేవలకు ప్రతీ సంవత్సరం జనవరి 30 గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని తలపెడుతున్న కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13 వ తేదీ వరకు స్పర్ష్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాలు , జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవాలను నిర్వహిస్తున్నామని లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ నేడు ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో భాగంగా సమాజంలోని లెప్రసీ రోగులను ప్రేమతో ఆదరించాలని , భారతదేశం నుండి ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని తద్వారా మన ఆశయం "బీట్ లెప్రసీ" నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు. అందరికీ అవగాహన కల్పిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించాలన్నారు. జిల్లాలో లెప్రసీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గురించి తెలియచేస్తూ, లెప్రసీ వ్యాధిగ్రస్తులు చికిత్స తీసుకోకపోతే అంగవైకల్యాలు సంభవిస్తాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## అత్యాధునిక సౌకర్యాలతో కోహెడ మార్కెట్‌ను నిర్మిస్తాం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**విశ్వంభర, ఎల్బీనగర్ :** తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దోపిడీ చేసి ఆర్థిక విధ్వంసం సృష్టించిన గత ప్రభుత్వ నాయకులు దొంగే దొంగ అంటూ మరోసారి విధ్వంసానికి దిగుతున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ ఉద్యోగుల సంఘం సెంట్రల్ ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీ ని బుధవారం మహేశ్వరం నియోజకవర్గ ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్లోని వ్యవసాయ మార్కెట్లో వ్యవసాయ ఉద్యోగుల సంఘం సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు చిలుక నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యాధునిక సౌకర్యాలతో దాదాపు రెండువేల కోట్ల నుండి 3000 కోట్ల వరకు కోహెడ మార్కెట్ ను నిర్మించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, టీఎన్జీవో అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి హుస్సేని ముజీబ్, వ్యవసాయ మార్కెట్ శాఖ సంచాలకులు ఉదయ్ కుమార్, లక్ష్మీబాయి, లక్ష్మణుడు, రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా అభివృద్ధి చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి, చిలుక ఉపేందర్ రెడ్డి, పున్నా గణేష్ , రాష్ట్రంలోని ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సుదీర్ఘ రాత్రి షిఫ్టులు తగ్గించి ప్రమాదాలను అరికట్టాలి




**విశ్వంభర, హైదరాబాద్:** లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ – సౌత్ సెంట్రల్ రైల్వే యొక్క జోనల్ కాన్ఫరెన్స్ హైదరాబాదు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం సాయంత్రం లోకో రన్నింగ్ స్టాఫ్ మరియు రైల్వే కార్యకలాపాలకు సంబంధించిన కీలక సమస్యలను ప్రస్తావించింది. లోకో పైలట్ల సంక్షేమం, రైల్వే కార్యకలాపాల భద్రతపై తక్షణం చర్చించాల్సిన అవసరం ఉందని అతిథులు అన్నారు. సమావేశంలో జేమ్స్, సెక్రటరీ జనరల్ హనుమయ్య ల్యూట్ మాట్లాడుతు డియర్‌నెస్ అలవెన్స్ (డిఎ) 50% పెరిగిన తర్వాత పెంచబడిన ఇతర అలవెన్సులకు అనుగుణంగా కిలోమీటరేజీ అలవెన్స్ (కెఎంఎ) తప్పనిసరిగా సవరించబడాలని, సమానత్వాన్ని కొనసాగించడానికి మరియు లోకో రన్నింగ్ సిబ్బంది యొక్క కీలక పాత్రను గుర్తించడానికి ఇది చాలా అవసరం అని, సిబ్బంది శ్రేయస్సు మరియు ప్రజల భద్రత రెండింటినీ నిర్ధారించడానికి రాత్రి విధులను పరిమితం చేయాలని సుదీర్ఘ రాత్రి షిఫ్టులు తగ్గించి ప్రమాదాలను అరికట్టాలని అన్నారు. లోకో రన్నింగ్ సిబ్బంది కొరత నేరుగా రైల్వే కార్యకలాపాలు మరియు ప్రయాణీకుల భద్రతపై ప్రభావం చూపుతుంది. అధికారులు ఖాళీలను భర్తీ చేయడానికి రిక్రూట్‌మెంట్‌ను వేగవంతం చేయాలి, రైలు కార్యకలాపాలు సాఫీగా మరియు సురక్షితమైనవిగా ఉండేలా చూసుకోవాలి. లోకో రన్నింగ్ సిబ్బందికి న్యాయమైన పరిహారం మరియు ప్రేరణని నిర్ధారించడానికి 7వ వేతన సంఘం క్రింద వేతన స్థిరీకరణలో అసమానతలను తక్షణమే సరిదిద్దాలని ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని అన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి



**విశ్వంభర, మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో పట్టపద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి డాక్టర్ వి నరేందర్ రెడ్డిని రెండు లక్షల మెజారిటీతో గెలిపించాలని కనకం వంశీ, దళిత సంక్షేమ సంఘం దళిత విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. మెట్ పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కనకం వంశీ మాట్లాడుతూ తెలంగాణలో విద్యా వ్యవస్థనే మెరుగుపరిచి ఆంధ్ర కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా తెలంగాణ విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత నరేందర్ రెడ్డికే స్వంతం అని అన్నారు. భవిష్యత్తులో కూడా నరేందర్ రెడ్డి ప్రభుత్వ విద్యాసంస్థలు, కళాశాలలు, విశ్వవిద్యాలయంలో విద్యావ్యవస్థ మెరుగుపరచడానికి మన ముందుకు ఎమ్మెల్సీగా వస్తున్నాడని తెలిపారు. తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని పేద,మధ్యతరగతి విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజల శ్రేయస్కారానికి విద్యను అందించడమే తన మొదటి ప్రాధాన్యమని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం గుర్తు చేస్తూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో 2 లక్షల మెజార్టీతో గెలిపించాలని కనకం వంశీ కోరారు. ఈ సమావేశంలో డిఎస్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్, సీనియర్ నాయకులు మీసాలు అంజయ్య,విద్యార్థి నాయకులు మగ్గిడి సురేష్,మగ్గిడి శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.


## ఉచిత కంటి వైద్య శిబిరం




**విశ్వంభర, వికారాబాద్ :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో మహావీర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వికారాబాద్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రోడ్డు ప్రమాదాల బారిన పడి సంవత్సరానికి దాదాపు రెండు లక్షల మంది ప్రాణాల్ని కోల్పోతున్నారు. దీని ప్రభావం ఆయా కుటుంబాల పైనే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా ఎంతో ప్రభావం చూపుతుందని,ఈ రోడ్డు ప్రమాదాలని తగ్గించవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రమాదాలు ఈ సందర్భంగా ఆయన ఎప్పుడైనా ఎవరికైనా జరగవచ్చు. నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని సూచించారు. ముఖ్యంగా 2 వీలర్ వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. ఫోర్ వీలర్ వాహనదారులు కచ్చితంగా సీట్ బెల్ట్ ధరించాలి. పాదచారులు రోడ్డు కుడివైపు వెంబడి అజాగ్రత్తగా నడవకుండా ఎల్లప్పుడూ ఎడమవైపు నడవడంతో పాటు వాహనాల రాకపోకడలను గమనిస్తూ జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటాలని జాగ్రత్తలు తెలియజేశారు. వాహనదారులు, డ్రైవర్లు తమ తమ కుటుంబాలని దృష్టిలో ఉంచుకొని రోడ్లపై అప్రమత్తంగా, అతిజాగ్రత్తగా వాహనాలు నడపాలని, రోడ్ల పైన వెళ్లే ఇతరుల భద్రత కూడా మన బాధ్యతగా భావించాలని, క్షణం ఏమరపాటు కూడా ఎంతో నష్టం చేకూర్చే ప్రమాదానికి, ప్రాణనష్మానికి దారితీస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు నెల రోజులపాటు నిర్వహించామని తెలియజేశారు. రానున్న కాలంలో మన వికారాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలని వీలైనంత తగ్గించడమే తమ లక్ష్యమని, సామూహికంగా కృషి చేస్తే దీనిని కచ్చితంగా సాధించగలమని,కావున ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో వెంకటరెడ్డి ,ఆర్టీఏ మెంబర్ జాఫర్, జోసెఫ్ హాల్ట్ ,%ూవీఎ×%లు కిషోర్, శ్రీలక్ష్మి, వరుణ్ కుమార్ , రజని, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ యాదవ్ , కానిస్టేబుల్స్ రాఘవేంద్ర ,ప్రియాంక గౌడ్, రవాణా శాఖ మినిస్ట్రియల్ స్టాఫ్ మరియు సిబ్బంది, మహావీర్ ఇన్స్టిట్యూట్ వైద్య బృందం, డ్రైవర్లు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

### రాచకొండ సిపి సుధీర్ బాబు



**విశ్వంభర, ఘట్కేసర్ :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అంకుశాపూర్ లోని ఏసీఈ ఇంజనీరింగ్ కళాశాలలో రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ అధ్వర్యంలో రోడ్ సేఫ్టీ గురించి అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పాల్గొన్నారు. రాచకొండ సిపి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో చాలామంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారు దానికి కారణం బైక్ మీద డ్రైవింగ్ చేసేటప్పుడు నిదానంగా వెళ్లకపోవడం డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి డ్రైవ్ చేయడం ఫోన్లో మాట్లాడడం, సిగ్నల్ జంప్ చేయడం ఇవన్నీ ప్రమాదాలకి దారితీస్తుందని ప్రతి ఒక్కరు వాహనదారులు క్వాలిటీ హెల్మెంట్ ధరించి బైక్ డ్రైవ్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి చక్రపాణి పోలీసు ఉన్నతాధికారులు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఘట్కేసర్ సీఐ పరుశు రాం, పోచారం సీఐ రాజు, ఏసీఈ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, ఆటో, లారీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేటలోని గిరినగర్ సమీపంలోని ఎస్టీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. దీంతో 5 మంది విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే హాస్టల్ సిబ్బంది విద్యార్థులను ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్టీవో వేణుమాధవ్ వెంటనే ఆస్పత్రికి చేరుకొని విద్యార్థులను పరామర్శించి ఫుడ్ పాయిజన్ గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాల నుండి హాస్టల్‌కి వచ్చే క్రమంలో బయట ఫుడ్ తినడంతో ఈ సంఘటన జరిగిందని చెప్పారు. విద్యార్థులు క్షేమంగా ఉన్నారని,ఎటువంటి ప్రాణాపాయం లేదని తేల్చి చెప్పారు.

## ఫిర్యాదులపై త్వరగా స్పందించాలి



**విశ్వంభర, సూర్యాపేట:** జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కేసులు, ఫిర్యాదులు పెండింగ్ లేకుండా పని చేయాలన్నారు. నాణ్యమైన దర్యాప్తు చేయాలని, ఫిర్యాదులపై త్వరగా స్పందించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. వాహనాల నాణ్యతను పరిశీలించి కండీషన్‌లో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ రవి, కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ హరిబాబు, జిల్లాలో ఉన్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్ఐలు, డీసీఆర్బీ, ఐటీ కోర్ సిబ్బంది ఉన్నారు.

## గద్దర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనెక్కి తీసుకోవాలి




**విశ్వంభర, హైదరాబాదు:** కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సాంస్కృతిక ప్రజా యుద్ధ నౌక గద్దర్ ను అవమానించేలా వివాదాస్పద వ్యాఖ్యలను చేసిన మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని, ఆ వ్యాఖ్యలను బండి సంజయ్ భేషరతుగా వెనక్కి తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ లు డిమాండ్ చేస్తూ హైదరాబాద్ హిమాయత్ నగర్ వై జంక్షన్ లో బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

## ఐనవోలు జాతరలో వాగ్దేవి ఫార్మసీ కళాశాల ఉచిత మెగా వైద్య శిబిరం




**విశ్వంభర, వరంగల్ :** ఐనవోలు మల్లన్న దర్శనార్థం అత్యధిక సంఖ్యలో భక్తులతో కిటకిటలాడుతున్న ఐనవోలులో వరంగల్ లోని మెడికెవర్ హాస్పిటల్ వారి సహకారంతో బొల్లికుంట వాగ్దేవి ఫార్మసీ కళాశాల ఉచిత వైద్య ఫార్మసీ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.కమల్ యాదవ్ మాట్లాడుతూ తరతరాలగా సంక్రాంతి నుండి ఉగాది వరకు ఐనవోలు జతర కొనసాగుతుందని, ఈ సందర్భంలో సుదూర ప్రాంతాల నుండి మల్లన్న దర్శనార్థం అత్యధిక సంఖ్యలో భక్తులతో ఐనవోలు ప్రాంతం పోటెత్తుతుందని, భక్తులకు వైద్య సదుపాయాల కొరత లేకుండా ఉండడానికి, ఈ ప్రాంత వాసులు అనారోగ్య సమస్యల పరిష్కారానికి ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారని ఈ వైద్య శిబిరానికి వచ్చిన 500 మందికి ఎత్తు, బరువు, దయాబెటిక్, రక్తపోటుకు సంబంధించిన రక్త, మూత పరీక్షలు చేయడంతో పాటు, వారి ఇతర అనారోగ్య కన్నుల కు"సంబంధించి నావైద్యుల చికిత్స అనంతరం వారి సూచన మేరకు, ప్రిస్క్రిప్షన్ ఆధారంగా ఉచితంగా ఔషధాలను కూడా పంపిణీ చేశామని తెలిపారు.

## విజిలెన్స్ పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలి




**విశ్వంభర, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి సింగరేణి కారుణ్య నియామకము లో డిపెండెన్స్ ఉద్యోగ బాధితులు మారు పేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసులు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తుంది. గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రాతినిత్య సంఘం ఐ ఎన్ టి యు సి దళారి పాత్ర పోషిస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం తలపెడుతున్నాయి. బాతాల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి టి ఎస్ యు ఎస్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ 2017 సంవత్సర ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరే ఎన్నికలలో టీబీజీకేఎస్ కార్మిక సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా సింగరేణిలో మారు పేర్లతో ఉద్యోగం చేస్తున్న కార్మికులకు పేర్లను సరి చేస్తామని పెండింగ్లో ఉన్న విజిలెన్స్ కేసులు పరిష్కరిస్తామని పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రోడ్డు సేఫ్టీ పై విద్యార్థులకు అవగాహన సదస్సు



**విశ్వంబర చంద్రాయణ గుట్ట :** నేషనల్ రైడ్ సేఫ్టీ మహోత్సవం సందర్భంగా చంద్రాయణ గుట్ట బిసి బాలికల హాస్టల్, బిసి బాలుర హాస్టల్ లో రైడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సౌత్ జోన్ బండ్లగూడ ఆర్టిఏ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ గంట రవీందర్, జె.సురేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు గురించి వివరించి వాటిని తగ్గించడానికి ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉందని తెలిపారు. ఎక్కువగా యువత అధిక వేగము, హెల్మెట్ పెట్టుకోకపోవడం వలన రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారన్నారు రాంగ్ రూట్ లలో నడపడం, మద్యం సేవించడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ పద్మ., ఆర్టిఏ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మై గ్రేడ్ కార్మికులను మోసం చేస్తున్న బడా కార్పొరేట్ సంస్థలు




**విశ్వంభర, మహేశ్వరం :** బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్న బడ నిర్మాణ సంస్థలు వాటిలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పని చేస్తున్న మై గ్రేడ్ కార్మికులను కంపెనీలు నిలువునా మోసం చేస్తున్నాయని ఆ కంపెనీ యాజమాన్యాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు .మహేశ్వరం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మూడవ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మండల అధ్యక్షుడు ఆంగోత్ గోపాల్ ఆధ్వర్యంలో ఈ మహాసభ జరిగింది. భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు భవన నిర్మాణ కార్మిక చట్టం ప్రకారం వేతనాలు చెల్లించకుండా మైగ్రేడ్ లేబరును అతి తక్కువ వేతనాలు ఇచ్చి పని చేయించుకుంటూ వారిని ఆర్థికంగా దోపిడీకి గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు మంచినీళ్లు టాయిలెట్స్ లేక అడ్డాల దగ్గర కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని లేబర్ అధికారులు తక్షణమే అన్ని లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బయోమెట్రిక్ విధానం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే దానిని మార్చాలని అన్నారు.

విశ్వంభర
V3 NEWS

## నిత్యావసర సరుకులు అందించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన సోమనబోయిన అశోక్ యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కర్నె ప్రభాకర్ అతని దశదినకర్మకు క్వింటాల్ బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, చిలువేరు బిక్షం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు రాచకొండ గిరి గుండమల్ల సతీష్ కుమార్ ఎడ్ల సత్తయ్య, బొమ్మన గోని రమేష్, సంద శ్రీకాంత్, బండి సుధాకర్, సోమనబోయిన చంద్రశేఖర్ యాదవ్, లింగ స్వామి యాదవ్, శంకర్ బాబు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## వేల్జాల్‌లో ఘనంగా ఉర్సు ఉత్సవాలు



**విశ్వంభర, తలకొండపల్లి :** మండల పరిధిలోని వేల్జాల్ గ్రామంలో 35వ ఉర్సు ఉత్సవాలు ముస్లిం మత పెద్దలు దర్గా ముతవల్లి,అబ్దుల్ నయుమ్ అధ్వర్యంలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు అబ్దుల్ కలీమ్, అబ్దుల్ రహీమ్‌లతో పాటు ఉర్సు ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ముజుబూర్ రెహమాన్ హాజరై ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ముస్లిం మత పెద్దలు మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్‌ను ముజుబూర్ రెహమాన్‌ను శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వహీద్ అల్లీ,ఫవదుర్ రహమాన్, ఫరుఖీ,ఖాజాబునోద్దిన్ తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



**విశ్వంభర, హైదరాబాద్ :** నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవముల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు , ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా మాజీ సర్పంచ్



**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మండలం దేవునిపడకల్ గ్రామానికి చెందిన అంబటి బయమ్మ భర్త నర్సింహా హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం అంబటి బయమ్మ నీ పరామర్శించి డాక్టర్ తో మాట్లాడి మెరుగైన చికిత్స అందజేయాలని కోరారు. కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా 5 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమం లో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం, అంబటి శ్రీను, కడమోని నర్సింహా , తదితరులు పాల్గొన్నారు.రి

## జూనియర్ టెన్నికాయిట్ అందజేసిన హనుమంతరావు



**విశ్వంభర, హైదరాబాద్ :** అంబర్పేట మున్సిపల్ మైదానం లో హైదరాబాద్ డిస్ట్రిక్ట్ టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 8వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నికాయిట్ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించిన తెలంగాణ టేన్నికాయిట్ అసోసియేషన్ వైస్ చైర్మన్ సుశీల కుమార్ . ఈ సందర్భంగా సుశీల్ కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులను ఇంతవరకు తీసుకువచ్చిన తల్లిదండ్రులను అభినందిస్తు అంతేకాకుండా ఇలాంటి ఆటల్లో పాల్గొనడం వల్ల చిన్నారులు ఆరోగ్యంతో పాటు చదువు లో రాణించేందుకు మరింత దోహదపడతాయని అన్నాడు. టెన్నికాయిట్ అసోసియేషన్ హైదరాబాద్ ప్రెసిడెంట్ ధనుంజయ గౌడ్ ప్రధాన కార్యదర్శి సద్గురు మాట్లాడుతూ లు గెలుపు ఓటములు సహజమేనని పోటీలలో పాల్గొనడం గొప్ప అని క్రీడాకారులను ప్రశంసిస్తూ అన్నారు . మాజీ ఎంపీ హనుమంతరావు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ క్రీడాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని, క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాలు



**విశ్వంభర, దోమ :** జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం బాస్ పల్లి చౌరస్తా వద్ద దోమ ట్రైనింగ్ ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు స్థానిక ప్రజలకు వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ లో నైపుణ్యం సరిగ్గా లేకపోవడం రోడ్డు భద్రత జాగ్రత్తలు పాటించకపోవడం అవగాహన లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని రోడ్డు ప్రమాదాలు సంబంధించి ఎవరైనా గాయపడితే వారిని ఆసుపత్రికి తరలించాలన్నారు. అతివేగం ప్రమాదకరమని తెలిపారు. సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలు, అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మహేందర్, హీరలాల్, తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం పాఠశాలలో ఇంట్రా జోన్ స్పోర్ట్స్ మీట్

**విశ్వంభర, ఎల్బీనగర్ :** భాష్యం విద్యాసంస్థల జోన్ -3 కి చెందిన బ్రాంచ్ ల మధ్య ఇంట్రా జోన్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం 28, 29 వ తేదీలలో దిల్సుఖ్నగర్ భాష్యం హై స్కూల్ మైదానంలో నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో మూడవ జోనుకు చెందిన వివిధ పాఠశాల ల నుండి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ, కోకో, వాలీబాల్, త్రోబాల్ ,షటిల్ క్రీడలలో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమానికి భాష్యం పాఠశాల సీఈఓ చైతన్య, జోనల్ ఇంచార్జ్ అంకమ్మరావు , జోన్ -3 కి చెందిన వివిధ బ్రాంచ్ ల పాఠశాలలు పాల్గొన్నారు. ఈ క్రీడ పోటీలలో దిల్సుఖ్నగర్ విద్యార్థిని విద్యార్థులు కబడ్డీ , షటిల్, రన్నింగ్ పోటీలలో విజయాన్ని సాధించారు. విజేతలకు సీఈఓ చైతన్య బహుమతులను అందజేశారు .ఈ



కార్యక్రమంలో దిల్సుఖ్నగర్ పాఠశాల ప్రిన్సిపల్ పల్లవి రెడ్డి, వివిధ బ్రాంచీల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు దేశంలో ఒకే విధమైన పెన్షన్ అమలు చేయాలి



**విశ్వంభర, హైదరాబాదు :** దేశం లో ఒకే విధానమైన పెన్షన్ విధానంను దివ్యాంగులకు ఇవ్వాలని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ డెఫ్ ఆధ్వర్యంలో ఢిల్లీ లోని కేంద్ర వికలాంగుల సామాజిక న్యాయ విభాగం జాతీయ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ రాజేశ్ అగర్వాల్ ను కలిసి వినతి పత్రం అందేశారు. దేశం లో 20 కోట్ల జనాభా గల దివ్యాంగులకు ఎలాంటి సంక్షేమ పథకాలు పూర్తీ స్థాయి లో అమలు చేయకపోవడం చాల అన్యాయం అని అధికారిని కలిసి దివ్యాంగుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినట్టు పత్రిక ప్రకటన ద్వారా డెవలప్మెంట్ సొసైటీ ఫర్ డెఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ తెలిపాడు. అన్ని రాష్ట్రాలలో పెన్షన్ 10000 ఇవ్వాలని చట్ట సభలో దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించిజాతీయ స్థాయి లో స్వావలంబన జాతీయ గుర్తింపు కార్డు ద్వారా అందజేయాలని తమ సమస్యలను ఉన్నతాధికారికి తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమలో డెవలప్మెంట్ సొసైటీ ఫర్ డెఫ్కో కో కన్వీనర్ కాటమోని వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**విశ్వంభర, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జె ఎల్ ఏ -475 తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. భూపాలపల్లి జిల్లా విద్యాధికారి బి వెంకన్న చేతుల మీదుగా క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొజ్జ అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి, ఎం సదాశివ్, మహిళా జిల్లా కార్యదర్శి, జి సంధ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ జి సమ్మయ్య, ట్రెజరర్ ఏ సదానందం, అడ్వైజరీ సెక్రెటరీ, బి.రమేష్, ఇన్ఫర్మేషన్ సెక్రెటరీ, నరేష్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ బి రమేష్, తదితరులు పాల్గొన్నారు.





## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**విశ్వంభర, మహాముత్తారం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పరిధిలో పలు గ్రామాలలో పులిసే మమత, అమలి మౌనిక లు ఇటివల మరణించగా వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, జక్కు రాకేష్ పరామర్శించారు. అజ్మీర హిమ్ము నాయక్ఈ కు సందర్భంగా హిమ్ము కుటుంబ సభ్యులు రైతు భీమా పథకం ద్వారా తమ 5 లక్షల రూపాయలు వచ్చాయని ఈ పథకం పెట్టిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. అజ్మీరా రాంజీ నాయక్, జరుపుల రాజేందర్ లు ఇటీవల



మరణించగా వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించారు.

## ప్రతి పౌరుని హెల్త్ ప్రొఫైల్

**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రంలోని ప్రతి పౌరుని 'హెల్త్ ప్రొఫైల్'ను రూపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఇందు కోసం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) ఆధారిత మొబైల్ యాప్ వెబ్ దోహదపడతాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్ మాడ్యూర్ హస్పిటల్ సర్వీసెస్ రూపొందించిన 'ఎండిఆర్.మై డిజి రికార్డ్' మొబైల్ యాప్ మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ బుధవారం జరిగిన ఈ ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగిస్తూ ప్రజలు, ముఖ్యంగా వ్యాధిగ్రస్తుల ఆరోగ్యానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలుసుకోవడానికి ఎఐ ఆధారిత మొబైల్ యాప్ రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఒక ఆసుపత్రిలో చికిత్స పొందిన వ్యాధిగ్రస్తుడు మెరుగైన వైద్య సదుపాయాలు, చికిత్స కోసం తన వ్యాధికి సబంధించిన వివరాలతో మరోక ఆసుపత్రికి వెళ్ళి సంబంధిత ఆసుపత్రి రోగి వ్యాధికి సంబంధించిన వివరాలను విశ్వసించడంలేదన్నారు. ఫలితంగా మరోసారి ఆ వ్యాధిగ్రస్తునికి మళ్ళీ అన్ని వైద్య పరీక్షలు చేయడం వల్ల రోగి మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడన్నారు. ఇలాంటి పరిస్థితిని నివారించడానికి, ఏ ఆసుపత్రికి వెళ్ళినా ప్రజలకు సంబంధించిన ఆరోగ్య వివరాలు విశ్వనీయంగా, అందుబాటులో ఉండే విధంగా





ప్రజల సమగ్ర ఆరోగ్య సమాచారాన్ని రూపొందించాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. ఎఐ ఆధారిత మొబైల్ యాప్ ద్వారా ఒక వ్యక్తి పూర్తి రక్తపోటు, మధుమేహ, తదితర ఆరోగ్య వివరాలను వెంటనే తెలియజేయడం ద్వారా రోగికి మెరుగైన చికిత్సను అందించడంతో పాటు అతనికి ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఎల్ మహేష్ గౌడ్ మోటూరి కృష్ణప్రసాద్ ఎమ్మెల్సీ, టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్, మాడ్యూర్ హస్పిటల్స్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ మోటూరి కృష్ణప్రసాద్, వ్యవస్థాపక సిఈఓ డాక్టర్ సరోజ్ గుప్తా, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ డాక్టర్ క్రిస్ హంప్రయ్స్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**విశ్వంభర, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రంధాలయ భవనానికి అవసరమైన విద్యుత్ కనెక్షన్ కోసం సింగరేణి అధికారులతో చర్చించి త్వరలోనే అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదనంగా, గ్రంధాలయంలో పుస్తకాల అమరిక కోసం అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, పుస్తక విభాగం, పత్రికల విభాగాలకు వేర్వేరు పార్టిషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే, ప్రస్తుత ప్రాంగణంలో ఉన్న సెల్ టవర్ పక్క నుంచి ప్రధాన గేటు ఏర్పాటు చేయాలని నిర్ణయించారని, సింగరేణి అధికారులతో చర్చించి గ్రంధాలయ ప్రాంగణంలో ఉన్న కర్రను తొలగించే చర్యలు కూడా తీసుకుంటామని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంధాలయ కార్యదర్శి శ్రీలత, తహసిల్దార్ శ్రీనివాసులు, ఏఈ మహేందర్, గిర్దావర్ రామస్వామి, గ్రంధాలయ సిబ్బంది చంద్రమౌళి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కక్కిరేణిలో ఉచిత వైద్య శిబిరం





**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, కక్కిరేణి గ్రామములో ప్రముఖ అదాని సోలార్ ఎనర్జీ లిమిటెడ్ (ఆదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్) స్వచ్ఛంద సేవా సంస్థ హెల్పేజ్ ఇండియా ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అందులో అన్ని రకముల ఆరోగ్య సమస్యలకు ఉచితముగా సలహాలు, మందులు పంపిణీ చేయబడినవి. వృద్ధులు, ప్రజలు అందరూ ఈ కార్యక్రమములో 213 మంది లబ్ధి పొందారు. ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు గ్రామస్తులు ఆదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్. హెల్పేజ్ ఇండియా లకు కృతజ్ఞలు తెలియజేశారు. హెల్పేజ్ ఇండియా ప్రాజెక్టు ఆఫీసర్ టి.శాద్రాక్ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ఇండియా , యతేంద్ర యాదవ్ హెల్పేజ్ ఇండియా స్టేట్ హెడ్ ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ, మృణాల్ శ్రీకాంత్ స్టేట్ మేనేజర్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

## అదనపు కలెక్టర్ చిన్న కాళేశ్వరం ఆకస్మిక తనిఖీ



**విశ్వంభర, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలో జరుగుతున్న చిన్న కాళేశ్వరం కాలువకు సంబంధించిన సర్వే పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా మహాదేవపూర్ తహశీల్దార్ ప్రహ్లాద్ , డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రాములు, మండల సర్వేయర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువ పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా సమయానికి పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అధికారుల సమన్వయంతో త్వరితగతిన సర్వే పూర్తిచేసి తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థుల సహకారంతో కాలువ పనులు వేగంగా ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి




**విశ్వంభర, దోమ :** మండల పరిధిలోని గుండాల్ గ్రామానికి చెందిన మున్నూరు రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఆ విషయాన్ని తెలుసుకున్న పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జగన్నాథ్ రెడ్డి, రాచపాల్ రెడ్డి, తదితరులు పరమర్శించారు.

## విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో చిత్రలేఖన పోటీలు



**విశ్వంభర, హైదరాబాద్ :** పర్యావరణ సమతుల్యతలో కీలకమైన- ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పురస్కరించుకొని 10వ తరగతి లోపు విద్యార్థిని విద్యార్థులకు "ప్రకృతి - పర్యావరణం" అనే అంశంపై 'పర్యావరణ పరిరక్షణలో నేను సైతం. ' పేరుతో ఆన్లైన్ చిత్రలేఖన పోటీ నిర్వహించనున్నట్లు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ - డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య బుధవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. ఈ నేచర్ పెయింటింగ్ కాంపిటేషన్ లో 13 ఏళ్ళ లోపు వారు జూనియర్ గా , 17 ఏళ్ళ లోపు సీనియర్లుగా మొత్తం 2విభాగాల్లో పోటీ జరుగుతోంది. గెలుపొందిన వారికి నగదు రూపంలో బహుమతులను కూడా అందజేయనున్నట్లు రంగయ్య తెలిపాడు. సమాజంలో పర్యావరణ అవగాహన, పరిరక్షణ పెంచడంలో భాగంగా కౌన్సిల్ ఈ పెయింటింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. పోటీలో పాల్గొనే విద్యార్థులు తమ కుటుంబ సభ్యుల సహకారంతో చిత్రాన్ని గీసి ఆన్లైన్ లో పంపించాల్సి ఉంటుంది. చిత్రంతో పాటు పూర్తి చిరునామా, విద్యార్థి పాస్పోర్ట్ సైజ్ ఫోటో కూడా ఆన్లైన్ లో పంపాలి. విజేతలను మార్చి 3 -ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ప్రకటించి మార్చి 22 - ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో బహుమతి ప్రదానం చేయబడుతుంది. మరిన్ని పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య తెలిపారు.

## ఏఆర్ కానిస్టేబుల్ లింగన్నకు బంగారు పతకం



**విశ్వంభర, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న లింగన్న కరీంనగర్ లో జరుగుతున్న మూడవ తెలంగాణా రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో పది కిలోమీటర్ల పరుగుపందెంలో బంగారుపతకాన్ని గెలుచుకున్నారు. కేవలం 34నిమిషాల్లోనే పదికిలోమీటర్ల పరుగును పూర్తి చేసి బంగారు పతకాన్ని సాధించారు. విజేతగా నిలిచిన ఏఆర్ కానిస్టేబుల్ లింగన్నను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అభినందించారు.

₹16,300 కోట్లతో

## నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్..

**కేంద్రం ఆమోద ముద్ర**



**ఢిల్లీ:** కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కు ఆమోద ముద్ర వేసింది. రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్‌ను అమలు చేయనుంది. మన దేశంలో, ఆఫ్‌షోర్ ప్రదేశాల్లో కీలకమైన ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ మిషన్‌ను చేపట్టనుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసారాలశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అరుదైన ఖనిజాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఈ రంగంలో దేశ స్వావలంబనను సాధించడమే ఈ మిషన్ లక్ష్యమన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు కంపెనీలు ఈ తరహా వనరులు అధికంగా ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచడంతో పాటు దేశీయంగా అరుదైన ఖనిజ నిల్వల్ని అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మరోవైపు, సి హెచ్‌వీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధర లీటర్‌కు రూ.56.28 నుంచి రూ.57.97కు పెంచేందుకు ఆమోదం తెలిపినట్లు వైష్ణవ్ వెల్లడించారు. అలాగే, బి హెవీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్, చెరకు రసం/చక్కెర/చక్కెర సిరప్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదన్నారు. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలపాలన్న లక్ష్యానికి అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## వైద్యవిద్యలో నివాస ఆధారిత కోటా సరికాదు: సుప్రీంకోర్టు



**ఢిల్లీ:** వైద్యవిద్యలో నివాస ఆధారిత కోటాను సుప్రీంకోర్టు రద్దు చేసింది. రాష్ట్ర కోటా కింద పీజీ సీట్ల కేటాయింపులో అనుసరిస్తున్న ఈ పద్ధతి రాజ్యాంగ విరుద్ధమని స్పష్టంచేసింది. ఈ మేరకు బుధవారం ముగ్గురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ''మనకు దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు ఉంది. దేశంలోని ఏ విద్యా సంస్థలోనైనా చదువుకునే హక్కును రాజ్యాంగం ప్రసాదించింది. మనమంతా భారత్ భూభాగంలో నివసిస్తున్నాం కాబట్టి ఏ ప్రావిన్స్, ఏ రాష్ట్ర నివాసం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఉద్యోగం, వ్యాపారం చేసుకోవడానికి దేశంలో ఎక్కడైనా ఉండే హక్కు ఉంది. అలాగే చదువుకునే హక్కు కూడా'' అని ధర్మాసనం వెల్లడించింది.'ఆ చెత్త డబ్బాలు కన్పించక పోవడంతో'.. కుంభమేళా తొక్కిసలాట ఘటనపై ప్రత్యక్ష సాక్షులునిర్దిష్ట రాష్ట్రంలో నివసించేవారి విషయంలో రిజర్వేషన్ల గురించి ఆలోచించవచ్చని, అయితే అది అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల వరకే అని వ్యాఖ్యానించింది. ఆ తర్వాత ఉన్నతవిద్యా కోర్సుల విషయంలో నివాస ప్రాంతాన్ని ప్రాతిపదికగా తీసుకుంటే.. ఆర్టికల్ 14ను ఉల్లంఘించినట్లే అవుతుందని పేర్కొంది. అయితే ఇప్పటికే జారీ అయిన నివాస ఆధారిత రిజర్వేషన్లకు ఈ తీర్పు వర్తించదని పేర్కొంది.

పీజీ మెడికల్ కోర్సులకు నివాస ఆధారిత రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని గతంలో పంజాబ్‌హరియాణా కోర్టు తీర్పు ఇచ్చింది. దీనిని పలువురు సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. ఇద్దరు సభ్యుల ధర్మాసనం హైకోర్టు తీర్పును సమర్థించింది. అయితే కేసు ప్రాముఖ్యత దృష్ట్యా దానిని ముగ్గురు సభ్యుల ధర్మాసనానికి సిఫారసు చేసింది. ఈక్రమంలోనే తాజా తీర్పు వెలువడింది.

**ఆ ఇద్దరిలో ఎవరు చెప్పినా..**

## మంత్రి పదవికి రాజీనామా చేస్తా

**- ధనంజయ్ ముండే**

**ఢిల్లీ:** మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో సర్పంచ్ దారుణ హత్య వ్యవహారం రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ మంత్రి ధనంజయ్ ముండే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని విపక్షాలు డిమాండ్ చేయడంపై ఆయన స్పందించారు. ఈ మేరకు దిల్లీలో విలేకర్లతో మాట్లాడారు. రాజీనామా చేయాలని సీఎం దేవేంద్ర ఫడణవీస్ లేదా డిప్యూటీ సీఎం అజిత్ పవార్ చెప్పినా తాను మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమేనన్నారు. ధనంజయ్ ముండే ప్రస్తుతం మహారాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ''వాళ్లిద్దరూ (సీఎం, డిప్యూటీ సీఎం) నేను దోషినని నమ్మి.. రాజీనామా చేయాలని అడిగితే.. పదవి నుంచి దిగిపోయేందుకు సిద్ధమే. నేను దోషినా? కాదా? అనేది నిర్ణయించడం వాళ్ల ఇష్టం. నా నైతికత నన్ను నమ్మే ప్రజల పట్ల నిజాయతీతో కూడినది. నేను పూర్తి నిజాయతీతో మాట్లాడతాను. నేను దోషిని అయితే.. నా సీనియర్ నేతలే నాకు చెబుతారు. గత 51 రోజులుగా నన్ను టార్గెట్ చేస్తున్నారు'' అన్నారు. ఎన్సీపీ అజిత్ పవార్ వర్గంలో కీలక నేత అయిన ధనంజయ్ ముండే సొంత జిల్లా బీడ్‌లో మసాజోగ్ గ్రామ సర్పంచి సంతోష్‌దేశ్‌ముఖ్‌ను కిడ్నాప్ చేసి ఆ తర్వాత చిత్రహింసలకు గురిచేసిన చంపిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ హత్యోదంతానికి సంబంధించిన దోపిడీ కేసులో మంత్రి సన్నిహితుడు వాల్మిక్ కరాడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి రాజీనామా చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు, మంత్రి ధనంజయ్ ముండేకు గట్టి మద్దతు ఇస్తున్న ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్‌కు మంత్రికి వ్యతిరేకంగా ఉన్న ఆధారాలు సమర్పించినట్లు సామాజిక కార్యకర్త అంజలి దమానియా పేర్కొనడంతో మంత్రి రాజీనామా చేయాలన్న డిమాండ్లు మళ్లీ మొదలయ్యాయి. ఎన్సీపీ (శరద్ పవార్) కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుప్రియా సూలే సైతం ధనంజయ్ ముండే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



# ఢిల్లీ ఎన్నికలు.. కాంగ్రెస్ ఐదు గ్యారెంటీలతో మ్యానిఫెస్టో

**ఢిల్లీ:** దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గరపడుతోన్న తరుణంలో దిల్లీలోని రాజకీయ పక్షాలన్నీ ఓటర్లపై హామీల వర్షం కురిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా కాంగ్రెస్ ఐదు గ్యారెంటీలతో కూడిన మ్యానిఫెస్టోను విడుదల చేసింది. అందులో 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో పాటు మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థికసాయం ప్రకటించింది.

**మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు..**

'అందరికీ ఆరోగ్యం' పథకం కింద రూ.25లక్షల వరకు ఆరోగ్య బీమా. మెహంగై ముక్తి యోజన కింద సిలిండర్‌కు రూ.500 చొప్పున వంటగ్యాస్, ఉచిత రేషన్ కిట్. సీనియర్ సిటిజన్లు, వితంతువులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, నిరుపేదలకు నెలకు రూ.5వేల చొప్పున పెన్షన్. యువత కోసం ప్రైవేట్ లేదా ప్రభుత్వ రంగంలో ఒక ఏడాది అప్రెంటీస్‌షిప్, నెలకు రూ.8,500 స్టైఫండ్. ప్యారీ దీదీ కింద మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సాయం. 300 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పలు హామీలను హస్తం పార్టీ ప్రకటించింది.

**కేజ్రీవాల్ హయాంలోనే మద్యం కుంభకోణం..**

కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్, పార్టీ అధ్యక్షుడు దేవేంద్ర యాదవ్ బుధవారం ఈ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. అనంతరం రమేశ్ మాట్లాడుతూ.. 'దిల్లీ ప్రజల కోసం ఐదు గ్యారెంటీలు ప్రకటించాం. గ్యారెంటీ అంటే పౌరుల హక్కు అని అర్థం. ఆప్, భాజపాలు దిల్లీ కాలుష్యాన్ని కట్టడి చేయలేకపోతున్నాయి' అని విమర్శించారు. ఇక, దిల్లీలో తాము అధికారంలోకి వస్తే కులగణన నిర్వహిస్తామని, పూర్వాంచల్ వాళ్ల కోసం ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేస్తామని దేవేంద్ర యాదవ్ తెలిపారు. కాగా.. ఫిబ్రవరి 5న దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆప్, భాజపా, కాంగ్రెస్‌లు తీవ్రంగా యత్నిస్తున్నాయి.




## శిథిలాల కిందే 30గంటలు..

**నలుగురి ప్రాణాలు నిలిపిన గ్యాస్ సిలిండర్!**



**ఢిల్లీ:** దేశరాజధానిలో నాలుగంతస్తుల భవనం కూలిన ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా శిథిలాల కింద చిక్కుకున్న వారికోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ క్రమంలో 30గంటలకుపైగా శ్రమించిన సహాయక బృందాలు.. ఒకే కుటుంబానికి చెందిన నలుగురిని సురక్షితంగా బయటకు తీయగలిగాయి. అయితే, గ్యాస్ సిలిండర్ మీద శ్లాబ్ పడటంతో కాస్త గ్యాప్ ఏర్పడిందని, దీంతో వీరంతా ప్రాణాలతో బయటపడినట్లు రెస్క్యూ బృందాలు పేర్కొన్నాయి.

''కుప్పకూలిన శ్లాబ్‌లు.. గ్యాస్ సిలిండర్‌పై పడడంతో అక్కడ కాస్త గ్యాప్ ఏర్పడింది. దీంతో ఈ నలుగురు శిథిలాల కింద నలిగిపోకుండా నిరోధించినట్లయ్యింది. ఒకే కుటుంబానికి చెందిన దంపతులు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. '' అని అధికారులు వెల్లడించారు. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించామని, ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగానే ఉందన్నారు. మొత్తం 21 మందిని బయటకు తీయగా.. మరికొంతమంది అందులో చిక్కుకొని ఉండవచ్చని అనుమానిస్తున్నారు. సజీవంగా ఉన్న విషయాన్ని తెలుసుకునేందుకు అధునాతన సాంకేతిక పరికరాలను వినియోగిస్తున్నామని ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు పేర్కొన్నాయి. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని.. మిగతావారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఢిల్లీ బురారీ ప్రాంతంలోని ఆస్కార్ పబ్లిక్ పాఠశాల సమీపంలో కొత్తగా నిర్మించిన భవనం సోమవారం రాత్రి కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో శిథిలాల కింద నుంచి అయిదుగురి మృతదేహాలను సహాయక సిబ్బంది వెలికితీశారు. మరో 12 మందిని రక్షించగా.. మిగతా వారిని రక్షించేందుకు ఆపరేషన్ చేపట్టారు. రెండు రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతుండగా.. శిథిలాల కింద నలుగురు ప్రాణాలతో ఉన్నట్లు గుర్తించి వారిని సురక్షితంగా బయటకు తీశారు.

## కేజ్రీవాల్‌కు హరియాణా కోర్టు సమన్లు..

**ఫిబ్రవరి 17న హాజరుకు ఆదేశం!**



**చండీగఢ్:** ఆమ్‌ఆద్మీ పార్టీ చీఫ్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు హరియాణా కోర్టు సమన్లు జారీ చేసింది. దిల్లీకి నీటి సరఫరాను అడ్డుకొనేందుకు హరియాణా పాలకులు యమునా నదిని విషపూరితం చేశారంటూ దిల్లీ ఎన్నికల వేళ ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలపై రాజకీయ దుమారం చెలరేగింది. దీంతో కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై హరియాణా ప్రభుత్వం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదైంది. యమునా నది నీటిని విషపూరితం చేసినట్లు కేజ్రీవాల్ ఉద్దేశపూర్వకంగానే చేసిన అసత్య వ్యాఖ్యలతో అక్కడి ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో కేజ్రీవాల్‌కు హరియాణా కోర్టు సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి 17న కోర్టులో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఆ రోజు విచారణకు హాజరు కాకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ సోనిపట్‌లోని చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు (సీజేఎం) నోటీసులు జారీ చేసింది. కేజ్రీవాల్ తన ఆరోపణల వెనుక ఉన్న కారణాలను వివరించాలని, హరియాణా ప్రభుత్వం యమునా నది నీటిని విషపూరితం చేస్తుందన్న వాదనలను ధ్రువీకరిస్తూ నివేదిక ఇవ్వాలని అడిగినట్లు సమాచారం. అంతకుముందు కేజ్రీవాల్ వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యమంటూ హరియాణా మంత్రి విపుల్ గోయల్ తీవ్రంగా స్పందించారు. ''కేజ్రీవాల్ మా ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ఆరోపణల వల్ల హరియాణా, దిల్లీ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఆయన నిరాధార ఆరోపణలు చేస్తుంటే మేము ఊరికే విడిచిపెట్టం. దీనిపై తగిన చర్యలు తీసుకుంటాం. కేజ్రీవాల్ మాటలు అవాస్తవమని నిరూపిస్తాం'' అని మండిపడ్డారు.

**నదిలో నీరు తాగిన నయాబ్ సింగ్.. కేజ్రీవాల్ విమర్శలు!**

ఇదిలా ఉండగా.. దిల్లీ సరిహద్దుల్లో హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నదిలో నీటిని తాగారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్ని భయానికి గురిచేసేలా కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమన్నారు. తాను ఈరోజు యమునా నది వద్ద నీరు తాగినట్లు తెలిపారు. సీఎం నయాబ్ సింగ్ నీరు తాగినట్లు ఉన్న వీడియోను 'ఎక్స్'లో పోస్టు చేసిన కేజ్రీవాల్.. ఆ నీరు విషపూరితంగా ఉండటంతో నయాబ్ సింగ్ సైనీ నీటిని తాగినట్లు నటించి.. ఆ తర్వాత ఆ నదిలోనే ఉమ్మేశారని పేర్కొన్నారు. అమ్మోనియా కాలుష్యంతో యమునా నదిలో నీరు దిల్లీ ప్రజల ప్రాణాలకు ప్రమాదకరమని తాను చెబితే.. తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని బెదిరించారన్నారు. తాము తాగలేని అదే విషపూరిత నీటిని దిల్లీ ప్రజలకు ఇవ్వాలని వారు కోరుకుంటున్నారు.. ఎప్పటికీ అలా జరగనివ్వనని పేర్కొన్నారు.

## 50శాతం స్థానికత కోటా చెల్లదు

**పీజీ మెడికల్ సీట్లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు..!**

**ఢిల్లీ:** పీజీ మెడికల్ సీట్లపై సంచలన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం వెలువరించింది. పీజీ మెడికల్ సీట్లలో రాష్ట్రాల కోటా చెల్లదని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఉన్న 50శాతం స్థానికత కోటా చెల్లదని స్పష్టం చేసింది. నీట్ మెరిట్ ఆధారంగానే రాష్ట్ర కోటా సీట్లను భర్తీ చేయాలని తీర్పులో వెల్లడించింది. రాష్ట్ర కోటాలో నివాస ఆధారిత రిజర్వేషన్లు కుదరవని తేల్చి చెప్పింది. పీజీ మెడికల్ సీట్లలో నివాస ప్రాంతం ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం ఏమాత్రం ఆమోగ్యయోగ్యం కాదని.. అలా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ని ఉల్లంఘించడమే అవుతుందని జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం అభిప్రాయపడింది.మనమంతా భారత భూభాగంలోనే నివసిస్తున్నామని.. ప్రాంతీయ, రాష్ట్ర నివాసం అంటూ ఏమీ లేదని.. ఒకే నివాసం ఉందని.. మనమందరం భారతదేశ పౌరులమని ధర్మాసనం పేర్కొంది. దేశవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల్లో ప్రవేశాన్ని ఎంచుకునే హక్కును రాజ్యాంగం మనకు ఇచ్చిందని తెలిపింది. భవిష్యత్ అడ్మిషన్ల కోసం నివాస రిజర్వేషన్లను పక్కనపెడుతూ.. ఇప్పటికే విద్యార్థులకు మంజూరు చేసిన నివాస రిజర్వేషన్లను ప్రభావితం చేయొద్దని ఆదేశించింది. నీట్ పీజీ మెడికల్ అడ్మిషన్స్ నివాస రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని పంజాబ్, హర్యానా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై పలువురు విద్యార్థులు చేసిన అప్పీల్‌పై సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది.

## మెజారిటీ లేకున్నా బీజేపీకి అధికారం.. కాంగ్రెస్సే కారణం: దీదీ



**కోల్‌కతా:** గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అధికారం రావడానికి కాంగ్రెస్సే కారణమంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ పుస్తక ప్రదర్శన సందర్భంగా 'బంగ్లార్ నిర్బచోన్ ఒ అమ్రా' పేరుతో తాను రాసిన మూడు పుస్తకాలను ఆమె విడుదల చేశారు. ఆ పుస్తకంలో 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై లోతైన విశ్లేషణ చేశారు. అయితే.. బీజేపీ గెలుపునకు కాంగ్రెస్ కారణమని అందులో దీదీ పేర్కొన్నారు. ''కేంద్రంలోని ఎన్డీయే ఓటమి లక్ష్యంగా ప్రతిపక్షాలన్నీ ఓ కూటమిగా ఏర్పడ్డాయి. అన్ని కార్యక్రమాలను ఉమ్మడిగా ముందుకుతీసుకెళ్లాయి. కానీ, నాయకత్వం కోసం కూటమిలోని అభ్యర్థులు పరస్పరం పోటీకి దిగారు. తృణమూల్ కాంగ్రెస్ శాయశక్తులా కృషి చేసినప్పటికీ కాంగ్రెస్ వైఫల్యం కారణంగా ఇండియా కూటమికి గెలుపు దక్కకుండా పోయింది. మెజారిటీ రాకపోయినా భాజపాకు అధికారం దక్కింది'' అని ఆమె పుస్తకంలో పేర్కొన్నారు.బీజేపీతో రహస్య ఒప్పందం..

''లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చిన సీట్లు కూడా మిత్రపక్షాల మద్దతు వల్లే దక్కాయి. ఇండియా కూటమికి ఎక్కువ మద్దతు రావడానికి తృణమూల్ కాంగ్రెస్సే కారణం. మా ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా ప్రజా మద్దతు లభించింది. రాష్ట్రంలో సీపీఎం నేతృత్వంలోని వామపక్షాలతో కాంగ్రెస్ సీట్ల పంపకాల ఒప్పందం చేసుకున్నప్పటికీ.. టీఎంసీకి వ్యతిరేకంగా తీవ్రంగా పని చేసింది. బీజేపీతో రహస్య ఒప్పందం చేసుకుంది'' అని ఆమె ఆరోపించారు.గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే 240 స్థానాలు గెలుచుకొని భారీ విజయం సాధించింది. మూడోసారి అధికారం చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు, ఇండియా కూటమి కూడా గట్టిపోటీ ఇచ్చింది. అయినప్పటికీ అధికారం సొంతం చేసుకోలేకపోయింది. దీనికి కాంగ్రెస్ అతివిశ్వాసమే కారణమంటూ భాగస్వామ్య పార్టీలన్నీ విమర్శలు చేస్తున్నాయి. తాజాగా టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ.. తన పుస్తకంలో లోక్‌సభ ఎన్నికలపై లోతుగా విశ్లేషణ చేశారు.

## 'ట్రిపుల్ తలాక్'పై కేంద్రం స్పందన కోరిన సుప్రీంకోర్టు.. !

**దాఖలైన కేసులు, చార్జిషీట్ల వివరాలు ఇవ్వాలని ఆదేశం..!**




**ఢిల్లీ:** ట్రిపుల్ తలాక్ చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం విచారణ జరిపింది. ముస్లిం మహిళల వివాహ హక్కుల పరిరక్షణ చట్టాన్ని ఉల్లంఘించి.. తమ జీవిత భాగస్వామికి ట్రిపుల్ తలాక్ ఇచ్చిన భర్తలపై దాఖలైన ఎఫ్ఐఆర్‌లు, చార్జిషీట్ల సంఖ్యపై సమాచారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. చట్టం రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన 12 పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఆయా పిటిషన్లపై లిఖితపూర్వక వాదనలు దాఖలు చేయాలని కేంద్రంతో పాటు ఇతర పక్షాలను కోర్టు కోరింది. ముస్లిం మహిళల వివాహ హక్కుల పరిరక్షణ చట్టంలోని 2019లోని సెక్షన్లు 3, 4 కింద పెండింగ్‌లో ఉన్న మొత్తం ఎఫ్ఐఆర్, చార్జిషీట్ల సంఖ్యను కేంద్ర ప్రభుత్వం దాఖలు చేస్తుందని.. మిగతా పార్టీలు లిఖితపూర్వక వాదనలు సమర్పించాలని చెప్పింది. మార్చి 17న పిటిషన్లపై తుది విచారించనున్నట్లు బెంచ్ పేర్కొంది. 2019 జూలై 30న దేశంలో ట్రిపుల్ తలాక్‌పై కేంద్రం చట్టం తెచ్చింది. చట్టం ప్రకారం తలాక్ ఇవ్వడం చట్టవిరుద్ధం. ట్రిపుల్ తలాక్ ఇస్తే భర్తకు మూడేళ్ల వరకు శిక్ష విధిస్తారు.2019 తీసుకువచ్చిన చట్టం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ కేరళకు చెందిన జమియాతుల్ ఉలేమా పిటిషన్ దాఖలు చేసింది. ట్రిపుల్ తలాక్ చల్లదని సుప్రీంకోర్టు తీర్పును సవాల్ చేశారు. సుప్రీంకోర్టు 2017 ఆగస్టు 22న ట్రిపుల్ తలాక్ రాజ్యాంగ విరుద్ధమంటూ చారిత్రాత్మక తీర్పును ఇచ్చిన విషయం తెలిసిందే. వివిధ మతాలకు చెందిన ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 32 తేడాతో తీర్పును ఇచ్చింది. ఆరు నెలల్లోగా ట్రిపుల్ తలాకప్‌పై చట్టం చేయాలని ప్రభుత్వానికి సూచించింది.

## యమునా నీటిని తాగిన హర్యానా సీఎం

**కేజ్రీవాల్ అబద్ధం చెబుతున్నారని ఆరోపణ**



**చండీగఢ్:** దేశ రాజధాని ఢిల్లీలోని యమునా నది కాలుష్యంపై వివాదం కొనసాగుతున్నది. ఈ జలాల్లో అమోనియా ఎక్కువగా ఉందని, నీరు విషపూరితం కావడానికి హర్యానా కారణమని ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో హర్యానా సీఎం నయాబ్ సైనీ యమునా నదిలోని నీటిని తాగారు. బుధవారం హర్యానా, ఢిల్లీ సరిహద్దులోని పల్లా గ్రామం వద్ద యమునా నది ప్రవాహంలోని నీటిని దోసిళ్లలోకి తీసుకుని తాగారు. ఆ తర్వాత ఆ నీటిని తన తలపై చల్లుకున్నారు.కాగా, ఎలాంటి అనుమానాలు లేకుండా యమునా నది నీటిని తాను తాగినట్లు హర్యానా సీఎం నయాబ్ సైనీ తెలిపారు. 'ఢిల్లీ సీఎం అతిషి రాలేదు. ఆమె కొత్త అబద్ధాన్ని సృష్టిస్తుండాలి. కానీ అబద్ధాలకు కాళ్ళు లేవు. అందుకే ఆప్‌డా అబద్ధాలు పనిచేయడం లేదు' అని ఎక్స్ పోస్ట్‌లో విమర్శించారు.మరోవైపు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మనస్సులలో భయాన్ని సృష్టించడానికి అరవింద్ కేజ్రీవాల్ ప్రయత్నిస్తున్నారని హర్యానా సీఎం నయాబ్ సైనీ ఆరోపించారు. జల వనరుల అధికారులు సేకరించిన నీటి నమూనాల్లో ఎలాంటి విష ఆనవాళ్లు లేవని తెలిపారు. అరవింద్ కేజ్రీవాల్ తన జీవితాంతం అబద్ధాలు చెబుతారని విమర్శించారు. కృతజ్ఞత లేని హర్యానా కుమారుడైన కేజ్రీవాల్‌ను ఢిల్లీ ప్రజలు శిక్షిస్తారని, ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌ను ఓడిస్తారని అన్నారు.

**శ్రీకాళహస్తి ఆలయంలో**

## ప్రసాదం పంపిణీపై భక్తుల ఫిర్యాదు

**విచారణకు లోకేశ్ ఆదేశం**

**విశ్వంభర, శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తి దేవాలయంలో క్యూలైన్లలో ఉన్న భక్తులకు ప్రసాదం ఇవ్వకుండా బయటకు పంపించారన్న ఫిర్యాదుపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. 'ఎక్స్'వేదికగా భక్తులు చేసిన ఫిర్యాదుపై స్పందించిన లోకేశ్.. తక్షణ విచారణకు ఆదేశించారు. ఇందుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఏ చర్యను కూడా ఉపేక్షించేది లేదన్నారు. కొంతమంది సిబ్బంది ఇప్పటికీ వైకాపా ప్రభుత్వంలోని విధానాల నుంచి బయటకు రాలేదని.. అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# నేటినుంచి నుంచి ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రారంభం

**విశ్వంభర, అమరావతి:** దేశంలోనే తొలిసారిగా... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసేవలు అందించేందుకు, ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది. జనవరి 30 (రేపటి) నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. వాట్సప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మొదటి దఫాలో 161 సేవలు పౌరులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అధికారిక వాట్సప్ నంబర్‌ను ప్రకటించనుంది. ఆ ఎకౌంట్‌కు వెరిఫైడ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంటుంది. ఈ నంబరు వన్‌స్టాప్ సెంటర్‌లా పనిచేస్తుంది. తొలిదశలో ఇందులో 161 రకాల సేవలు అందించనున్నారు. భవిష్యత్తులో వీటిని మరింత విస్తృతం చేయనున్నారు. ఈ సేవలను ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ గురువారం అధికారికంగా ప్రారంభించనున్నారు.



### ప్రభుత్వ సమాచారం చేరవేత

ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలంటే... ఈ వాట్సప్ ఖాతా ద్వారా సందేశం పంపిస్తుంది. ఉదాహరణకు "1. భారీవర్షాలు, వరదల కారణంగా.. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నాం. 2. మీ ప్రాంతంలో విద్యుత్తు సబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా.. ఫలానా సమయంలో విద్యుత్తు సరఫరా ఉండదు. 3. వైరస్‌లు వ్యాప్తిలో ఉన్నందున ఈ జాగ్రత్తలు తీసుకోండి. 4. మీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశముంది. అప్రమత్తంగా ఉండండి. 5. మీ ప్రాంతంలో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి'' లాంటి సమాచారాన్ని ఒకేసారి కోట్లమందికి చేరవేస్తారు.

### వినతుల స్వీకరణ, పరిష్కారం

ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు ఏవైనా ఇవ్వాలనుకుంటే.. ఈ నంబరుకు మెసేజ్ చేస్తే... వెంటనే వారికి ఒక లింక్ వస్తుంది. అందులో సంబంధిత వ్యక్తి పేరు, ఫోన్ నంబరు, చిరునామా పొందుపరిచి.. వినతిని టైప్ చేస్తే సరిపోతుంది. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తాము ఇచ్చిన వినతి పరిష్కారం ఎంత వరకూ వచ్చింది? ఎవరివద్ద ఉందనేది తెలుసుకోవచ్చు. తమ పరిధిలో మురుగు కాలవల లీకేజీలు, రోడ్లు గుంతలు వంటివి ఫొటోలు తీసి పెట్టొచ్చు. వాతావరణ కాలుష్యంపైనా ఫిర్యాదులు చేయొచ్చు.

### ప్రభుత్వ పథకాల సమాచారం

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు, పథకాల లబ్ధి గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు.
పర్యాటక ప్రదేశాల సమాచారం
రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు. అందులో నుంచి మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, అక్కడే టికెట్లు, వసతి సహా అన్ని బుక్ చేసుకోగలరు.

### విద్యుత్తు బిల్లులు, పన్నుల చెల్లింపు

విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు. ట్రేడ్ లైసెన్సులు పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్, వసతి బుకింగ్, విరాళాలు పంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్, వివిధ సర్టిఫికెట్లు పొందొచ్చు.



ఆ ఛార్జ్ షీట్‌ను కోర్టు కొట్టివేసినా..

## జగన్ సొంతపత్రికలో తప్పుడు కథనం

- ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి

**విశ్వంభర, అమరావతి:** ఫైబర్ నెట్ వ్యవహారంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబుపై పెట్టిన కేసులో విచారణాధికారులు దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను న్యాయస్థానం కొట్టివేసిందని ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. ఛార్జ్‌షీట్‌ను కోర్టు తిరస్కరిస్తే జగన్ సొంతపత్రికలో మాత్రం తప్పుడు కథనం ప్రచురించారన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
అధికారులతో తప్పుడు వాంగ్మూలాలు ఇప్పించారంటూ వార్త రాశారని జీవీ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టిన మధుసూదన్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డిపై కేసు పెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. సీఐడీపై వచ్చిన ఆరోపణలపై ఆ విభాగం అధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాలని ఆయన సూచించారు.

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై

## టీడీపీ అధిష్ఠానం సీరియస్



**విశ్వంభర, అమరావతి:** మాజీ మంత్రి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మీడియా ప్రతినిధులను హెచ్చరించిన వీడియో వైరల్ కావడంతో అతనిపై తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం అగ్రహం వ్యక్తం చేసింది. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గుమ్మనూరు జయరాంకి ఫోన్ చేసి.. పాత్రికేయులను బెదిరించటం తెదేపా సంస్కృతి కాదని హెచ్చరించారు. పద్ధతి మార్చుకోవాలని సీఎం చంద్రబాబు ఘాటుగా స్పష్టం చేసినట్టు సమాచారం.

### జయరాం ఏమన్నారంటే..

ఎమ్మెల్యే జయరాం జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడ్డారు. 'నాపై, నా తమ్ముడిపై వార్తలు రాసేటప్పుడు ఆలోచించి రాయండి. నా తప్పు ఉంటే సరిదిద్దుకుంటా. లేదంటే తాటతీస్తా. రైలు పట్టాలపై పడుకోబెడతా' అని ఆయన హెచ్చరించారు. ప్రశ్నలేమైనా ఉంటే తన ఎదుటే అడగాలన్నారు. తాను వెళ్లాక తనపై తప్పుగా రాస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## సింహాచలం పంచగ్రామాల సమస్యకు త్వరలోనే పరిష్కారం

- మంత్రి అనగాని సత్యప్రసాద్



**విశ్వంభర, అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత భద్రత, భరోసా వచ్చిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. పెట్టుబడిదారులను ఆహ్వానించేలా ఒక సానుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి అనగాని, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రావు, ఎంపీ శ్రీభరత్ మీడియాతో మాట్లాడారు.మంత్రి అనగాని మాట్లాడుతూ.. ''ఎవరి వల్ల మంచి జరుగుతుందో రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు. ఎప్పటినుంచో ఉన్న సమస్యలకు కూడా పరిష్కారం చూపిస్తున్నాం. సింహాచలం పంచగ్రామాల సమస్య కూడా త్వరలోనే పరిష్కారం కాబోతోంది. దాదాపు 500 ఎకరాల భూమిని ప్రత్యామ్నాయంగా ఇచ్చి 12,149 ఇళ్లను రెగ్యులరైజ్ చేసేందుకు నిర్ణయం తీసుకున్నాం. గతంలో (2018-19)లో జీవో నెం.225 ఇచ్చాం. ఎంత భూమి ఆక్రమణకు గురైందో.. దానికి సమానంగా భూమి ఇచ్చేందుకు ఆనాడు నిర్ణయించారు. జీవో రాగానే కొంత మంది కోర్టుకు వెళ్లారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేకపోయింది. సుమారు 12,149 కుటుంబాలకు న్యాయం చేయాలనే ఆలోచన కూడా వైకాపా ప్రభుత్వం చేయలేకపోయింది.
సింహాచలం భూములను ఆక్రమించి 12,149 ఇళ్లను నిర్మించుకున్నారు. వాటి క్రమబద్ధీకరణకు గతంలోనూ ప్రయత్నాలు చేశాం. ఇప్పుడు సీఎం చంద్రబాబు నిర్ణయం మేరకు 420 ఎకరాలకు బదులుగా 610 ఎకరాలు (సమాన రిజిస్ట్రేషన్ విలువతో) సింహాచలం దేవస్థానానికి బదలాయించాలని నిర్ణయం తీసుకున్నాం. దీని రిజిస్ట్రేషన్ విలువ రూ.5,300 కోట్ల వరకూ ఉంది. పెదగంట్యాడ, గాజువాక తదితర ప్రాంతాల్లో సింహాచలం దేవస్థానానికి 610 ఎకరాల భూమి ఇస్తున్నాం. దేవస్థానానికి చందనం చెట్లను పెంచుకునేందుకు అవకాశం ఉన్న చోట భూమి ఇస్తున్నాం.గాజువాకలో ఇనాం భూమిని క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం తీసుకున్నాం. తెదేపా హయాంలో ఇచ్చిన డీడ్‌ను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. అందుకే పట్టాలు ఇచ్చి రెండేళ్లలోనే శాశ్వత హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ అంశంపై గురువారం కౌంటర్ దాఖలు చేయబోతున్నాం. కోర్టులో మాకు సానుకూల స్పందన వస్తుందని భావిస్తున్నాం. తీసుకున్న భూమికంటే ఎక్కువ విలువ ఉండేలా.. అందరికీ వెసులుబాటు కలిగించేలా నిర్ణయం తీసుకుంటున్నాం. రానున్న రెండు మూడు నెలల్లో పరిష్కార మార్గం లభిస్తుందని ఆశిస్తున్నాం'' అని అన్నారు.

## 'చిన్న ఘటనలు సహజం'..

కుంభమేళా తొక్కిసలాట ఘటనపై యూపీ మంత్రి వ్యాఖ్యలు



**లక్నో:** కుంభమేళాలో చోటుచేసుకున్న తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 60 మంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ మంత్రి సంజయ్ నిషాద్ భిన్నంగా స్పందించారు. భారీ సంఖ్యలో జనాలు వచ్చే ఇటువంటి కార్యక్రమాల్లో చిన్న చిన్న ఘటనలు జరుగుతుంటాయని వ్యాఖ్యానించడం గమనార్హం.''కుంభమేళా కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. అక్కడకు వచ్చే జనసమూహం ప్రపంచంలో మరెక్కడా కనిపించదు. భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసిన చోట, భారీ సంఖ్యలో ప్రజలు గుమికూడిన సందర్భంలో ఎక్కడో చోట చిన్న చిన్న ఘటనలు చోటుచేసుకుంటాయి'' అని మంత్రి సంజయ్ నిషాద్ పేర్కొన్నారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తున్నానని, భవిష్యత్తులో అటువంటివి జరగకూడదని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో నిషాద్ పార్టీ వ్యవస్థాపకుడు సంజయ్ నిషాద్. రాష్ట్రంలో ఎన్డీయే కూటమిలో భాగస్వామిగా ఉన్న ఆయన.. యోగీ ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో మత్స్యశాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. మహాకుంభమేళా నిర్వహణ సరిగ్గా లేదంటూ సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై విలేకరులు ప్రశ్నించగా.. దానిపై వ్యాఖ్యానించాలని అనుకోవడం లేదన్నారు.

## ఏలేరు కాల్వలోకి దూసుకెళ్లిన కారు..

కొనసాగుతోన్న గాలింపు



**విశ్వంభర, అనకాపల్లి:** అనకాపల్లి జిల్లా బొజ్జన్నకొండ వద్ద ఏలేరు కాల్వలోకి బొలెరో వాహనం దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, వాహనంలో మరొకరు ఉన్నారన్న అనుమానంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గాలింపు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఎందరున్నారు, ఎవరనే విషయాలపై అనకాపల్లి పోలీసులు ఆరా తీస్తున్నారు.

## జగన్ హయాంలో విద్యావ్యవస్థ విధ్వంసం..

అసర్ నివేదికతో వెలుగులోకి: లోకేశ్



**విశ్వంభర, అమరావతి:** జగన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో జరిగిన విధ్వంసం జాతీయ సర్వే సంస్థ 'అసర్' నివేదికతో బయటపడిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. జగన్.. ప్రచారానికి మేనమామ, వాస్తవానికి కంసమామ అని మరోసారి రుజువైందని ధ్వజమెత్తారు. పబ్లిసిటీ కోసం రూ.వందల కోట్లు ఖర్చు చేశారు తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. 2018లో తెదేపా హయాంలో మెరుగ్గా ఉన్న ప్రభుత్వ విద్యా ప్రమాణాలు.. వైసీపీ పాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదికలో స్పష్టంగా వెల్లడించిందన్నారు.అడ్డగోలుగా జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల మూసివేత, అక్షరాలు, అంకెలు గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు.. తగ్గిన హాజరు శాతం, తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం.. ఇలా అనేక అంశాలు గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతున్నాయని మండిపడ్డారు. ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది రెండో తరగతి పుస్తకాలు సరిగా చదవలేని పరిస్థితి నెలకొందన్నారు. విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికానని వెల్లడించారు. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నామన్నారు.

## భార్యపై దాడి చేయబోయి, గొడ్డలితో అత్తను నరికిన కేసులో నిందితునికి జీవిత ఖైదు



**విశ్వభర, భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన అల్లె ప్రభాకర్. అతనికి అదే గ్రామానికి చెందిన సుజాతతో వివాహం జరుగగా వారికి ఇద్దరు ఆడపిల్లలు. పెళ్ళి అయినప్పటి నుండి నిందితుడు ప్రబాకర్ తన భార్య సుజాతను ఇతరులతో అక్రమ సంబందం ఉన్నదని వేదించేవాడు. అదే విధంగా 2019 సంవత్సరంలో తన భార్యను కొట్టినందుకు ఆమె అదే ఊర్లో ఉన్న తన తల్లి గారింటికి పిల్లలతో పాటు వెళ్ళింది. ఆమెను చంపాలనే ఉద్దేశ్యంతో తేదీ 14.05.2019 న రాత్రి సుమారు 11 గంటల సమయంలో ప్రబాకర్ తన భార్య సుజాత వద్దకు గొడ్డలి పట్టుకొని వెళ్ళి ఆరుబయట పడుకున్న తన అత్త ఒన్నాల లక్ష్మీని గొంతుపై నరుకగా అక్కడికక్కడే చనిపోయింది. అరుపులు విని తన భార్య సుజాత రాగా ఆమెను కూడా గొడ్డలితో నరుకగా దవడకు గాయం అయ్యింది . అక్కడే ఉన్న తన పిల్లలు అరవగా చుట్టుపక్కలవారు రావడంతో పారిపోయాడు. కేసు విచారణలో నిందితుడు అల్లె ప్రభాకర్ పై నేరం రుజువు అయినందున భూపాలపల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తి నారాయణబాబు నిందితునికి జీవిత ఖైదు , 10,000 ల రూపాయలు జరిమాన విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.

## సూర్యాపేట పరువు హత్య కేసులో ఆరుగురి అరెస్టు



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన పరువు హత్య కేసులో బుధవారం ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. భార్గవి ఇద్దరు సోదరులు, నానమ్మ, నాన్న సహా ఆరుగురు అరెస్ట్ అయ్యారు. ఆరు నెలల క్రితం వడ్లకొండ కృష్ణ(30), భార్గవి ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రేమ పెళ్లి చేసుకున్నందుకు కక్షగట్టిన ఆమె సోదరులు కృష్ణను హత్య చేశారు. సోమవారం పిల్లలమర్రి కాల్వకట్టపై మృతదేహం లభ్యమైంది. కృష్ణను చంపుతానని పలుమార్లు భార్గవి సోదరుడు నవీన్ బెదిరించినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది.పరువు హత్య కేసులో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. వడ్లకొండ కృష్ణను హత్య చేసేందుకు అతని భార్య భార్గవికి చెందిన కుటుంబ సభ్యులు నలుగురితో పాటు మరో ఇద్దరు పాల్గొన్నారు. సూర్యాపేటలోని జనగామ క్రాస్ రోడ్డు సమీపంలోని నిందితుల్లో ఒకరైన బైరు మహేశ్ వ్యవసాయ భూమి వద్ద ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని కారు డిక్కీలో వేసుకొని తెల్లవారుజాము వరకు షికారు చేశారు. చివరికి పిల్లలమర్రి సమీపంలోని మూసీ కాల్వకట్టపై మృతదేహాన్ని వదిలేసి నిందితులందరూ పరారయ్యారు.

**రెండు నెలలుగా ప్రణాళిక..**

ఇష్టం లేకుండా తమ సోదరి భార్గవిని వివాహం చేసుకోవడంతో రెండు నెలలుగా కృష్ణను అంతం చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ఇందులో తాళ్లగడ్డకు చెందిన బైరు మహేశ్‌తో పాటు నల్గొండకు చెందిన మరో యువకుడి సాయం తీసుకున్నారు. ఇందులో భాగంగానే కొన్నాళ్లుగా కృష్ణతో.. మహేశ్ స్నేహం చేస్తున్నట్లు నటించాడు. ఈ పథకాన్ని ఈనెల 19న అమలు చేయాలని చూసినా.. కుదరక ఆదివారం రాత్రి హత్య చేశారు.

చాగంటి కోటేశ్వరరావుకు

## అవమానమంటూ దుష్ప్రచారం..

పోలీసులకు టీటీడీ ఫిర్యాదు



**విశ్వంభర, తిరుమల:** ప్రముఖ ప్రవచనకర్త, ఏపీ ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావుకు అవమానం జరిగిందంటూ అసత్య ప్రచారం చేసిన సోషల్ మీడియా ఛానళ్ల ప్రతినిధులపై పోలీసులకు తితిదే ఫిర్యాదు చేసింది. ఈ మేరకు తిరుపతి యూనివర్సిటీ పోలీసు స్టేషన్‌తో పాటు దిల్లీ, విజయవాడ పీఐబీలో ఫిర్యాదు చేసినట్లు తితిదే ఓ ప్రకటనలో తెలిపింది. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా విషప్రచారం చేసిన సదరు సోషల్ మీడియా సంస్థల లైసెన్స్‌లను రద్దు చేయాలంటూ యూట్యూబ్ మెటా మేనేజ్‌మెంట్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు పేర్కొంది. టీటీడీ తెలిపిన వివరాల ప్రకారం.. చాగంటి కోటేశ్వరరావు జనవరి 14న తిరుమల శ్రీవారి దర్శనంతో పాటు 16వ తేదీ సాయంత్రం మహతి ఆడిటోరియంలో ప్రవచనాలు ఇచ్చేందుకు డిసెంబర్ 20, 2024న తితిదే అనుమతి ఇచ్చింది. ఆయనకు ఉన్న క్యాబినెట్ ర్యాంక్ ప్రొటోకాల్ ప్రివిలేజ్ ప్రకారం జనవరి 14న శ్రీవారి దర్శన ఏర్పాట్లు చేసింది. దీనిలో భాగంగా రాంబగీచ గెస్ట్ హౌస్ నుంచి శ్రీవారి ఆలయానికి తీసుకెళ్లేందుకు బ్యాటరీ వాహనాలను, శ్రీవారి ఆలయానికి బయోమెట్రిక్ ద్వారా అనుమతించేందుకు ఏర్పాట్లు చేసింది. కానీ తితిదే చేసిన ప్రత్యేక ఏర్పాట్లను చాగంటి సున్నితంగా తిరస్కరించారు. సామాన్య భక్తుల తరహాలోనే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి ఆలయానికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. మరోవైపు జనవరి 8న తిరుపతిలో జరిగిన తోపులాట ఘటన నేపథ్యంలో చాగంటి ప్రవచన కార్యక్రమాన్ని వాయిదా వేస్తే బాగుంటుందని టీటీడీఉన్నతాధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా అంగీకరించారు. మరోసారి ఆయన అనుమతితో వేరే తేదీల్లో ప్రవచనాల కార్యక్రమం నిర్వహించేందుకు తితిదే నిర్ణయించింది. వాస్తవం ఇలా ఉండగా.. బయోమెట్రిక్ ద్వారా కాకుండా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి శ్రీవారి ఆలయంలోకి అనుమతించారని సోషల్ మీడియా ఛానళ్లలో అసత్యాలను ప్రచారం చేశారు. చివరి నిమిషంలో పరిపాలనా కారణాల వల్ల చాగంటి ప్రవచనాల కార్యక్రమాన్ని తితిదే రద్దు చేసినట్లు అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా, తితిదేను పలుచన చేస్తూ ఉద్దేశపూర్వకంగా అవాస్తవాలను పదేపదే దుష్ప్రచారం చేస్తున్న వ్యక్తులపైనా, సంస్థలపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ ఫిర్యాదులో కోరింది.

## ఫణిగిరి ఎంఆర్పీఎస్ అధ్యక్షుడిగా నర్సయ్య

**విశ్వంభర, నాగారం :** ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాద్లో నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుకలు బహిరంగ సభ కార్యక్రమంలో భాగంగా నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులు సంపతి నరసయ్య ఉపాధ్యక్షులుగా అందె శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా మందుల వెంకన్న కోశాధికారిగా ఆకారపు శ్రీను కార్యదర్శిగా తీగల వంశీ ప్రచార కార్యదర్శిగా కొమిరే పవన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు ఆకారపు వెంకటయ్య మామిడి మల్లయ్య పంది అవిలయ్య అందే మైనర్ పంది సుధాకర్ అందే జాని ప్రసాద్ ఎర్ర నరేష్ ఎర్ర రాంబాబు దాసరి శ్రావణ్ కుమార్ అందే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.





# భవిష్యత్‌లో త్రిష మరింత రాణించాలి..
# ఎమ్మెల్సీ కవిత ఆకాంక్ష

**హైదరాబాద్:** మహిళల అండర్-19 టీ20 ప్రపంచ కప్ టోర్నీలో రికార్డు సెంచరీతో చరిత్ర సృష్టించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభినందనలు తెలిపారు. ప్రపంచ స్థాయిలో త్రిష సత్తా చాటడం మనందరికీ గర్వకారణం. భవిష్యత్తులో త్రిష మరింత రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు.గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష.. మలేషియాలో జరుగుతున్న అండర్-19 మహిళల ప్రపంచకప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. మంగళవారం స్కాట్లాండ్‌తో జరిగిన సూపర్ సిక్స్ పోరులో త్రిష (59 బంతుల్లో 110 నాటౌట్, 13 ఫోర్లు, 4 సిక్సర్లు) 53 బంతుల్లోనే శతకం బాది ఈ టోర్నీలో మొట్టమొదటి సెంచరీ చేసిన క్రికెటర్‌గా తన పేరును రికార్డుల పుస్తకాలలో సువర్ణాక్షరాలతో లిఖించుకుంది. త్రిషతో పాటు మరో ఓపెనర్ కమిలిని (42 బంతుల్లో 51, 9 ఫోర్లు) మెరవడంతో మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 208 పరుగుల భారీ స్కోరు చేసిన సంగతి తెలిసిందే.

# రైల్వేస్‌తో రంజీ మ్యాచ్‌కు వేగంగా సన్నద్ధమవుతున్న విరాట్ కోహ్లీ

**ముంబయి:** భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దాదాపు 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ రంజీ మ్యాచ్ ఆడబోతున్నాడు. ఈ నెల 30న ఢిల్లీ , రైల్వేస్ జట్ల మధ్య ప్రారంభం కానున్న రంజీ మ్యాచ్‌లో.. కోహ్లీ ఢిల్లీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ నేపథ్యంలో రైల్వేస్‌తో రంజీ మ్యాచ్ కోసం వేగంగా సన్నద్ధమవుతున్నాడు. మంగళవారమే అరుణ్ జైట్లీ స్టేడియంలో నెట్ ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు.బుధవారం కూడా ఉదయాన్నే స్టేడియానికి చేరుకుని ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో ప్రాక్టీస్ చేస్తూ ఉత్సాహంగా కనిపించాడు. కోహ్లీ తీరు చూస్తుంటే చాన్నాళ్ల తర్వాత ఆడబోతున్న రంజీ మ్యాచ్ కోసం ఉవ్విళ్లూరుతున్నట్లు కనబడుతోంది. కోహ్లీ రంజీ మ్యాచ్ ఆడేందుకు సిద్ధం కావడంతో ఢిల్లీ టీమ్ మేనేజ్‌మెంట్ అతనికి కెప్టెన్సీ ఆఫర్ చేసింది. కానీ కోహ్లీ ఆ ఆఫర్‌ను తిరస్కరించాడు. యువ కెప్టెన్ ఆయుష్ బదోనీ కెప్టెన్సీలో ఆడేందుకే మొగ్గు చూపాడు. కాగా రంజీ ట్రోఫీ గ్రూప్-Dలో ఢిల్లీ.. ఒక గెలుపు, రెండు ఓటములు, మూడు డ్రాలతో ఆరో స్థానంలో ఉన్నది. సౌరాష్ట్రతో జరిగిన గత మ్యాచ్‌లో ఢిల్లీ 10 వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఇండియన్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సౌరాష్ట్ర తరపున 12 వికెట్లు తీసి ఢిల్లీని దెబ్బకొట్టాడు. జడేజా తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు పడగొట్టాడు. కాగా 36 ఏళ్ల విరాట్ కోహ్లీ 2012 ఉత్తరప్రదేశ్‌లో తన ఆఖరి రంజీ మ్యాచ్ ఆడాడు. ఇప్పుడు మళ్లీ ఆడబోతున్నాడు.





# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి తిలక్ వర్మ

**ముంబయి:** ఇంగ్లాండ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరిగిన మూడో టీ20లో ఐదు వికెట్ల పడగొట్టిన భారత జట్టు లెగ్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఐసీసీ టీ20 ఇంటర్నేషనల్ ర్యాకింగ్స్‌లో టాప్-5కి చేరుకున్నాడు. ఏకంగా 25 స్థానాలు ఎగబాకి తొలిసారిగా ఐదో ప్లేస్‌కి చేరుకున్నాడు. అదే సమయంలో భారత స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌ని అధిగమించాడు. టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు.

**ఆ ఘనత సాధించిన మూడో భారత బౌలర్..**

ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి బంతితో అద్భుత ప్రదర్శన చేశాడు. అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో రెండోసారి ఒక మ్యాచ్‌లో ఐదు వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా ఘనత సాధించాడు. దాంతో టీ20ల్లో భారత్ తరఫున ఒకటి కంటే ఎక్కువసార్లు ఐదు లేదంటే అంతకన్నా ఎక్కువ వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు. ఇంతకు ముందు భువనేశ్వర్ కుమార్, కుల్దీప్ యాదవ్ ఈ ఘనత సాధించారు. 2018లో దక్షిణాఫ్రికా, 2022లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన టీ20ల్లో భువనేశ్వర్ ఐదు వికెట్లు తీశాడు. 2018లో ఇంగ్లాండ్, 2023లో దక్షిణాఫ్రికాపై కుల్దీప్ యాదవ్ వికెట్లు పడగొట్టాడు. వరుణ్ గతేడాది దక్షిణాఫ్రికాలో 17 పరుగులు ఇచ్చి ఐదు వికెట్ల కూల్చాడు.

**ఆల్ రౌండర్లలో పాండ్యా హవా..**

ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో హార్దిక్ పాండ్యా జోరు కొనసాగుతున్నది. ప్రస్తుతం పాండ్యా నెంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు. 255 పాయింట్లతో అగ్రస్థానాన్ని ఆక్రమించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో ఇప్పటి వరకు 50 పరుగులు చేయడంతో పాటు ఐదు వికెట్లు తీశాడు. అదే సమయంలో అక్షర్ పటేల్ టాప్-12లో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు 17 పరుగులు చేసి ఐదు వికెట్లు తీశాడు.

## తొలిసారిగా టాప్-5కి వరుణ్ చక్రవర్తి

**అగ్రస్థానానికి ఆదిల్ రషీద్**

ఇంగ్లాండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ భారత్‌తో జరుగుతున్న సిరీస్‌లో బంతితో రాణించాడు. దాంతో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో మరోసారి అగ్రస్థానానికి చేరుకున్నాడు. రషీద్ 2023లోనూ అగ్రస్థానానికి చేరుకోగా.. తాజాగా వెస్టిండీస్ బౌలర్ అకిల్ హుస్సేన్‌ని అధిగమించి అగ్రస్థానానికి చేరాడు. 718 రేటింగ్ పాయింట్ల రషీద్ ఖాతాలో ఉన్నాయి. అకిల్ హుస్సేన్ రెండో స్థానంలో ఉండగా.. శ్రీలంక ఆటగాడు వనిందు హసరంగ మూడో స్థానంలో ఉన్నాడు. టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటి వరకు ఇంగ్లాండ్‌తో ఆడిన మూడు మ్యాచుల్లో 108 పరుగులు చేశాడు. ఇందులో ఓ హాఫ్ సెంచరీ ఉన్నది. దాంతో కెరియర్‌లో తొలిసారిగా ఐసీసీ ర్యాకింగ్స్‌లో రెండో స్థానానికి చేరుకున్నాడు. 832 పాయింట్లతో బ్యాటర్స్ ర్యాకింగ్‌లో రెండో స్థానానికి చేరాడు. ఇక ఆస్ట్రేలియా ఆటగాడు ట్రావిస్ హెడ్ 855 పాయింట్లతో నెంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు.

# గేమ్ అంటే అదే.. ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిందే

**వరుణ్ చక్రవర్తి**



**ముంబయి:** ఇంగ్లండ్ చేతిలో భారత్‌కు ఓటమి ఎదురైనప్పటికీ భారత బౌలర్ వరుణ్ చక్రవర్తి మాత్రం పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే, టీమ్ఇండియా ఓడిపోవడం చాలా బాధించిందని వరుణ్ వ్యాఖ్యానించాడు. ఇంగ్లండ్‌తో మూడో టీ20లో ఐదు వికెట్ల (5/24) ప్రదర్శన చేసిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ టీ20ల్లో ఐదు వికెట్ల ప్రదర్శన చేసినా తన జట్టు ఓడిపోవడం ఇది రెండోసారి. గతంలోనూ దక్షిణాఫ్రికాపై 17 పరుగులకే ఐదు వికెట్లు తీశాడు. కానీ, ఆ మ్యాచ్‌లోనూ భారత్ ఓడిపోయింది. ఇప్పుడు కూడా అదే ఫలితం గమనార్హం. తాము ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని ముందుకు సాగుతామని ఈసందర్భంగా వరుణ్ వెల్లడించాడు. ''మ్యాచ్‌ను మేం అనుకున్నవిధంగా ముగించలేకపోయాం. ఆట లక్షణమే ఇలా ఉంటుంది. గెలుపోటములు సహజం. ఈ ఫలితం గురించి ఆలోచించడం పక్కనపెట్టేసి తర్వాత మ్యాచ్ కోసం సిద్ధమవుతాం. దేశం కోసం ఆడేటప్పుడు ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా ఆడాలి. నా బౌలింగ్ స్పెల్‌పై ఫిర్యాదేమీ చేయడం లేదు. నాలుగు ఓవర్ల కోటాను ఎప్పుడైనా వేయాల్సిందే. దేనికైనా నేను సిద్ధమే. ఫ్లిప్పర్ బంతులను వేసేందుకు తీవ్రంగా సాధన చేశా. గత మ్యాచ్ సమయంలోనే నేను ఓ మాట చెప్పా. బాగానే బౌలింగ్ వేసి ఉండొచ్చు కానీ.. ముమ్ముందు ఇంకా మెరుగ్గా వేయాల్సిన అవసరం ఉంది'' అని వరుణ్ తెలిపాడు.

గతేడాది అంతర్జాతీయ టీ20ల్లోకి పునరాగమనం చేశాక.. వరుణ్ 10 మ్యాచ్‌లు ఆడాడు. ఇప్పటివరకు 27 వికెట్లు తీశాడు. ఈ క్రమంలో కుల్దీప్ యాదవ్ (25 వికెట్లు)ను అధిగమించాడు. ఈ జాబితాలో ఓవరాల్‌గా మూడో స్థానంలో ఉన్నాడు. అతడికంటే ముందు అఫ్గానిస్థాన్ బౌలర్ రషీద్ ఖాన్ (30 వికెట్లు), మలేషియాకు చెందిన ఇద్రుస్ (28 వికెట్లు) ఉన్నారు. ఇప్పుడు ఇంగ్లండ్‌తో సిరీస్‌లో వరుణ్ 10 వికెట్లు పడగొట్టాడు. తొలి మ్యాచ్‌లో 3, రెండో టీ20లో 2, మూడో మ్యాచ్‌లో 5 వికెట్లు తీశాడు. ఇంగ్లండ్‌తో ఒకే ద్వైపాక్షిక సిరీస్‌లో 10 వికెట్లు+ తీసిన తొలి భారత బౌలర్‌గా నిలిచాడు.

# 14 నెలలు ఆగాడు.. ఇంకో 2 మ్యాచుల్లో ఛాన్స్ ఇస్తే చాలు

**షమీ బౌలింగ్‌పై రాయుడు వ్యాఖ్యలు**



**ముంబయి:** దాదాపు 14 నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ పునరాగమనం చేశాడు. గత వన్డే ప్రపంచ కప్ తర్వాత మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్న షమీని ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కూ భారత మేనేజ్‌మెంట్ ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. తొలి రెండు టీ20ల్లో ఆడే అవకాశం రాలేదు. మూడో మ్యాచ్‌లో ఆడినా ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. కానీ, అతడి రన్నప్ బాగుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ అభినందించాడు. తాజాగా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు కూడా షమీకి మరిన్ని అవకాశాలు ఇవ్వాలని.. అప్పుడే బౌలింగ్‌లో రిథమ్‌ను సాధించేందుకు వీలుంటుందని పేర్కొన్నాడు. గాయం నుంచి కోలుకుని వచ్చాక సాధారణ స్థితికి రావడం చాలా కష్టమని తెలిపాడు. ''బౌలింగ్ చేసేటప్పుడు మంచి రన్నప్ ఉంటే రిథమ్ దొరుకుతుంది. ఇప్పుడు క్రీజ్ వద్దకు చాలా మంచి వేగంతో వచ్చాడు. కానీ, గతంలో ఉన్నట్లు బౌలింగ్ మెరుగ్గా లేదనిపిస్తోంది. అయితే, గాయం నుంచి కోలుకుని వచ్చాక శరీరం కదలికల్లో మార్పులు ఉంటాయి. వాటన్నింటిని సరైన దారిలో పెట్టుకోవడానికి కాస్త సమయం పడుతుంది. దేశవాళీలో షమీ నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించాడు. ఇప్పుడు షమీ బాడీ కూడా చాలా బాగుంది. బౌలింగ్‌లో లయను అందుకోవడానికి అదనంగా శ్రమించాలి. ఇంగ్లండ్‌తో పొట్టి సిరీస్‌లో మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. వాటిల్లో అతడిని ఆడించాలి. తప్పకుండా రిథమ్ అందుకొంటాడు'' అని రాయుడు వెల్లడించాడు.

**కాస్త గందరగోళంగానే ఉంటుంది: పీయూశ్ చావ్లా**

''అంతర్జాతీయ క్రికెట్‌లో చాలా రోజుల తర్వాత పునరాగమనం చేసినప్పుడు కాస్త గందరగోళంగా అనిపించడం సహజం. గతంలో ఎంత బాగా ఆడినా సరే అవేమీ ఇప్పుడు పనిచేయవు. షమీ కూడా 430 రోజులకుపైగా జాతీయ జట్టుకు దూరంగా ఉన్నాడు. బౌలింగ్ చేసేటప్పుడు ఆందోళన ఉంటుంది. కనీసం మరో రెండు మ్యాచులైనా ఆడితేనే కుదురుకోవడానికి అవకాశం ఉంది. ఇక్కడ శుభవార్త ఏంటంటే.. మూడు ఓవర్లను ఎలాంటి ఇబ్బందిలేకుండా వేశాడు'' అని భారత మాజీ స్పిన్నర్ పీయూశ్ చావ్లా విశ్లేషించాడు.

# టెస్టుసెంచరీలలో సునీల్ గావస్కర్‌ను అధిగమించిన స్టీవ్ స్మిత్



**సిడ్నీ:** శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో ఆస్ట్రేలియా భారీ స్కోరు దిశగా సాగుతోంది. ఉస్మాన్ ఖవాజా (147 బ్యాటింగ్; 210 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్), స్టీవ్ స్మిత్ (104 బ్యాటింగ్; 10 ఫోర్లు, 1 సిక్స్‌లు) శతకాలతో విరుచుకుపడ్డారు. ట్రావిస్ హెడ్ (57; 40 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకం బాదాడు. దీంతో తొలి రోజు ఆట ముగిసేసరికి ఆసీస్ 2 వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. స్టీవ్ స్మిత్‌కు టెస్టుల్లో ఇది 35వ శతకం. ఈ క్రమంలోనే భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ (34 సెంచరీలు)ను స్మిత్ అధిగమించాడు.అంతేకాదు ఈ ఇన్నింగ్స్‌తో స్మిత్ టెస్టుల్లో 10,000 పరుగుల క్లబ్‌లో చేరాడు. 9999 రన్స్‌తో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఈ ఆసీస్ బ్యాటర్.. తొలి బంతికే సింగిల్ తీసి 10,000 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. ఆసీస్ తరఫున ఈ ఘనత సాధించిన నాలుగో బ్యాటర్‌గా స్టీవ్ స్మిత్ నిలిచాడు. అతని కంటే ముందు రికీ పాంటింగ్ (13,378), అలెన్ బోర్డర్ (11,174), స్టీవ్ వా (10,927) ఈ ఫీట్ సాధించారు. 205 ఇన్నింగ్స్‌ల్లో 10 వేల పరుగుల మార్క్‌ను అందుకున్న స్మిత్.. బ్రియాన్ లారా (195), సచిన్ తెందూల్కర్ (195), పాంటింగ్ (196) తర్వాత అత్యంత వేగంగా (ఇన్నింగ్స్‌ల పరంగా) ఈ మైలురాయి అందుకున్న ఆటగాడిగా రికార్డుల్లోకెక్కాడు. టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో స్మిత్ (35 సెంచరీలు) ఏడో స్థానంలో ఉన్నాడు. సచిన్ తెందూల్కర్ (51), జాక్వెస్ కలిస్ (45), రికీ పాంటింగ్ (41), కుమార సంగక్కర (38), జో రూట్ (36) స్మిత్ కంటే ముందున్నారు.

## త్రివేణి టర్బైన్‌కు రూ.290 కోట్ల ఆర్డర్

**ముంబయి:** ప్రముఖ విద్యుత్ దిగ్గజ సంస్థ 'ఎన్టీపీసీ' నుంచి రూ.290 కోట్ల విలువైన ఆర్డర్‌ను పొందినట్లు 'త్రివేణి టర్బైన్' ఈ రోజు(బుధవారం) తెలిపింది. కర్ణాటకలోని ఎన్‌టీపీసీ 'కుడ్గీ' ఎస్టీపీపీ(సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్)లో 160 మెగావాట్స్ సామర్థ్యం గల Co2-ఆధారిత స్టాండలోన్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం ఇన్‌స్టాల్ చేసేందుకు ఆర్డర్ పొందినట్లు 'త్రివేణి టర్బైన్' తన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ప్రాజెక్ట్‌ను 18 నెలల వ్యవధిలో సాంకేతిక భాగస్వామి 'ఎనర్జీ డోమ్'తో కలిసి 'త్రివేణి టర్బైన్' టర్న్‌కీ(మొదలు నుంచి చివరి వరకు) ప్రాతిపదికన నిర్మిస్తుంది. ఇది పునరుద్పాదక ఇంధనం వైపు వేసే అడుగులో ఈ ఆర్డర్ ఒక మేలు రాయి అని త్రివేణీ టర్బైన్స్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ధ్రువ్ ఎం సాహ్నీ తెలిపారు. త్రివేణి టర్బైన్, దేశీయంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామిక ఆవిరి టర్బైన్‌లకు సంబంధించిన ప్రముఖ తయారీదారుల్లో పేరుగాంచిన సంస్థగా గుర్తింపు పొందింది.

# మారుతీ సుజుకీ లాభంలో 16% వృద్ధి

**టాటా మోటార్స్ 22% క్షీణత**

**ముంబయి:** దేశీయ అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ త్రైమాసిక ఫలితాల్ని ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన కంపెనీ రూ.3,727 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.3,207 కోట్లతో పోలిస్తే 16 శాతం వృద్ధి నమోదైంది. కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం రూ.33,513 కోట్ల నుంచి రూ.38,764 కోట్లకు చేరినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది.

**జనవరి 1 నుంచే ఆర్థిక సంవత్సరం.. తెరపైకి కొత్త వినతి!..**

సమీక్షా త్రైమాసికంలో స్టాండలోన్ పద్ధతిలో మారుతీ సుజుకీ నికర లాభం రూ.3,525 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.3,130 కోట్లతో పోలిస్తే 13 శాతం వృద్ధి చెందింది. మొత్తం విక్రయాలు 5,66,213 యూనిట్లకు చేరాయి. గతేడాది ఇదే సమయంలో నమోదైన విక్రయాలతో పోలిస్తే 13 శాతం వృద్ధి నమోదైంది. దేశీయ విక్రయాలు 4,66,993 యూనిట్లుగా నమోదయ్యాయి. ఎగుమతులు 99,220 యూనిట్లకు చేరాయి. ఫలితాల నేపథ్యంలో మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేర్లు 1.41 శాతం క్షీణించి రూ.11,953 వద్ద ముగిశాయి.

**టాటా మోటార్స్ లాభంలో 22% క్షీణత..**

ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ మూడో త్రైమాసిక ఫలితాల్లో క్షీణత నమోదు చేసింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన కంపెనీ రూ.5,578 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.7,145 కోట్లతో పోలిస్తే 22 శాతం క్షీణించింది. సమీక్షా త్రైమాసికంలో కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం రూ.1,10,577 కోట్ల నుంచి రూ.1,13,575 కోట్లకు చేరింది. అదే సమయంలో ఖర్చులు రూ.1,04,494 కోట్ల నుంచి రూ.1,07,627 కోట్లకు చేరాయి.

## లాభాల్లో ముగిసిన మార్కెట్ సూచీలు.. నిఫ్టీ@23,100

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదేబాటలో పయనించాయి. ఇన్ఫోసిస్, జొమాటో, టీసీఎస్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీనికితోడు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో పన్ను మినహాయింపు ఉంటుందనే అంచనాలు పెరగడంతో సూచీలు రాణించాయి. కనిష్ఠాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు దిగడం, ఐటీ, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్లతో సూచీలు లాభాల బాటపట్టాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే అంచనాలు మార్కెట్ల ర్యాలీకి ప్రధాన కారణమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అమెరికా ఫెడ్ రిజర్వ్ సమావేశం నేపథ్యంలో అక్కడి విధాన పరమైన నిర్ణయాల కోసం మదుపర్లు ఎదురుచూస్తున్నారు. మార్కెట్లు లాభాల్లో కొనసాగుతున్నప్పటికీ విదేశీ సంస్థాగత మదుపర్ల విక్రయాల పర్వం కొనసాగుతున్నందుకు కాస్త అప్రమత్తంగా ఉండాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

విశ్వంభర | V3 NEWS

## జనవరి 31న విడుదల కానున్న ఏజెంట్ గై 001




డేవిడ్ ఆండర్సన్ దర్శకత్వంలో ఎరిక్ ఆండర్సన్ నిర్మాతగా బాల్తాజర్ ఫ్లోటో, డేవిడ్ ఆండర్సన్ స్క్రీన్ ప్లే వహిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న హాలీవుడ్ డబ్బింగ్ చిత్రం ఏజెంట్ గై 001. ఈ చిత్రానికి ఆంటోన్ క్లాడ్ జంపర్ గెస్టిన్ సంగీతాన్ని అందించగా డెన్నిస్ ఆండర్సన్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరించారు. ఆంటోన్ కార్ల్సన్ సినిమాటోగ్రాఫర్ గా పని చేశారు. బాల్తాజర్ ఫ్లోటో, ఆంటోనీ స్జోలండ్, మిల్టన్ బిజోర్న్‌గ్రెన్, నాట్ వెస్ట్ బ్యాక్, ఓమర్ మీర్జా కీలక పాత్రలో నటిస్తూ వస్తున్న ఈ చిత్రాన్ని తెలుగులో పి శ్రీనివాస గౌడ్ నిర్మిస్తూ సహాయ నిర్మాతగా పి హేమంత్ వ్యవహరిస్తూ దీప ఆర్ట్స్ బ్యానర్ ద్వారా జనవరి 31వ తేదీన ఎంతో ఘనంగా తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

ఇప్పటికే తెలుగులో విడుదలైన ఈ చిత్ర ట్రైలర్ చూస్తుంటే జేమ్స్ బాండ్ చిత్రాల తరహాలో వస్తున్న మరొక అద్భుతమైన యాక్షన్ అండ్ అడ్వెంచర్లు కలిగిన చిత్రంగా ఈ సినిమా ఉండబోతున్నట్లు అర్థమవుతుంది. టీజర్ ను చూస్తే డబ్బు చుట్టూ తిరిగే ఒక పొలిటికల్ డ్రామాలా కనిపిస్తుంది.

మేయర్ సీటు కోసం జరిగే ఫైట్స్ అలాగే కొన్ని అడ్వెంచర్లు ఉన్నట్లు తెలుస్తుంది. చిత్రం ఎంత నాణ్యంగా ఉండబోతుంది అనేది టీజర్ లోని నిర్మాణం విలువలు ద్వారా చాలా క్లియర్‌గా అర్థమవుతున్నాయి.

ఈ చిత్రంలో బాల్తాజర్ ఫ్లోటో, ఆంటోనీ స్జోలండ్, మిల్టన్ బిజోర్న్‌గ్రెన్, నాట్ వెస్ట్ బ్యాక్, ఓమర్ మీర్జా నటించారు.



## 'తండేల్' ట్రైలర్ అదుర్స్




నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న ఈ చిత్రం విడుదల కానుంది. కాగా ఈ నేపథ్యంలో, ట్రైలర్‌ను మంగళవారం వైజాగ్‌లో విడుదల చేశారు మేకర్స్.

ట్రైలర్‌ను చాలా ఆసక్తికరంగా కట్ చేశారు. ముఖ్యంగా నాగచైతన్య, సాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ బాగా కుదిరింది. ఇద్దరి పెయిర్ బాగుంది. ఇద్దరి ప్రేమికుల మధ్య ఉండే సంభాషణలు కూడా ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. హీరో, హీరోయిన్ ప్రేమించుకోవడం, రాజు 'తండేల్' గా మారడం, మత్స్యకారుడుగా సముద్రంలోకి వెళ్లిన రాజును సరిహద్దులో పాకిస్థాన్ సైన్యం బంధించడం... ఆ తరువాత రాజు అక్కడి నుండి ఎలా తప్పించుకున్నాడు.. నాగచైతన్య, సాయి పల్లవిలు మళ్లీ కలుసుకున్నారా? ఇలా ఇంట్రెస్టింగ్‌గా ట్రైలర్ ఉంది.

అయితే ట్రైలర్‌లో చూపించిన ఈ కథ కాకుండా సినిమాలో మరిన్ని ట్విస్ట్‌లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. అయితే కథ మొత్తం ట్రైలర్‌లో చెప్పేయడం ఈ మధ్య సినిమాల్లో సర్వ సాధారణమైంది. అయితే కొన్ని సినిమాలకు ఇదే అడ్వాంటేజీగా నిలిచింది. అయితే 'తండేల్'కు ఈ ట్రైలర్ బజ్ తీసుకొస్తుందా? సినిమాకు ఓపెనింగ్స్ ఉంటాయా? లేదా అనేది ట్రైలర్ ఆడియన్స్‌కు నచ్చడం పైనే ఆధారపడి ఉంది.

## ఆర్జీవీకి ఒంగోలు పోలీసుల నోటీసులు



దర్శకుడు రాంగోపాల్ వర్మను అసభ్యకర పోస్టుల కేసు వెంటాడుతోంది. ఈ వ్యవహారంలో ప్రకాశం జిల్లా ఒంగోలు రూరల్ పోలీసులు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఫిబ్రవరి 4న విచారణకు రావాలని ఆర్జీవీకి వాట్సప్ ద్వారా ఇచ్చిన నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. 4న సినిమా షూటింగ్‌ల నిమిత్తం బిజీగా ఉంటానని.. విచారణకు రాలేనని ఆయన సమాధానమిచ్చారు. 7వ తేదీన విచారణకు వచ్చే అవకాశాన్ని పరిశీలిస్తానని రాంగోపాల్‌వర్మ చెప్పినట్లు సమాచారం.

గతంలో రెండుసార్లు ఆర్జీవీకి పోలీసులు నోటీసులు ఇచ్చినప్పటికీ విచారణకు హాజరుకాలేదు. అనంతరం హైకోర్టును ఆశ్రయించడంతో ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరైంది. దర్యాప్తునకు సహకరించాలని, పోలీసులు కోరినప్పుడు విచారణకు అందుబాటులో ఉండాలని వర్మకు ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మరోసారి పోలీసులు నోటీసులు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు 'వ్యూహం' సినిమా ప్రమోషన్ సమయంలో తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వ్యక్తిత్వాలను కించపరిచేలా సోషల్ మీడియా వేదికగా రాంగోపాల్ వర్మ అసభ్యకర పోస్టులు పెట్టారంటూ ప్రకాశం జిల్లా మద్దిపాడు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాని ఆధారంగా పోలీసులు వర్మపై కేసు నమోదు చేశారు.

## షూటింగ్ ప్రారంభం కానున్న మాస్ మహారాణి



A To Z మూవీస్ బ్యానర్‌పై త్వరలో షూటింగ్ ప్రారంభం కానున్న చిత్రం "మాస్ మహారాణి"గతంలో విజయశాంతి కర్తవ్యం, వాణి విశ్వనాథ్ యాక్షన్ నంబర్ 1. చిత్రాల స్థాయిలో ఒక పవర్ఫుల్ లేడీ పోలీస్ కాన్సెప్ట్ తో తెరకెక్కబోతున్న ఈ చిత్రంలో. శిల్పా రాజేశ్వరి "మాస్ మహారాణి" టైటిల్ పాత్రలో ఒక పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా నటించనున్నది. ఇంతకుముందు ఎన్నో చిత్రాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా, మరెన్నో టీవీ సీరియల్స్ లో నెగిటివ్ రోల్స్ లో తన సత్తా చాటుకుని ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న శిల్పా రాజేశ్వరి ఇప్పుడు వెండి తెరమీద "మాస్ మహారాణి"గా నటించడం విశేషం. ఈ చిత్రంలో ఒక యంగ్ హీరో హీరోయిన్ కూడా నటించనున్నారు. స్వీయ దర్శకత్వంలో శిల్పా రాజేశ్వరి నిర్మించనున్న ఈ చిత్రానికి కథ, మాటలు, దర్శకత్వం శిల్పా రాజేశ్వరి, ఎడిటర్ వెంకటేశ్వరరావు.

## ఆయన ఛాన్స్ ఇస్తే వదులుకోను

సౌత్ ఇండస్ట్రీలో ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా కొనసాగిన ప్రియమణి... పెళ్లి చేసుకున్న తర్వాత కొంత కాలం సినిమాలకు దూరంగా ఉంది. ఇప్పుడు మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చి... మంచి అవకాశాలతో దూసుకుపోతోంది. సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లు, టీవీ షోలు చేస్తూ బిజీగా ఉంటోంది. హిందీలో 'ఫ్యామిలీ మ్యాన్ 3' వెబ్ సిరీస్ లో నటిస్తోంది. త్వరలోనే ఇది రిలీజ్ కానుంది. మరోవైపు ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ దర్శకుడు మణిరత్నంపై ప్రశంసలు కురిపించింది.

ఆయన సినిమాలో నటించడమే గొప్ప అదృష్టమని ప్రియమణి తెలిపింది. ఆయన సినిమాలో అవకాశం వస్తే ఏ హీరోయిన్ కూడా వదులుకోదని చెప్పింది. ఆయన సినిమాలో ఛాన్స్ వస్తే... కమిట్ అయిన వేరే సినిమాలను కూడా వదులుకోవడానికి సిద్ధమని తెలిపింది. మణిరత్నం నుంచి ఫోన్ వస్తే నటించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగానే ఉంటానని తెలిపింది. హీరోయిన్లకు మణిరత్నం ఫేవరెట్ డైరెక్టర్ అని... వారిని తెరపై ఆయన చాలా అందంగా చూపిస్తారని చెప్పింది. దక్షిణాదిన లెజెండరీ డైరెక్టర్లలో మణిరత్నం కూడా ఒకరని తెలిపింది.

## సూపర్‌హిట్స్ ఇచ్చినా నాకు మర్యాద దక్కడం లేదు : అనిల్ రావిపూడి

'పటాస్' చిత్రంతో దర్శకుడిగా పరిచయమైన అనిల్ రావిపూడి ఆ తరువాత సుప్రీమ్, రాజా ది గ్రేట్, ఎఫ్2, సరిలేరు నీకెవ్వరు, ఎఫ్3, భగవంత్ కేసరి వంటి విజయవంతమైన చిత్రాలతో పాటు తాజాగా 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్నాడు. వినోదమే ప్రధానంగా సినిమాలు తెరకెక్కిస్తూ దర్శకుడిగా అనిల్ తనకంటూ ఓ మార్క్‌ను క్రియేట్ చేసుకున్నాడు. ముఖ్యంగా, వెంకటేష్ కథానాయకుడిగా తెరకెక్కించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం వెంకటేష్ కెరీర్‌తో పాటు అనిల్ కెరీర్‌లో కూడా బిగ్గెస్ట్ కమర్షియల్ హిట్‌గా నిలిచింది.

అయితే, ఈ జనవరితో తను సినీ పరిశ్రమలోకి దర్శకుడిగా ప్రవేశించి పదేళ్లు పూర్తి చేసుకున్నాడు. ఈ పది సంవత్సరాల్లో ఎనిమిది విజయాలు అందుకుని సక్సెస్‌ఫుల్ దర్శకుడిగా అనిల్ పేరు పొందాడు. అయితే తనకు ఇన్ని విజయాలు దక్కినా... తెలుగు సినీ పరిశ్రమతో పాటు మీడియాలో, క్రిటిక్స్ వద్ద తనకు రావాల్సినంత రెస్పెక్ట్ రావటం లేదని ఈ యువ దర్శకుడు అసంతృప్తితో ఉన్నాడు. ఇదే విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో అడిగినప్పుడు ఆయన చాలా ఆవేదనతో సమాధానమిచ్చాడు.

''ఇన్నివిజయాలు సాధించినా నాకు సినీ పరిశ్రమలో, మీడియాలో, క్రిటిక్స్ వర్గాల్లో రావాల్సినంత రెస్పెక్ట్ దక్కడం లేదనే విషయంలో నిజం ఉంది. అది ఎందుకో నాకు తెలియదు. నేను ఈ విషయంలో పెద్దగా ఆలోచించడం లేదు కానీ,



నేను ఆడియన్స్ మధ్యకు వెళ్లినప్పుడు వాళ్ల దగ్గర నాకు లభించే ప్రేమ, అభిమానం విషయంలో చాలా సంతోషంగా ఉన్నాను. అది నాకు చాలు. క్రిటిక్స్ సినిమా చూసే విధానం వేరుగా ఉంటుంది. వాళ్లకు నచ్చే సినిమాలు ప్రత్యేకంగా ఉంటాయి. ఇందులో వాళ్ల తప్పేమీ లేదు. ఎవరి ఐడియాలాజీ వారికి ఉంటుంది. నా సినిమాలు అందరికి నచ్చాలని రూలేమీ లేదు. పర్టిక్యులర్‌గా సోషల్ ఫ్లాట్‌ఫామ్స్‌లో కొంత మంది దర్శకులకు చిన్న విషయానికే పెద్ద ఎలివేషన్ వస్తుంది.

అలా వాటిని క్రియేట్ చేసుకునే దర్శకులు ఉన్నారు. అది వాళ్లకు చెల్లుబాటు అవుతుంది. కానీ ఫైనల్‌గా ఎవరికైనా కావాల్సింది ఆడియన్స్‌కు సినిమా నచ్చడం, ప్రేక్షకులు టిక్కెట్లు కొనుక్కొని సినిమా చూడటం. మై గేమ్ ఈజ్ క్లియర్, మై ఎయిమ్ ఈజ్ క్లియర్. నా సినిమాను ఆడియన్స్ ప్రేమిస్తున్నారు. వాళ్లకు నా సినిమా నచ్చుతుంది. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా విజయంతో ప్రేక్షకులు మరోసారి ఆ విషయాన్ని కుండబద్దలు కొట్టి చెప్పారు. సో... నేను వాళ్ల ప్రేమను పొందాను చాలు. వాళ్లిచ్చే ధైర్యం నాకు కొండంత బలం.

భవిష్యత్‌లో మరిన్ని సూపర్‌హిట్‌లు ఇస్తాను. చూద్దాం, అప్పుడైనా వాళ్లు యాక్సెప్ట్ చేస్తారని అనుకుంటున్నాను. కానీ నేను మాత్రం మంచి సినిమాలు, హిట్ సినిమాలు ఇవ్వడానికే ప్రయత్నిస్తాను. ఇక, ఇంతకు ముందుతో పోల్చుకుంటే నాపై ఉంటే చులకన భావం కాస్త తగ్గిందనే చెప్పాలి. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఆ ఫీలింగ్ ఇంకా బాగా తగ్గిందని అనిపిస్తుంది. తగ్గకపోయినా చేసేదేమీ లేదు. నా పని నేను నిజాయతీగా చేసుకుంటూ పోవడమే'' అన్నారు.



## బాలయ్య నుంచి చాలా నేర్చుకోవాలి

రిలీజైనప్పటి నుంచి బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తూ దూసుకెళ్తోంది 'డాకు మహారాజ్'. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. బాలయ్య ఎప్పటిలాగే తన నటనతో అభిమానులను అలరించగా, కావేరిగా మెరిసి ప్రజ్ఞా జైస్వాల్ కూడా ఆకట్టుకున్నారు. గతంలో ఈమె బాలయ్యతో 'అఖండలో నటించగా, అది కూడా సూపర్‌హిట్‌గా నిలిచింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె బాలయ్యతో వర్క్ చేయడం గురించి మాట్లాడారు. ఆయనతో వరుస సినిమాల్లో నటించిన అనుభవాన్ని పంచుకున్నారు. ఈ క్రమంలో నటీనటుల మధ్య వయసు వ్యత్యాసం గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

"ఆయన ఓ లెజెండ్. బాలకృష్ణ పేరు చెప్పగానే నాకు 'పాజిటివిటి' అనే పదం గుర్తొస్తుంది. ఆయన నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు చాలానే ఉన్నాయి. మనసులో మాటను నిర్మొహమాటంగా చెప్పగల వ్యక్తి ఆయన. అందరినీ ఒకలాగే గౌరవిస్తారు. చాలా మంచి మనిషి. రోల్‌కు తగ్గట్లుగా యాక్టర్లను ఎంపిక చేస్తారు. అంతే తప్ప వారి వయసును చూసి సినిమా అవకాశాలు ఇవ్వరు. నా పాత్రకు నేను వందశాతం న్యాయం చేశానా, లేదా అనేదే ఆలోచిస్తాను. నా దృష్టిలో ఏజ్ అనేది అసలు సమస్యే కాదు. 'అఖండ'లో మా ఇద్దరినీ స్క్రీన్‌పై చూసి నేను ఆశ్చర్యపోయాను" అని ప్రగ్యా చెప్పకొచ్చారు.

### ఆయన 'డాకు మహారాజ్' అయినే నేను 'డాకు మహారాణి'

"నా బర్త్‌డే టైమ్‌లోనే 'డాకు మహారాజ్' రిలీజై మంచి విజయాన్ని అందుకుంది. ఈ ఇయర్ నాకు అద్భుతంగా ప్రారంభమైందని భావించాను. ఇందులో నేను నటించిన కావేరి పాత్రకు వస్తోన్న రెస్పాన్స్ చూస్తుంటే నాకు ఎంతో ఆనందంగా ఉంది. 'డాకు మహారాజ్' థియేటర్లలోకి వచ్చినప్పటి నుంచి అందరూ నన్ను 'డాకు మహారాణి' అని పిలుస్తున్నారు. ఆ పాత్రకు ఆడియెన్స్ అంతలా కనెక్ట్ అయ్యారు. ఒక నటిగా నాకు ఇది ఎంతో సంతృప్తినిచ్చిన సినిమా. గర్భిణి పాత్రలో నటించడం నాకు ఓ కొత్త అనుభూతి ఇచ్చింది. తనకు పుట్టబోయే బిడ్డ కోసం కావేరి చేసే పోరాటం ప్రేక్షకుల మనసులను ఎంతగానో కదిలించింది. మహిళలు ఎంత బలమైనవారో ఈ పాత్ర చూస్తే అందరికీ అర్థమవుతుంది" అని ప్రగ్యా అన్నారు.

రిపోర్టర్స్ కావలెను | V3 NEWS | విశ్వంభర తెలుగు దినపత్రిక | అక్షరం సాక్షిగా...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాల వారిగా
V3 న్యూస్ ఛానల్ & విశ్వంభర తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్స్,
కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్స్ కావలెను.
Wanted Reporters & Marketing Executives
Contact: 9441222429 | 8885402108

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com